సమావేశము - VI
వాల్యూము - II
సం. 5

వెల : రూ. 24-00
28 డిసెంబర్, 2016
బుధవారం,
(శక సం. 1938,
మార్గశిరం - 14)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 14

1. ప్రత్యేక ప్రస్తావనలు
2. వాయిదా తీర్మాన తిరస్కరణ
3. ప్రకటన

III. లఘు చర్చ : ... 16

రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడకల గదుల ఇళ్లతోపాటు బలహీన వర్గాల గృహ నిర్మాణం గురించి (కొనసాగింపు)

IV. ప్రభుత్వ బిల్లులు : ... 36

1. తెలంగాణ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతలు తొలగింపు (రెండవ సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No.13)
2. శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 21)
3. తెలంగాణ పురపాలక శాసనములు మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల శాసనముల (సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 20)
4. తెలంగాణ జిల్లాల (ఏర్పాటు) (సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No.14)
5. కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీస్ బిల్లు 2016 (L.A.Bill.No.15)
6. నిజామాబాద్ (మహానగర ప్రాంత) పోలీస్ బిల్లు 2016 (L.A.Bill.No.16)
7. రామగుండం (మహానగర ప్రాంత) పోలీస్ బిల్లు 2016 (L.A.Bill.No.17)
8. వెనుకబడిన తరగతుల కొరకు కమీషన్ (సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 19)
9. తెలంగాణ (ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్ నుండి హైదరాబాద్‌లోని ఉన్నత న్యాయస్థాన వ్యవస్థకు తెలంగాణ పెండింగ్ కేసుల బదిలీ) బిల్లు 2016 (L.A.Bill.No. 22)
10. తెలంగాణ చట్టాల (రద్దు చేయు) బిల్లు 2016 (L.A.Bill.No. 23)
11. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 24)
12. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 25)
13. హైదరాబాద్ మహానగర పురపాలక సంస్థ (రెండవ సవరణ) బిల్లు 2016 (L.A.Bill.No. 28)

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – పదవ రోజు)

## బుధవారం, డిసెంబర్ 28, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: సభకి నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం. 1639 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం.1515.

**సికింద్రాబాద్‌లో గల గాంధీ ఆసుపత్రి కొరకు ఆధునిక పరికరాల కొనుగోలు**

ప్రశ్న నెం. 1515 (92)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) సికింద్రాబాదు గాంధీ ఆసుపత్రిలో పడకల సంఖ్యను ఇటీవలే పెంచిన విషయం వాస్తవమేనా?

(ఆ) రోగులకు మెరుగైన చికిత్సను అందించడానికి గాంధీ ఆసుపత్రి కోసం ఆధునిక పరికరాలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన విషయం వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) అవునండి.

(ఇ) వెంటిలేటర్లు, ఎబిజి ఎనలైజర్లు, డయాథర్మి యూనిట్లు, మార్చురీ క్యాబినెట్లు, గుండె మార్పిడి పరికరాలు మున్నగువాటిని సరఫరా చేయడమయింది. శాఖలన్నింటికి పరికరాల సేకరణ పురోగతిలో ఉంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో వైద్య శాఖామాత్యులు చాలా నిబ్బరంగా వైద్యమంటే ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరుగుతుంది అనే రీతిగా, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు ఎంతో నమ్మకం కలిగే విధంగా చెప్పారు. ఈ విషయంలో కొంత మంచి మార్పు మనకు కనబడుతున్నది. మొన్న నేను ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. అక్కడ అన్ని రకాల సదుపాయాలను కల్పించడమే కాకుండా, ఉద్యోగస్తులకు, రిటైరయిన వారికి, జర్నలిస్టులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే విధంగా, సకల సదుపాయాలను సమకూర్చడం జరిగింది. కేవలం గాంధీ ఆసుపత్రిలోనే కాకుండా, ప్రాథమిక వైద్య కేంద్రాలలో కూడా వైద్యుల మీద నమ్మకం కలిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. వారు ఈ ప్రభుత్వం పట్ల ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మనకు వైద్యో నారాయణ అనే నానుడి ఉంది. అంటే వైద్యుడు భగవంతుడితో సమానం అని. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలకు సేవలందించాలి. మన వైద్య శాఖామాత్యులు సచివాలయంలో కంటే ఎక్కువ సమయాన్ని ఆసుపత్రులను తనిఖీ చేస్తూ కనిపిస్తారు. కాబట్టి నేను వారిని కోరేది ఏమిటంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పడకల యొక్క సంఖ్యను పెంచుతూ, అక్కడ పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, సభ్యులు గాంధీ ఆసుపత్రి గురించే ఈ ప్రశ్న వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత

ప్రభుత్వం అన్ని ఆసుపత్రుల పట్ల శ్రద్ధ చూపడం జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు అన్ని ఆసుపత్రులను బలోపేతం చేసి, పేద ప్రజలకు మంచి వైద్యం అందించడానికి అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుంది. గాంధీ ఆసుపత్రి కొరకు కోటి రూపాయల బడ్జెట్‌తో ఫర్నీచర్ సమకూర్చడం జరిగింది. అలాగే 403 పడకలను పెద్దలకు, ఏర్పాటు చేయడం జరిగింది. ఐ.వి. స్టాండ్‌లు 403, బెడ్స్ అండ్ లాకర్స్ 253, వీల్‌చైర్స్ 20, ట్రాలీలు 116 సరఫరా చేయడం జరిగింది. వెంటిలేటర్స్ కొరకు ఇబ్బందిపడుతుంటే 30 కొత్త వెంటిలేటర్స్‌ను రూ.3 కోట్ల నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. గుండె మార్పిడి పరికరాలు, లేజర్ ఎక్విప్‌మెంటు కొరకు రూ.10 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మొత్తం 300 టాయ్‌లెట్స్ ఉండగా, 188 టాయ్‌లెట్స్‌ను ఆధునీకరించడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో ఉన్న పాత లిఫ్ట్‌లు 11 ఉన్నాయి. వాటిని రిపేర్ చేయించే పరిస్థితి లేదు. అందుకని రూ.1.70 కోట్ల వ్యయంతో high-end లిఫ్టులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే మూడు లిఫ్టులు వినియోగం లోకి తీసుకువచ్చాము. మిగతావి కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తాము. అలాగే మార్చురీ విభాగాన్ని కూడా బయటకు ఎటువంటి వాసన రాకుండా, రూ.1.70 కోట్ల వ్యయంతో ఆధునీకరించడం జరిగింది. అలాగే 500 కె.వి. జనరేటర్లను కొనుగోలు చేయడం జరిగింది. ఐసియు పడకలను పెంచడానికి అదనపు పనులు జరుగుతున్నాయి. గుండె మరియు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు కూడా ఈ మధ్యనే గాంధీ ఆసుపత్రిలో చేయడం మొదలైంది. మొత్తం రూ.36 కోట్ల వ్యయంతో గాంధీ ఆసుపత్రిలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. అలాగే వైద్య పరీక్షల కొరకు మంచి ల్యాబ్‌ను, కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో ఒక సెంట్రల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నాము. అలాగే మిగిలిన ఆసుపత్రులలో కూడా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి అన్ని రకాల చర్యలను ప్రభుత్వం చేపడుతున్నదని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నాము. వాటికి అవసరమైన పరికరాలను సమకూరుస్తున్నాము.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఆసుపత్రులలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అందుకు తగినట్లు అక్కడ వైద్య పరికరాలుగాని, డాక్టర్ల సంఖ్యగాని ఉండడం లేదు కాబట్టి వైద్యుల సంఖ్యను, అక్కడ ఉండే సదుపాయాలను పెంచవలసిన అవసరం ఉంది. అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గాంధీ, ఉస్మానియా మరియు మెటర్నిటీ ఆసుపత్రులను అప్‌డేట్ చేస్తామని ప్రతిసారీ చెబుతూనే ఉన్నారు. మనం వింటూనే ఉన్నాము. కాని ఈ రోజుకి గాంధీ ఆసుపత్రికి వెళ్లి, చూసినట్లయితే ఎమర్జెన్సీ విభాగంలో రోజుకి వందమంది పేషెంట్లు వస్తున్నారు. కాని AMC లో కేవలం 24 బెడ్స్ మాత్రమే ఉన్నాయి. దానిని 50 బెడ్స్ చేస్తామని ఈ హౌజ్‌లో అష్యూరెన్స్ కూడా ఇచ్చినారు. అది ఎప్పటికి చేస్తారు? అందుకు అవసరమైన పరికరాలు ఎప్పటికి వస్తాయి? అందుకు అవసరమైన సిబ్బందిని ఎప్పుడు నియమిస్తారు? మొన్న నేను వెళ్లినప్పుడు అక్కడ అటెండెంట్ ఒక్కడే ఉన్నాడు, అనస్తీషియన్ వస్తున్నాడు, సంతకం పెట్టి వెళుతున్నాడు. ఆ కారణంగా ఆపరేషన్స్ వాయిదా వేస్తున్నారు. గ్రామాల నుంచి వేల సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తుంటారు. వెయ్యి పడకలు ఉంటే, రెండు వేలమంది రోగులు వస్తున్నారు. ముఖ్యంగా AMC విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? 24 నుండి 50 పడకలు ఎప్పుడు అవుతుంది? వెంటిలేటర్స్ వంటి పరికరాలు ఎప్పటికి సమకూరుతాయి అనేది దయచేసి క్లియర్‌గా చెప్పండి.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారు అడిగిన వాటిలో చాలా విషయాలు నా సమాధానంలో చెప్పడం జరిగింది. ఐసియు ఏర్పాటు చేయడానికి ఫ్లోర్ నిర్మాణం జరుగుతున్నది. అది పూర్తికాగానే ఐసియు బెడ్స్‌ను పెంచి, అక్కడికి మార్చడం జరుగుతుంది. అక్కడ ఒక్కొక్క ఫ్లోర్‌లో ఒక్కొక్క థియేటర్ ఉంది. ఒకటే ఫ్లోర్‌లోనే అన్ని థియేటర్లను ఏర్పాటుచేయాలని ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో మొత్తం 1012 బెడ్స్ ఉన్నాయి. అయితే అనఫిషియల్‌గా మటుకు 1800 బెడ్స్ అందుబాటులో ఉన్నాయి. సిబ్బంది నియామకం కొరకు ఈ మధ్యనే ప్రాసెస్ మొదలయింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి సిబ్బంది నియామకం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే శానిటేషన్ విధానంలో సమూలమైన మార్పులు తీసుకువస్తున్నాము. అలాగే ఎమర్జెన్సీ కొరకు బెడ్స్‌ను పెంచి, రోగులకు మరిన్ని సేవలు అందించడం జరుగుతుంది.

## కల్తీ కారం పొడి తయారి

ప్రశ్న నెం. 1676 (94)

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కారం పొడిని కల్తీ చేసి, మార్కెట్‌లో విక్రయిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, ఈ కేసులో అరెస్టు చేసిన వ్యక్తుల సంఖ్య; ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఖమ్మం జిల్లాలో 15 మంది ఉత్పత్తిదారులను అరెస్టు చేసి, వరంగల్లు జిల్లాలో 23 ఉత్పత్తిదారులపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడమయింది.

2006, ఎఫ్ఎస్ఎస్ చట్టం క్రింద అమలు సిబ్బందిని నకిలీ కారం పొడి విక్రయాలపై గట్టి నిఘా ఉంచాలని, 2006, ఎఫ్ఎస్ఎస్ చట్టం క్రింద క్రిమినల్ చర్యను ప్రారంభించాలని అప్రమత్తం చేయడమయింది.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : (స్థానిక సంస్థలు - ఖమ్మం) అధ్యక్షా, ఈ ప్రశ్న క్రైంకి సంబంధించి ప్రశ్నా పత్రంలో ఆర్థిక మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి అని పేర్కొన్నారు. జవాబులో మాత్రం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి అని ఇచ్చారు. అయితే ఇది క్రైంకి సంబంధించినది కనుక దీనికి సమాధానం హోం శాఖ నుండి వచ్చి ఉంటే బాగుండేది. అయినా మీరు నాకు అవకాశం ఇచ్చారు కాబట్టి, మా ఖమ్మం జిల్లాలో కల్తీ కారం అనేది పెద్ద ఇష్యూగా మారింది. కొన్ని లక్షలాది మంది ఉపయోగించే కారంలో సామిల్లుల నుండి వచ్చే రంపపు పొడిని కారంలో కలిపి, కల్తీ చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు, ఖమ్మం మరియు వరంగల్ ఈ నాలుగు జిల్లాల్లో ఈ కల్తీ వ్యాపారం నడుస్తున్నది. ఈ వ్యవహారం బయటకు వచ్చిన తరువాత రాత్రికి రాత్రే ఈ కల్తీ సరుకును రెండు లారీల్లో దాదాపు 20 టన్నుల వరకు ఉంటుంది. దాన్ని తీసుకుపోయి సాగర్ కెనాల్‌లో, రోడ్ల వెంబడి పడేశారు. పేపర్లలో, టివిల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇది ఒకరిద్దరికి సంబంధించినది కాదు. చాలా తీవ్రమైన విషయం. దీని గురించి తీసుకున్న చర్యలు ఏమిటి? ఈ కల్తీ వ్యాపారులు కొన్ని లక్షల ప్యాకెట్లు తయారు చేసి, ఎప్పటినుండో అమ్మకాలు జరుపుతున్నారు. దీని వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ నేరాలు చేసిన వారిమీద పి.డి. చట్టం ప్రయోగించి, కఠినంగా శిక్షించాలి. ఉరి తీసినా పాపం లేదు. అసలు ఈ దొంగ సరుకుని ఏ కోల్డ్ స్టోరేజిలో దాచారు? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మా సోదరుడు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దాదాపు వంద కోట్ల రూపాయల స్కాం ఈ కారం కల్తీ. ప్రజల ప్రాణాలతో ముడిపడిన వ్యవహారం కాబట్టి, దీన్ని చాలా తీవ్రమైనదిగా పరిగణించి, చర్యలు తీసుకోవాలి. సమగ్ర దర్యాప్తు కోరుతూ నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటికే కొంతమందిని అరెస్టు చేశారు. కాని అసలు సూత్రధారులు ఖమ్మం దాటి వెళ్లిపోయారు. ఇప్పుడు మనకు కల్తీ లేని వస్తువులు దొరకడం లేదు. పాలు కూడా కల్తీ జరుగుతున్నాయి. ప్రతి ఐటం కూడా కల్తీ. కాబట్టి ఈ రకంగా దొంగ వ్యాపారం చేసే వారిమీద ఉక్కుపాదం మోపి, వారిని అణచి వేయాలి. ఈ సందర్భంగా ఒక మోడర్న్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేయవలసి ఉంది. అసలు సూత్రధారులని అరెస్టు చెయ్యండి. ఎవరి అండ ఉన్నా సరే, వారిని కఠినంగా శిక్షించండి. Action Taken Report ఏమిటనేది మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. శ్రీనివాసరెడ్డి : (నామినేటెడ్) అధ్యక్షా, కల్తీ ఎక్కడ జరిగినా తప్పు పనే. ప్రత్యేకించి ఆహార పదార్థాల కల్తీ అనేది క్షమించరాని నేరం. కారం, పసుపు ఆఖరికి బియ్యం కూడా కల్తీ జరుగుతుంది. కాబట్టి నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే అటువంటివారిని కఠినంగా శిక్షించాలి. వారిలో భయం అనేది కలగాలి.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ కల్తీ అనేది చాలా ఇబ్బందికర పరిస్థితి. రాష్ట్రంలో కావచ్చు, దేశంలో కావచ్చు, కల్తీ అనేది రోజురోజుకి పెరుగుతున్నది. ఈ ఆహార పదార్థాల కల్తీ అనేది చాలా దురదృష్టకరం. ఈ విషయం పై సమగ్ర చర్చ కూడా జరగవలసిన అవసరం ఉంది. Food Safety Act అనేది కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అమలు జరుగుతుంది కాబట్టి ఇందులో రాష్ట్ర ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడానికి ఏమీ ఉండదు. ఇటువంటి వ్యాపారం చేసే వారిమీద కఠినంగా చర్యలు తీసుకునే విధంగా చట్టంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వం తరఫున Food Safety Departmentను బలోపేతం చేస్తున్నాము. సిబ్బంది కొరత కూడా ఉంది. డిపార్టుమెంటు పరంగా తీసుకోవలసిన చర్యలను తీసుకుంటున్నాము. ఈ మధ్యన మామిడి పండ్లను కూడా కార్బైడ్‌ను ఉపయోగించి, కృత్రిమ పద్ధతుల్లో పండ్లను మాగపెడుతున్నారు. ఈ పండ్లు ఆరోగ్యానికి చేటు చేసేవిగా ఉంటాయని రిపోర్టులు వెలువడ్డాయి. ఈ విషయం గురించి ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకురావడానికి చర్యలు తీసుకున్నాము. కాల్షియం కార్బైడ్ ఉపయోగించే వారి మీద కేసులు పెట్టడం జరిగింది. పండ్లను మాగబెట్టడానికి ప్రభుత్వ పరంగా గోడౌన్లను ఏర్పాటు చేయడం జరిగింది. కల్తీ నివారణ కొరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయంలో దయచేసి ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయండి. కేంద్ర చట్టం

ఉన్నప్పటికీ, మన ముందుకి ఒక బిల్లు వచ్చింది. Land Acquisition కూడా కేంద్ర చట్టమే. అనేక చట్టాల్లో స్థానిక పరిస్థితులను కూడా దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటే, కేంద్రం కూడా ఆమోదిస్తుంది. ఇందులో చాలా సీరియస్ రిపర్కేషన్స్ ఉన్నాయి. ఇది అంతర్ రాష్ట్ర సమస్య. ఇందులో స్మగ్లర్సు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. First establish a Task Force and obtain their recommendations. ఇంకా ఏ రకంగా కఠిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందో ఆలోచించండి. చట్టానికి ఎలా పదును పెట్టాలో ఆలోచించండి. హోం మినిస్ట్రీ, సివిల్ సప్లైస్ విభాగం, ఆరోగ్య శాఖ అన్నీ కలిసి పనిచేయాలి. లేకపోతే విచ్చలవిడిగా కల్తీ జరుగుతుంది. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. చాలా అన్యాయం అధ్యక్షా. దీని మీద సమగ్రంగా విచారణ జరిపించే విషయంలో ఈ హౌజ్ మొత్తానిది ఒకే అభిప్రాయం. దీనిని ఎవరూ కాదనరు. ఇందులో భిన్నాభిప్రాయాలు లేవు. దయచేసి మీరు తీసుకునే చర్యలు ఏమిటో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.20 ఉ. శ్రీ కె. యాదవరెడ్డిః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈ కల్తీ వ్యవహారం చాలా కాలంగా కొనసాగుతోంది. ఇదే హౌస్‌లో మీ సమక్షంలో గతంలో కూడా ఈవిషయాన్ని ప్రస్తావించాం. పశువుల కొవ్వుతో, ఎముకలతో ఆయిల్ తయారుచేస్తున్నారు. మంత్రిగారి జిల్లాలో, వారి నియోజకవర్గం ప్రక్కన ఆవిధంగా తయారుచేస్తున్నపుడు పోలీసులు రెయిడ్ చేసి పట్టుకున్న తర్వాత కూడా ఇంకా అది కొనసాగుతోందని పేపర్లలో వచ్చింది. ఫిర్యాదులు ఇచ్చాం, అప్పుడు కూడా మంత్రిగారు ఇదే విధమైన హామీ ఇచ్చారు. ఒక శాఖ కాదు కానీ ఇది మూడు, నాలుగు శాఖలకు సంబంధించింది కాబట్టి దీనికి ఒక సమగ్ర చట్టాన్ని తీసుకొచ్చి, పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ఈవిధమైన వ్యవహారాలు ఆగవు. అసలు కల్తీ లేని పదార్థమే లేకుండా పోయింది. చాలా ఘోరంగా ఉంది పరిస్థితి. కాబట్టి ఇటువంటి వాటిని అరికట్టడానికి ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణః అధ్యక్షా, నేను ఈ ప్రశ్న వేసినప్పుడే చెప్పాను ఇది పోలీసు శాఖకి సంబంధించిందని. కేసు బుక్ అయిన తర్వాత 15మందిని అరెస్టు చేశామని, వరంగల్‌లో 15మంది మీద యఫ్ఐఆర్ బుక్ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు జిల్లాల్లో కూడా ఇది ఉంది. ఐదారు కోల్డ్ స్టోరేజీలలో ఈ కల్తీ కారం రికవరీ అయింది, అయితే ఆ కోల్డ్ స్టోరేజీల యజమానుల మీద కేసులు పెట్టలేదు. రెండు లారీలలో ఇరవై టన్నుల కారం ప్యాకెట్లు తీసుకొచ్చి రోడ్ల మీద, కాలువ నీటిలో వేస్తే, ఎవరు వేశారు, ఎక్కడి నుంచి వచ్చిందనే దాని మీద చర్యలు లేవు. ఆ కోల్డ్ స్టోరేజీలకు 20 టన్నుల కారం ఎలా వచ్చిందో తెలియదు. ఈ విషయాలన్నీ తెలుసుకోవడానికి టాస్క్‌ఫోర్స్‌ని పంపించి, దీని మీద సమగ్ర విచారణ జరిపించమని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ఇది చాలా చాలా ముఖ్యమైన ప్రశ్న. ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా సభలో సభ్యులందరూ ఈ విషయంపై ఒకే అభిప్రాయంతో ఉన్నారు.

سب کی رائے ایک ہی ہے۔ کیا ہے کہ۔۔۔

కల్తీ విత్తనాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. కల్తీ నూనె, కల్తీ మిర్చీ, కల్తీ పాలు... అన్నీ కల్తీనే. సభ్యుల ఆవేదనను అర్థం చేసుకొని, దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని, విజిలెన్స్ ఎంక్వైరీ చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

میرے تو ذہن میں یہ ہے کہ۔۔۔

కల్తీకి పాల్పడుతున్న వారికి ఉరి శిక్ష లాంటి శిక్షలు పడాలి. అందులో ఎవరైనా ఉండనీ, ఎవ్వరినీ వదలొద్దు.

معصوم لوگوں کی جانوں سے کھیل رہے ہیں یہ لوگ پیسوں کے لئے، تو ایسے لوگوں کو سخت سے سخت سزا ہونا چاہئے۔ اگر پھانسی کی بھی سزا available ہے، قانون بن سکتا ہے تو بنایئے۔ ان کو پھانسی پر لٹکاؤ۔ کیا ہے یہ غریبوں کے ساتھ، چھوٹے لوگوں کے ساتھ یہ جان سے کھلواڑ کر رہے ہیں۔ ابھی سیلین کے سلسلہ میں پرسوں گاندھی ہاسپٹل کے اندر آپ نے دیکھا کہ اس میں بھی duplicate آگیا۔ تو ایسا کیسے ہوگا؟ بیماروں کے ساتھ، دواؤوں میں، گلوکوس میں، ہر چیز میں ملاوٹ ہو رہی ہے، اس لئے میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہتا ہوں کہ آپ اس question پر assurance دیجئے کہ ویجلنس لگا کر اس کو complete بنائیں گے اور ضرورت پڑے تو نیا قانون لے کر آیئے۔

శ్రీ పూల రవీందర్ః (ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం, మరియు నల్గొండ) అధ్యక్షా, నిత్యావసర వస్తువులు మొత్తం కల్తీ అయిపోయాయి. విదేశాలలో మనిషి ప్రాణానికి చాలా విలువ ఉంది. మన దగ్గర ప్రజల ప్రాణాలకు విలువ లేదు. ఇది రెండు, మూడు శాఖలకు సంబంధించిన అంశం. ఈరాష్ట్రంలో గుడుంబాను పూర్తిగా బంద్ చేయగలిగింది ప్రభుత్వం. ముఖ్యమంత్రిగారు దృష్టి పెట్టారు కాబట్టే అది సాధ్యమయింది. గతంలో ఎవ్వరూ చేయలేకపోయారు. ఈ కల్తీ విషయంపై కూడా నేరుగా ముఖ్యమంత్రిగారి దృష్టిపడితే తప్ప, వారు చర్యలు తీసుకుంటే తప్ప దీన్ని అరికట్టడం సాధ్యం కాదు. పి.డి. యాక్టు క్రింద కేసులు పెట్టి ఈ కల్తీని కంట్రోల్ చేస్తేనే క్యాన్సర్ జబ్బులు పూర్తిగా

తగ్గిపోతాయి. 75శాతం జనం క్యాన్సర్‌తో చనిపోతున్నారు. దీనికి కల్తీయే కారణం.

శ్రీ యన్. రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, Prevention of food adulteration Act అన్నది ఒక టెక్నికల్ యాక్ట్. కోర్టుల్లో చాలా కేసులకు సంబంధించి ఎక్కువ అక్విటల్స్ ఉన్నాయి, అంటే కన్విక్షన్ రేటు చాలా తక్కువగా ఉంది. కాబట్టి ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు పి.డి. యాక్టును అమలు చేస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: (స్థానిక సంస్థలు – హైదరాబాద్) అధ్యక్షా, దాదాపు 20, 30 శాతం కల్తీ మందులు హైదరాబాదులో సర్క్యులేషన్‌లో ఉన్నాయని పేపర్లలో రావడం జరిగింది. ఇది వాస్తవమా? అని మంత్రిగారిని అడుగుతున్నాను. డ్రగ్ కంట్రోలర్ చెక్ లేకపోవడం వల్ల బల్క్‌గా వచ్చే డ్రగ్స్‌ని కల్తీ చేస్తున్నారు, ఆవిధంగా కల్తీ చేసే కాటేజ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి, క్యాప్సుల్స్, ట్యాబ్లెట్స్ కల్తీవి మార్కెట్లో అమ్ముతున్నారనే వార్తలు వస్తున్నాయి కాబట్టి ఈవిషయంపై మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మినిస్టర్ గారూ, యావత్ సభ్యుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని కల్తీ నిరోధానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటే బాగుంటుంది, ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండి. ఇప్పటికిప్పుడు మీదగ్గర సమాధానం లేకపోతే తొందర పడవలసిన అవసరం లేదు. సమగ్రంగా దీని మీద చర్చించవలసిన అవసరం ఉంది. మీకు వీలైతే సమావేశం అయిపోయిన తర్వాత నా చాంబర్‌కి రండి, ఈ విషయం మీద నా మనోభావాలు కూడా పంచుకోవలసి ఉంటుంది. దయచేసి మంత్రిగారు దీన్ని సీరియస్‌గా తీసుకోవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మీరన్నట్లుగా ఈ అంశం చాలా ప్రధానమైనది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందోనని ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారు. ఎక్కడ చూసినా కల్తీ, కల్తీ... ఇది ఒకరోజుతో వచ్చింది కాదు. ఎంతో కాలంగా ఈ వ్యవహారం జరుగుతోంది. గతంలో వీళ్లకి అవకాశం ఇవ్వడం, పట్టించుకోకుండా వదలేయడం మూలంగా నేడు ఈ పరిస్థితి ఏర్పడింది. గౌరవ సభ్యులు రవీందర్ గారు చెప్పినట్లుగా – కల్తీ సారా, గుడుంబా నిరోధానికి ముఖ్యమంత్రిగారు కఠినంగా నిర్ణయం తీసుకొని దాన్ని పూర్తిగా అరికట్టడం జరిగింది. గతంలో ఏ ఊర్లో చూసినా, ఏ గల్లీలో చూసినా కల్తీ సారా, గుడుంబా దొరికేది. ఈ కల్తీ సారా తాగి ఎంతోమంది చనిపోయిన పరిస్థితిని మనం చూశాం. దాని మీద ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకొని పూర్తిగా అరికట్టడం జరిగింది. ఈ కల్తీ ఎపిసోడ్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారితో డిస్కస్ చేయడం జరిగింది. ఫుడ్ సేఫ్టీ యాక్ట్‌ని బాగా సీరియస్‌గా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కల్తీని అరికట్టే దిశగా తొందర్లో ఒక సమావేశం ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. సంబంధిత అధికారులతో మీటింగు ఏర్పాటు చేసి ఫర్దర్‌గా ఏమి చేయాలో మాట్లాడుదామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. తొందర్లో సంబంధిత డిపార్టుమెంటు అధికారులతో, అవసరమైతే ఆల్ పార్టీ నాయకులతో మీటింగు ఏర్పాటు చేసి ఫర్దర్‌గా కల్తీ నిరోధానికి ఏమి చర్యలు తీసుకోవాలో చర్చించి, ఆదిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, పౌర సరఫరాలా శాఖ మంత్రి, వైద్య శాఖా మంత్రి, హోం మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ముగ్గురు మంత్రులతో ఒక కమిటీ వేసి,అఖిల పక్ష సమావేశం నిర్వహించి, తద్వారా ఒక నిర్ణయం తీసుకోండి. మొన్ననే ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. సివిల్‌సప్లైస్ కార్పోరేషన్‌ఛైర్మన్ నియామకం సందర్భంగా – నిత్యావసర వస్తువుల కల్తీ ఎట్టి పరిస్థితుల్లో జరగరాదని చెప్పారు. పసుపు కల్తీ అవుతోంది, కారం కల్తీ అవుతోంది. అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డి గారూ, మూడు శాఖల మంత్రులతో, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, అవసరమైతే అఖిలపక్షంతో మాట్లాడి చేస్తామని మంత్రిగారు స్పష్టంగా హామీ ఇచ్చారు. మీరు మళ్లీ అదే విషయాన్ని ప్రస్తావిస్తే నాకు మిగతా ప్రశ్నలు మిస్ అవుతాయి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, మా డిపార్టుమెంటులో తూనికలు, కొలతలు అనే శాఖ ఒకటి ఉంటుంది. తూనికలు, కొలతలకు సంబంధించి చర్యలు చేపట్టే అధికారం ఆ డిపార్టుమెంటుకి మాత్రమే ఉంటుంది. ఏదేమైనప్పటికీ గతంలో ఏమి జరిగిందో ఇప్పుడు అప్రస్తుతం. గతంలో జరిగిన అనేక అక్రమాలు, దుర్మార్గాలున్నాయి, దానికి ఎవరు మద్దతు ఇచ్చారన్నది నేడు చర్చనీయాంశం కాదు. తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి వాటి మీద ఉక్కుపాదం మోపాలని భావిస్తోంది. ఒకవేళ పాత చట్టాలు సరిపోకపోతే, పి.డి. యాక్టు పెట్టయినా ఇలాంటి దుర్మార్గుల మీద చర్యలు చేపట్టే కర్తవ్యం మా ప్రభుత్వం మీద ఉన్నట్లు మేము భావిస్తున్నాం. ఎందుకంటే ఇది డబ్బుకి సంబంధించిన విషయం కాదు. వాడు లక్ష రూపాయలకో, కోటి రూపాయలకో కక్కుర్తిపడి ప్రజల జీవితాలతో చెలగాటమాడే దుర్మార్గమైన చర్య కాబట్టి, ఇంతకంటె నీచమైంది ఇంకొకటి లేదు కాబట్టి తప్పకుండా ఆ విషయం మీద

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే మాకు, వారికి ఆదేశాలు ఇచ్చారు. ఇటువంటివి ఎక్కడైనా జరుగుతున్నాయనే సమాచారం మాకు సబ్మిట్ చేస్తే రాజీపడకుండా చర్యలు తీసుకుంటాం. మా ప్రభుత్వంలో అక్రమాల కోసం పైరవీలు చేసే అవకాశం లేదు. ఉక్కుపాదం మోపుతున్నాం. రాబోయే కాలంలో మరింత పదునైన పద్ధతుల్లో మా యాక్షన్ ఉంటుంది. ప్రజలు అభినందించే పద్ధతుల్లో మా ఆచరణ ఉంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## COMPUTER TRAINING CENTERS UNDER MINORITY WELFARE DEPARTMENT

Q.No.1441 (95)

Sri Mohammed Ali Shabbir, MLC:- Will the Chief Minister be pleased to state:

(a) The number of Computer Training Centers and Libraries functioning under Minority Welfare Department;

(b) Whethr there is any proposal to upgrade the computers and centers with the latest technical innovations; and

(c) The number of candidates so far undergone training in those centers and got employments so far?

MINISTER FOR FINANCE (DEPUTIZING HON'BLE CHIEF MINISTER) (SRI ETELA RAJENDER):- (a) (43) Computer Training Centers and (3) Libraries are functioning under Minorities Welfare Department,

(b) Yes, Sir.

(c) Training Centers undertaking only Computer Training. Till date approximately 65,000 candidates are trained since 2000.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! یہ بہت ہی اہم question ہے کیونکہ تلنگانہ بننے سے پہلے united Andhra Pradesh کے اندر پندرہ اضلاع میں اردو دوسری سرکاری زبان تھی، اور تلنگانہ کے اندر out of 10 old districts، اس میں نو اضلاع میں اردو دوسری سرکاری زبان ہے۔ سوائے کھمم کے، تمام اضلاع میں اردو دوسری سرکاری زبان ہے، جبکہ آندھرا میں صرف چھ اضلاع ہی میں وہ دوسری سرکاری زبان ہے۔ تو کھمم ایک ضلع بچ گیا تھا، وہاں اردو کو دوسری سرکاری زبان نہیں بنا رہے ہیں۔ اس کے بعد آپ کے question میں یہ کہا کہ Yes. 43 Computer Centers ہیں، 30 Libraries ہیں، یہ بتا رہے ہیں آپ۔ میں یہ 43 Computer Centers کو سابقہ سرکار as a Minorities Welfare Minister, 2008 میں بتا رہا ہوں کہ ہم پورے تلنگانہ میں 43 Computer Centers کھولے۔ ہر ایک جگہ 10,12,15 Computers دئے۔ تو 2008 سے لے کر 2016 تک نو سال ہو گئے۔ نو سال میں اب پورے Computer Centers بند پڑے ہوئے ہیں، خراب ہو گئے، کام نہیں کر رہے ہیں، new technology آ گئی مگر Computer Centers میں computers نہیں بدلے، Computer staff کو چار مہینے سے تنخواہ نہیں ہے۔ پورے کے پورے 99% rented buildings میں ہیں، 11 مہینے سے کسی کو بھی کرایہ نہیں دئے۔ تو اردو کیسے آگے بڑھے گی؟ اردو کو ترقی دینا ہے تو Urdu Computer Centers میں اردو کو فروغ دینے کا ایک بہت بڑا سینٹر تھا، سابقہ حکومت کا ایک aim and objective تھا کہ اردو دوسری سرکاری زبان ہے، اردو کو زندہ رکھنے کے لئے ان Computer Centers کے ذریعہ مدد ملے۔ آپ نے کہا کہ اتنے ہزار بچوں کو ہم اردو پڑھائے، اردو کمپیوٹرس سے اردو سکھائے۔ تو اردو سیکھنے کے لئے، new technology کو اپنانے کے لئے ہم کو ضرورت ہے Urdu Computer Centers کی۔ تو میں چیرمین صاحب سے خواہش کرتا ہوں کہ۔۔۔ luckily Finance Minister صاحب یہاں آ گئے، وہ answer دے رہے ہیں، یہ مسئلہ پورا Finance سے جڑا ہوا ہے۔ اب یہ لوگ کہتے ہیں کہ bifurcation نہیں ہوا۔ یہ ایک آسان جواب ہے۔ چیرمین صاحب! میں آپ کو یہ letter بھیج رہا ہوں، آندھرا سرکار کی کاپی بھیج رہا ہوں میں، جس میں آندھرا سرکار کے پاس چھ اضلاع میں اردو اکاڈمی ہے، ہمارے پاس 99% اردو زبان ہے۔ ان لوگوں نے G.O.No.14, dated 9.2.2016 میں یہ جی او جاری کیا کہ وہاں پر واچ مین، میل، کامٹی، کوک وغیرہ کو 5.000 سے 12,000 تنخواہ کر دی۔ ماضی میں جس کی تنخواہ وہاں بھی اور یہاں بھی 6,000 تھی، Driver, Junior Assistant etc. کو 15,000 کر دیا۔ اسی طریقے سے Senior Assistants and Translators کو، Computer Operators کو 8,500 سے 17,500 روپے کر دیا۔ ہمارے پاس دوسری سرکاری زبان اردو ہے۔۔۔

جناب پاتوری سدھاکر ریڈی (Janab Paturi Sudhakar Reddy): اپنے پاس بھی G.O.Ms.No.14 کے مطابق پورے salaries کو enhancement کئے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): ٹھیک ہے، بہت خوشی کی بات ہے۔ آج اردو اکاڈمی والوں کو منسٹر فینانس۔۔۔ چیرمین صاحب! سدھاکر ریڈی صاحب منسٹر نہیں ہیں۔ ان کو کوئی حق نہیں ہے میرے بارے میں بات کرنے کا۔ یہ اردو دشمن ہے۔ اردو سے دشمنی کر رہے ہیں تم۔۔۔ یہ بڑے افسوس کے ساتھ کہنا پڑ رہا ہے مجھے کہ تلنگانہ میں 12.69% Muslims ہیں اور 90% لوگ اردو جانتے ہیں اور Urdu Computer Centers بند پڑے ہوئے ہیں، اس کے لئے کہہ رہے ہیں کہ وہ کیوں دے رہے ہیں؟ ارے سرکار نے سارے computers نئے کر دئے۔ Computers کے اندر internet دے دئے۔ اس میں scanners دے دئے۔ آپ کے Urdu computer centers بند پڑے ہوئے ہیں۔ ارے، وہ بات بھی نہیں بولیں گے تو پھر کیا بولیں گے آپ کو؟ صرف تھالی بجانا ہم لوگ؟ پھر کیا ہے؟ تو اسی طریقہ سے ہم آپ سے۔۔۔ صاحب running commentary کریں گے تو کیا ہوگا؟

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డి గారూ, గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నపుడు వారికి తగిన గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది. దయచేసి వారిని డిస్టర్బ్ చేయకండి. ఏదైనా ఇబ్బంది ఉంటే నేను ఆపుతాను కదా !

43 computer centers ہیں ہمارے پاس، اوراسٹاف بھی ہے۔ تو میں یہ کہہ رہاہوں کہ یہ صرف short disucssion کی طرح نہیں ہے، question کی شکل میں ہے۔ میں آپ کے ذریعہ فینانس منسٹر صاحب سے کہہ رہاہوں کہ آپ مہربانی کرکے محکمہ اقلیتی بہبود والوں کو بلایئے، محکمہ فینانس والوں کو بلایئے۔ آج تو یہاں Evening Sitting بھی ہے، کل کسی وقت کونسل میں یہیں بلایئے، یا اسمبلی میں بلایئے، بلاکر sort out کیجئے۔ جب آندھرا کی حکومت یہ سب کرسکتی ہے، تو تلنگانہ سرکار نے کیوں نہیں کیا؟ جبکہ 99% اس کے اندر اردو جاننے والے ہیں۔

جناب سید امین الحسن جعفری(Janab Syed Aminul Hasan Jafri): میں منسٹر صاحب کی توجہ چاہتاہوں۔ ان Computer Centers کے بارے میں ہماری پارٹی کی طرف سے نمائندگی کی گئی ہے کہ اس میں outdated equipment ہے، اور outdated courses run کررہے ہیں۔ اور Instructors کی تنخواہ بہت کم رہتی ہے، اوراس کے timings بھی suitable نہیں ہیں۔ تو ان چار issues پر ہماری پارٹی کی طرف سے نمائندگی کی گئی تھی۔ ہم یہ چاہتے تھے کہ new generation computers لائے جائیں اور restructured courses اس میں لگائیں۔ جن کورس کا demand ہے، وہ computer courses لگائیں۔ اور part time instructors نہیں بلکہ آپ full time instructors رکھیں، اوراس کے timings بھی ایسے suitable رکھیں کہ یہ morning hours میں نہیں رہتے، evening hours میں نہیں رہتے۔ آپ day time کے اندر ان courses کو لگائیں۔ جب آپ day time میں یہ courses لگارہے ہیں، تو اگر کوئی دوسرے courses کررہاہے، Intermediate کررہاہے یا ڈگری courses کررہاہے یا دوسرے کوئی certificate courses کررہاہے تو اس کے لئے suitable timings نہیں ہیں۔ تو ہم منسٹر صاحب سے یہ گزارش کرتے ہیں کہ جو computer training centers ہیں، ان کے بارے میں ایک study کروایئے کہ کس طریقہ کا ان کو equipment چاہئے، کس طریقہ کے training programmes چاہئے اور کس طریقہ کے instructors چاہئے۔ ایک اور چیز میں پوچھناچاہتاہوں کہ 65,000 کا جو figure دیا گیا ہے، وہ 2000 سے اب تک بتایا گیا ہے۔ یہ پچھلے دوسال میں تلنگانہ بننے کے بعد کتنے بچوں کو train کئے، وہ میں پوچھناچاہتاہوں۔

శ్రీ యం. యస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, కంప్యూటర్స్ ఉన్నాయి కానీ అక్కడ పవర్ లేదు. కరెంటు బిల్లు కట్టలేదు. 43 కంప్యూటర్ ట్రెయినింగ్ సెంటర్లలో ఎన్ని సొంత భవనాలలో ఉన్నాయి, ఎన్ని రెంటల్ బిల్డింగుల్లో ఉన్నాయి? 30 లైబ్రరీలు ఉన్నాయని చెబుతున్నారు, వాటిలో ఎన్ని సొంత భవనాలలో ఉన్నాయి, ఎన్ని రెంటల్‌బిల్డింగులలో ఉన్నాయో చెప్పాలని కోరుతున్నాను. కంప్యూటర్ ట్రెయినింగ్ సెంటర్లకి కరెంటు కట్ చేశారు కాబట్టి ప్రస్తుతం ఎన్ని రన్ అవుతున్నాయో కూడా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**10.40**
**ఉ.**

جناب محمد سلیم(Janab Md.Saleem): چیرمین صاحب! اس سے پہلے جو بھی حکومت آئی، ان لوگوں نے صرف وعدہ کیا، کام مکمل نہیں کیا۔ آج ہمارے سی ایم کے سی آر صاحب جو schemes لے کرآئے ہیں، ان کو implement بھی کررہے ہیں اور جو جو problems ہیں، ایک ایک چیز کو sort out کرتے آرہے ہیں چاہے وہ computer centers ہوں یا اقلیتوں کے جو بھی problems ہوں، ہمارے سی ایم صاحب ہر community کو انصاف دے رہے ہیں۔ سی ایم صاحب کو اوراس حکومت کو نام نہیں رکھ سکتے، کیونکہ آج تک پچاس سال کی تاریخ میں کسی حکومت نے ایسا کام نہیں کیا جو آج کے سی آر صاحب کی حکومت کام کررہی ہے۔ Thank you Sir.

శ్రీ పురాణం సతీష్ కుమార్ : (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, మా జిల్లాలో సెల్ఫ్ ఫైనాన్స్ కళాశాలలున్నాయి. వాటిలో ప్రభుత్వ లెక్చరర్స్ లేక ప్రైవేటు లెక్చరర్స్‌తోనే నడుస్తున్నాయి. ఇవే కళాశాలలు పెద్దపల్లి జిల్లాలో కూడా ఉన్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నటువంటి కళాశాల నడుపాలనే ఉద్దేశంతో స్వయంగా ముగ్గురు లెక్చరర్స్‌ని ఏర్పాటు చేసుకొని వారికి మేమే జీతాలు ఇచ్చి నడిపిస్తున్నాము. కాబట్టి ఆ సెల్ఫ్ ఫైనాన్సింగ్ కళాశాలల్లో ప్రభుత్వ లెక్చరర్స్‌ని భర్తీ చేయాలని కోరుతున్నాను. అలాగే గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు ఇటువైపు ఉన్నవారు ఉర్దూకి వ్యతిరేకం కాదు. స్పష్టంగా, ప్రేమతోటి ఉర్దూలో మాట్లాడే ముఖ్యమంత్రి మనకు ఉన్నారు. గతంలో పని చేసిన కొందరు ముఖ్యమంత్రులకి ఉర్దూ కాదు కదా, హిందీ కూడా రాని సందర్భాలున్నాయి. ఇటువైపు వారెవరూ ఉర్దూకి గానీ, మైనారిటీలకు గాని వ్యతిరేకం కాదు. ఆ స్పృహతోనే సెల్ఫ్ ఫైనాన్స్ కళాశాలల్లో ప్రభుత్వ లెక్చరర్స్ మంజూరు లేకున్నా కూడా స్వయంగా డబ్బులిచ్చి మేము నడిపిస్తున్నాము. మాకు కూడా కొంత ఇబ్బంది ఉంది గనుక, దయచేసి సెల్ఫ్ ఫైనాన్స్ కళాశాలల్లో లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఈ 43 కంప్యూటర్ సెంటర్స్ గానీ, 30 లైబ్రెరీలు గానీ డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ వెల్ఫేర్ క్రింద పని చేస్తుంటాయి. వీటి శిక్షణా సెంటర్లన్నీ కూడా కిరాయి భవనాల్లో తప్ప, వీటికి స్వంత భవనాలు కూడా ఎక్కడా లేవు. ఒక్కొక్క సెంటర్‌లో సంవత్సరానికి రెండు బ్యాచ్‌ల చొప్పున ఒక్కొక్క బ్యాచ్‌లో దాదాపు 60 నుండి 70 మందికి శిక్షణను ఇవ్వడం జరుగుతోంది. ఈ సెంటర్లు గొప్పగా నడవాలని వీటిని తెలంగాణ ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ వెల్ఫేర్ నుండి తేది:23.12.2015న మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి బదిలీ చేయడం జరిగింది.

అధ్యక్షా, తమరికి తెలుసు, గ్రంథాలయ ఉద్యమాలు జరిగినటువంటి గడ్డ ఈ గడ్డ. అవి చైతన్యానికి, జ్ఞానానికి నిలయాలుగా ఉండేటివి. కానీ, కాలక్రమంగా ఈ కంప్యూటర్స్, సెల్‌ఫోన్స్ వచ్చిన తరువాత కనీసం వార్తా పత్రికలు చదివే పరిస్థితి కూడా లేదు. వార్తలన్నీ కంప్యూటర్స్, సెల్‌ఫోన్స్‌లోనే చూసే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ లైబ్రెరీ సెంటర్స్, కంప్యూటర్ సెంటర్స్‌ని తప్పకుండా గొప్పగా నడిపే ప్రయత్నం చేస్తాం. వాటికి మారిన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను కూడా అప్‌గ్రేడ్ చేసుకొని ఒకవేళ అవుట్ డేటెడ్ టెక్నాలజీ గనుక ఉంటే, వాటిని రిప్లేస్ చేసి మొత్తం అప్‌డేటెడ్ టెక్నాలజీతో కంప్యూటర్లను గానీ, ఇతరత్రా గానీ మార్చుకునే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనిలో ఇవన్నీ డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ వెల్ఫేర్ నుండి ఫైనాన్స్ కార్పొరేషన్‌కి వచ్చిన తరువాత, ఆ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 177మంది పని చేస్తున్న మాట వాస్తవం. వారు consolidated payment క్రింద ఉన్నమాట వాస్తవం. వారి సమస్యల పట్ల నేను కూడా అడ్రస్ చేసిన వ్యక్తిని కాబట్టి తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా వారిపట్ల ఆలోచన చేస్తుంది. ఈరోజు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకి కొంత జీతాలు ఏవైతే మనం పెంచుకున్నామో, అటువంటివి ఈ డిపార్టుమెంట్‌లో పనిచేసే వారికి ఈ పెంచిన జీతాలు అప్లై కాలేదు. వాటిని కూడా తప్పకుండా అప్లై చేసుకోవడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనికి ప్రతినెల రూ.21,58,702/-లు ఖర్చు అవుతుంది. ఇవన్నీ వేతనాలు కావచ్చు, విద్యుత్ బిల్లులు కావచ్చు, అద్దె రూపంలో ఉండవచ్చు. కంప్యూటర్ సెంటర్స్‌కి గానీ, ఇతరత్రా వాటికి దాదాపు రూ.1,40,87,020/-లు ప్రభుత్వం బాకీపడ్డ మాట వాస్తవం. వీటిని తక్షణమే విడుదల చేసి వాటిని ఆదుకుంటామని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఉర్దూ భాషని సెకండ్ ల్యాంగ్వేజీగా వర్థిల్లిందో ఆ విషయంలో గానీ, మైనారిటీ వెల్ఫేర్ కోసం, మైనారిటీల బ్రతుకులు బాగు చేసే విషయంలో గానీ, మైనారిటీ నిరుద్యోగులకు శిక్షణను ఇచ్చే విషయంలో గానీ తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కమిట్‌మెంట్‌తో ఉంది. ఇప్పటికే ఈ వర్గాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాము. రాబోయే కాలంలో కూడా గొప్ప సహాయ సహకారాలు అందిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి విన్నవిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ః ప్రశ్న నెం. 1592

(సమాధానం రాలేదని ప్రతిపక్ష నాయకుల నుండి అంతరాయం)

మిస్టర్ చైర్మన్ః ఎల్‌ఓపి గారు, మీరు ఇట్లా ప్రతి దానికి లేవడం భావ్యం కాదు. సమాధానం రాకపోతే ఇంకో ఫాంలో రండి. అంతే గానీ బెంచ్‌నుండి ఒక ప్రశ్న ముందుకు పోయాక కూడా మీరు ఇట్లా అడ్డం తగలటం భావ్యం కాదు. మిమ్మల్ని గౌరవించి మీకు ఎంత అవకాశం ఇచ్చినప్పటికీ, మీరు దానిని మిస్‌యూజ్ చేస్తున్నారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను ఆర్థిక మంత్రివర్యులను కోరేదేమంటే, ఇందులో వారి సబ్జెక్టే ఉంది. వారు చాలా చక్కగా జవాబు చెప్పారు. కాబట్టి, ఆర్థిక మంత్రివర్యులు రేపు గానీ, ఎల్లుండి గానీ రెండు దినాల్లో లేదా ఈ సెషన్స్ పూర్తి అయ్యే లోపల ఆర్థిక శాఖ అధికారులని, డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ వెల్ఫేర్ అధికారులని మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులని పిలిపించి వెంటనే సమస్యలు పూర్తయ్యేవిధంగా చూడాలని మీద్వారా గౌరవ ఆర్థిక మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః ప్రభుత్వ కర్తవ్యం, గౌరవ ముఖ్యమంత్రి గారి అభిలాష కూడా అదే కాబట్టి, తప్పకుండా ఈ సభ జరుగుతున్న సందర్భంలోనే గౌరవ ఉప ముఖ్యమంత్రి వస్తారు కాబట్టి ఈ అంశం తప్పకుండా పరిష్కారం అయ్యేట్లు చూస్తామని మీద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులకి తెలియజేస్తున్నాను.

## గుడుంబ రహిత రాష్ట్రం

ప్రశ్న నెం. 1592(96)

సర్వశ్రీ సంకూరి రాజు, సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఆబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రాన్ని అక్రమ మద్యరహిత రాష్ట్రంగా చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఆ) అక్రమ వృత్తిని వదిలివేసిన కుటుంబాలకు కల్పించిన సహాయ, పునరావాసాలు ఏమిటి ?

(ఇ) వారికి కల్పించిన ఆర్థిక సహాయం, ప్రత్యామ్నాయ ఉపాధి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ టి. పద్మా రావు) :- (అ) రాష్ట్రాన్ని గుడుంబ రహిత రాష్ట్రంగా చేయడానికి శాఖ ఈ క్రింది చర్యలను చేపట్టింది.

- నల్లబెల్లం సరఫరా దారులతోపాటు గ్రామం వారీగా నేరస్థులను గుర్తించడమయింది. 2015, సెప్టెంబరు నుండి అన్ని రకాల చర్యలను చేపట్టడమయింది.

– ఆబ్కారీ, పోలీసు, రెవెన్యూ శాఖల ద్వారా సమన్వయ చర్యలు చేపట్టడమయింది.

– పి.డి. చట్టం క్రింద కరడుగట్టిన నేరస్థులను నిర్భందించడం.

– సత్ప్రవర్తనను దృష్టిలో ఉంచుకొని సి.ఆర్.పి.సి. 110వ విభాగం క్రింద నేరస్థులను బైండోవర్ చేయడం.

– గుడుంబ వినియోగంతో వచ్చే దుష్ప్రభావాలనపై ప్రజలకు అవగాహన కల్పించడం.

(ఆ) గతంలో గుడుంబ నేరాలలో ప్రమేయం ఉన్నట్టి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక మద్దతు పథకం నుండి ఒక సమగ్ర పునరావాస ప్రణాళికను రూపొందిస్తున్నది.

(ఇ) అయితే, ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ పథకాల నుండి రాష్ట్రంలోని 1415 కుటుంబాలకు రూ.7.70 కోట్ల మొత్తానికి సహాయాన్ని అందించింది.

శ్రీ సభావతి రాములు నాయక్ :(నామినేటెడ్) అధ్యక్షా, గిరిజనులు ఈ గుడుంబా వ్యాపారం గత డెబ్బై సంవత్సరాల నుండి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గుడుంబాని రూపుమాపడానికి ఒక ప్రణాళిక వేసి గుడుంబా మరియు స్పాక ఆట మీద ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ప్రభుత్వం ఈ గుడుంబా వ్యాపారాన్ని రూపుమాపడం వల్ల వారు ఆర్థికంగా బలహీనపడ్డారు. అటువంటి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు లోన్ కల్పించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదైనా ఉందా అని మీద్వారా అడుగుతున్నాను.

నల్గొండ జిల్లాలోని త్రిపురారం మండలంలో 27 తండాలలో కలెక్టర్, తహసీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ఎంపిడిఓ అందరూ కలసి గుడుంబా వ్యాపారాన్ని కోల్పోయిన ఈ తాండాల వారికి మాడా స్కీమ్ క్రింద ఋణాలు ఇస్తామని అన్నారు. కానీ, ఇప్పటివరకు వారికి ఒక్క రూపాయి కూడా ఋణం అందలేదు. నల్గొండ జిల్లాలో 411మంది గుడుంబా వ్యాపారం కోల్పోయారని వారికి మాడా పథకం ద్వారా గానీ, బ్యాంకుల ద్వారా గానీ లోన్ సౌకర్యం కల్పిస్తామని తేది.7.10.2016న నల్గొండ జిల్లా కలెక్టర్ తెలియజేశారు. కాబట్టి వెంటనే వారికి మాడా పథకం ద్వారా ఋణాలు అందజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే మాడా పథకం క్రింద వారికి లోన్ సౌకర్యం కల్పించాలని ఆర్థిక శాఖా మాత్యులకి తేది.21.11.2016న లేఖ వ్రాయడం జరిగింది. కానీ, ఇప్పటివరకు ఏ నిధులు సమకూర్చలేదు. తేది.15.10.2016న సారా కేసులు నమోదు అయిన వారికి ఉత్పత్తి కల్పించే ప్రణాళిక, సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అని వార్తలు వచ్చాయి. ఇక్కడ ఎస్టీలే కాకుండా బిసీలు కూడా గుడుంబా వ్యాపారం చేస్తారు. బిసి కార్పొరేషన్ నుండి రూ.2.46కోట్లు, ఎస్టీ కార్పొరేషన్కు రూ.533కోట్లు ప్రతిపాదన, 541మందికి గుర్తింపు అని సాక్షి పత్రికలో వార్తలు రావడం జరిగింది. గుడుంబా రాయితీ – తెలంగాణ పేరు నిలబెట్టాలి అని వచ్చిన వార్తలో సంబంధిత కమీషనర్ గారు గుడుంబా అమ్మకాలు ఆపేసిన కుటుంబాలకు పునరావాసం క్రింద వంద కోట్లు అని చెప్పారు. దానికి సంబంధించిన ప్రణాళిక ఇంతవరకు అమలు కాలేదు.

అలాగే ఈనాడు వార్తా పత్రికలో తేది.24.11.2016న మాడా విభాగం సరిగ్గా పని చేయడం లేదని, హామీ ఇచ్చి మరచిపోయారని వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ః లైబ్రెరిలో చదివినట్లు వార్తా పత్రికలు చదవడం కాదు. సబ్జెక్టును ఉటంకిస్తే సరిపోతుంది.

శ్రీ సభావత్ రాములు నాయక్ : వార్తా పత్రికల్లో వచ్చిన విషయాలు మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా ముఖ్య విషయం అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : సభా పద్ధతి ప్రకారం జరుగాలి. మీరు అందులోని సబ్జెక్ట్ని కోట్ చేయండి. అంతేగానీ అన్ని పేపర్లు తీసి చదివి అది ఈనాడు పేపర్, అది సాక్షి పేపర్ అని పేర్లు ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. దయచేసి నోట్ చేసుకోండి.

శ్రీ సభావత్ రాములు నాయక్ : అధ్యక్షా, ఈ కాపీలన్నీ మీద్వారా గౌరవ మంత్రివర్యులకి పంపించాలని కోరుతున్నాను. వాటిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. గౌరవ మంత్రివర్యులు సమాధానంలో తెలియజేస్తూ ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ పథకాల నుండి రాష్ట్రంలోని 1415 కుటుంబాలకు రూ.7.70 కోట్ల మొత్తానికి సహాయాన్ని అందించింది అని తెలియజేశారు. ఈ నిధులు ఏ జిల్లాలో, ఏ మండలాల్లో, ఏ గ్రామాలకు కేటాయించారనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ఏ, ఏ జిల్లాకి ఎన్ని నిధులు విడుదల చేశామనే వివరాలు నా దగ్గర పూర్తిగా ఉన్నాయి సభాముఖంగా చదవమన్నా చదువుతాను. వివరాల కాపీలు గౌరవ సభ్యులకి మీద్వారా పంపించమన్నా పంపిస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : వారికి ఆ కాపీలు పంపించి, మీరు (మంత్రివర్యులను ఉద్దేశించి) క్లుప్తంగా సమాధానం ఇవ్వండి.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ఒక్క నిమిషం చదివేస్తాను. ఆదిలాబాద్ జిల్లాలోని 24 కుటుంబాలని గుర్తుపట్టడం జరిగింది.

అందులో ఎస్టీలు-10, ఎస్సీలు-3, బిసిలు-11. మంచిర్యాలలో 277 కుటుంబాలను గుర్తుపట్టడం జరిగింది. అందులో ఎస్టీలు-108, ఎస్సీలు-18, బిసిలు-151. అలాగే నిర్మల్‌లో 21 కుటుంబాలని గుర్తుపట్టడం జరిగింది. అందులో ఎస్టీలు-10, ఎస్సీలు-1, బిసిలు-10. ఇంకా తదితర వివరాలు అన్నీ ఉన్నాయి. ఆ వివరాలు సంపూర్ణంగా గౌరవ సభ్యులకి పంపిస్తాను. మొత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7,886 ఎఫెక్టెడ్ కుటుంబాలను గుర్తుపట్టడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఎఫెక్టెడ్ అయిన కుటుంబాలకి, వారి వారి వ్యాపారాన్ని బట్టికొన్ని కుటుంబాలకి రూ.50వేలు, కొన్ని కుటుంబాలకి రూ.1లక్ష ఇవ్వాలని జిల్లా కలెక్టర్లు తెలియజేశారు. కానీ వారి జీవనోపాధికి రూ.50వేలు, లక్ష రూపాయలు సరిపోవు. కనీసం ఐదు నుండి పది లక్షల వరకు ఇవ్వాలని మా శాఖా పరంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాము. ఐదు నుండి పది లక్షలు గనుక ఇస్తే వారు ఇంకా వారి జీవితాల్లో సెటిల్ అవుతారని ఆలోచిస్తున్నాము. ఈ నగదు కూడా ఏవిధంగా ఇవ్వబడుతుందనేది పత్రిక ప్రకటన రూపకంగా తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు అయింది. కాబట్టి ఈ రెండు, మూడు నెలల్లో ఏదైనా పక్కా ప్రణాళిక చేసి వచ్చే బడ్జెట్‌లో వారికి నిధులు కేటాయిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ, ఈ గుడుంబా విషయంలో కేవలం సంవత్సరంన్నర నుండే ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. గత ప్రభుత్వాలు ఏవీ కూడా గుడుంబాను పూర్తి స్థాయిలో రూపుమాపలేదు. హైదరాబాద్‌లో ధూళ్‌పేట ప్రాంతం ఉంది. ఆ ప్రాంతం గురించి రాష్ట్రం మొత్తంమీద దాదాపు అందరికీ తెలుసు. వీటన్నింటికీ కలిపి దాదాపు రూ.100కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నాము. గుడుంబా మీద ఆధారపడిన అన్ని కుటుంబాలను గుర్తించడం జరిగింది. దానిమీద గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు ఏర్పాటు చేసుకొని వారి కుటుంబాలు నడిచేవిధంగా తప్పనిసరిగా ప్రయత్నిస్తాము.

**11.00 ఉ.** అధ్యక్షా, ఇప్పటి వరకు పాత వరంగల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా శాఖ పరంగా ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. అది నాకు సంతృప్తిగా అనిపించలేదు. హైదరాబాద్ పట్టణంలో లక్ష రూపాయల జీవనభృతితో ఏమి చేస్తారు అధ్యక్షా! అలా కాకుండా మా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక రూపొందించి వారు వేరే వ్యాపారాన్ని పెట్టుకునేటట్లు జీవనోపాధిని కల్పించే విధంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, వాళ్లంతా పేద కుటుంబాలు. మనం వారి ఉపాధి మీద దెబ్బకొట్టే చర్య కాదిది. మనం అప్పీల్ చేశాక సహకరించిన దానితో గౌరవ ముఖ్యమంత్రి గారు... ఎక్సైజ్‌శాఖ వారు ఏ నిర్ణయాలు తీసుకుని ఈ కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చేస్తూ ఉన్నారో, మీరు కూడా తోడై తగిన సదుపాయాలను కల్పించమని కోరడం జరిగింది. సభ్యులు శ్రీ సబావత్ రాములు నాయక్ గారి ఆవేదన మాకు అర్థమైనది. వారు నిత్యం ఆ వర్గాలతో బాగా మమేకమయ్యే వ్యక్తి కాబట్టి. ఉపాధి పోగొట్టారు అందువల్ల మళ్లీ ఉపాధి కల్పించాలని అనేకసార్లు గౌరవ మంత్రులకు అలాగే నాకు రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఖచ్చితంగా వారి ఆవేదనతో ఏకీభవిస్తున్నాం. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వం తగిన పరిష్కార మార్గాలు ఆలోచిస్తుందని, తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## కొత్త జిల్లాల్లో నూతన మండలాల ఏర్పాటు

ప్రశ్న నెం.1660(97)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కొత్త మండలాల ఏర్పాటు కోసం డిమాండ్ ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

(ఇ) ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయడమవుతుంది?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానం రొటీన్‌గా ఉంది. నిజానికి ఇవ్వాళ ప్రజల నుంచి సీరియస్ డిమాండు ఉన్నది. మన ముఖ్యమంత్రి గారిని కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రజలు భావిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన సందర్భంగా అన్ని ప్రాంతాల వారిని సమాన దృష్టితో చూసి అందరికీ న్యాయం చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే, తండాలను గ్రామ

పంచాయితీలుగా చేయాలనే డిమాండ్‌ని తప్పకుండా చేస్తామని అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. అది జరుగుతది.

అయితే, రెవెన్యూ గ్రామాల విభజన జరగాలనే ఒక డిమాండు ఉన్నది. చేయాలనేటువంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉన్నదా? రెండు – ఒక విషయం గురించి మొన్ననే ప్రత్యేక ప్రస్తావనలో మాట్లాడడం జరిగింది. అదే విషయం మళ్లీ ప్రశ్న రూపంలో వచ్చింది. సమాధానం చెప్పడానికి మంత్రిగారు కూడా ఉన్నారు. కాబట్టి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో గట్టుపల్లి అనే గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని 1986 సంవత్సరం నుండే డిమాండు ఉన్నది. దానిని మండలంగా చేస్తామని మొదటి ముసాయిదాలో పేరు వచ్చింది. ముసాయిదాలో పేరు రాగానే అక్కడున్నటువంటి గ్రామస్తులు సంతోషపడ్డారు. దాని చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలు ఆ మండలం ఏర్పాటుకు అనువైన గ్రామాలు. దాదాపు 30,000 జనాభాతో మండలం ఏర్పాటు చేసేటటువంటి అవకాశమున్నది.

మునుగోడు, చందూరు, మర్రిగూడెం, నారాయణపురం మండలాలు ఎటు చూసినా 20 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. కాబట్టి మొదటి ముసాయిదాలో పేరు రాగానే అందరూ సంతోషపడ్డారు. దసరా రోజు ఓపెనింగ్ చేసి, ఏర్పాట్లు చేసుకుందామని తహశీల్దారు గారు బోర్డు పెట్టారు. అలాగే పోలీస్‌స్టేషన్ వారు కూడా బోర్డు పెట్టారు. ఎందుకో, ఏమయిందో, ఏ అధికారులు మిస్‌గైడ్ చేశారో తెలియదు గాని ఇవ్వాళ 70 రోజులుగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో శాంతియుతంగా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వారు డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి గట్టుపల్లిని మండల కేంద్రంగా చేయడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరుతోపాటు, 30,000 మందికి అనుకూలంగా ఉండే మండలం ఏర్పడుతుంది. దయచేసి ఈ విషయం గురించి సానుకూలంగా సమాధానమివ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి. సంతోష్‌కుమార్ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈరోజు కూడా కొంత మంది ప్రజాప్రతినిధులు కరీంనగర్ జిల్లాకు చెందిన బెజ్జెంకి మండలాన్ని రెండు భాగాలుగా చేయడం జరిగింది. సగ భాగం సిద్ధిపేట, సగ భాగం కరీంనగర్. అయితే కొన్ని గ్రామాల నుండి అంగీకారం తీసుకొని కరీంనగర్‌లో ఉండాలని చెప్పినా గాని వారి మాట వినకుండా గ్రామాలను అందులో కలిపారని దాదాపు రెండు నెలల నుండి వడ్లూరిబేగంపేట ఏరియాలలో ధర్నాలు చేస్తున్నారు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, మండలాల వ్యవస్థ ప్రజామోదం పొందినటువంటి వ్యవస్థ. మన తెలంగాణ రాష్ట్రంలో 459 మండలాలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజలకు పరిపాలన మరింత చేరువ కావాలనే గొప్ప సంకల్పంతో జిల్లాల, మండలాల ఏర్పాటు చేయడం జరిగింది. జి.ఓ.యం.యస్. నెం.361 నుండి 369 వరకు ఉత్తర్వులు జారీ చేసి, కేవలం 88 మండలాలకే నోటిఫికేషన్ ఇచ్చుకున్నాం. కానీ 30 రోజులపాటు లిబరల్‌గా ప్రజల యొక్క ఆలోచనలు గమనించి, ప్రజల సౌకర్యార్థం కోసం, ప్రజల కోరికమేరకు చేయాలనే ఉద్దేశంతో అనేక దరఖాస్తులను పరిశీలన చేసిన తరువాత 125 మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది.

అధ్యక్షా, గట్టుపల్లి విషయం గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. నాకు తెలిసి ఏ ఒక్క మండలం గాని, గ్రామం గాని, జిల్లా గాని పెండింగ్‌లో లేదు. అన్నీ ప్రజల ఆమోదంతోనే ఇవ్వడం జరిగింది. అక్కడా ఏమైనా కొన్ని గ్రామాలు ఈ గట్టుపల్లి మండలాన్ని కలపడానికి వ్యతిరేకించాయా, నాకు తెలియదు. ఏది ఏమైనప్పటికీ, గౌరవ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రకటించిన జిల్లాలు పర్మనెంట్‌గా ఉండిపోతాయి, కానీ మండలాలకు సంబంధించి ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకోండి. పరిశీలించే ప్రయత్నం చేస్తామని కోరుతున్నాం.

అదేవిధంగా ఒక్కొక్క రెవెన్యూ గ్రామం క్రింద మూడు, నాలుగు గ్రామాలను వదిలిపెట్టిన ఆస్కారమున్నది. ఈ మధ్యకాలంలో ఒక్క జిల్లాలో ఒక్కటే రెవెన్యూ గ్రామం ఉండేట్లుగా ప్రస్తావన చేస్తున్నారు. అట్లాంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు. ఒకవేళ ఒక్కటే రెవెన్యూ గ్రామం రెండు మండలాలకు గాని, రెండు జిల్లాలకు గాని పంచబడ్డా, అలాంటి సమస్యలను తప్పకుండా పరిశీలన చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నేను చెప్పినటువంటి గట్టుపల్లి మండలం దాదాపు 30,000 మంది జనాభాతో మండలం చేయడానికి అనువుగా ఉన్నది. కానీ మన రాష్ట్రంలో 15,000, 17,000, 18,000, 20,000 మంది ఉన్న గ్రామాలను కూడా మండలాలుగా చేయడం జరిగింది. నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఈ సమస్యను పరిశీలించమని అంటున్నాను. ఈ నిమిషానికి సమాధానం చెప్పమని నేను కోరడం లేదు. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు మొదటి నోటిఫికేషన్‌లో ఈ మండలం పేరు ఉన్నది. మన రాష్ట్రంలో 88 మండలాలుగా చేయాలనే ఆలోచన వచ్చిన నాడు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టిలో మొదటి మండలంగా ఈ మండలాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. అందుకే నేను చెప్పేది, ఏ కారణం చేతనో, ఎందుకో, ఏ అధికారులు మిస్‌గైడ్ చేశారో.......

మిస్టర్ ఛైర్మన్ : మొదటి ప్రశ్నను మళ్లీ కంటిన్యూ చేస్తున్నారు.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి : (స్థానిక సంస్థలు – నల్గొండ) అధ్యక్షా, సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెప్పినట్లు, మా నల్గొండ జిల్లాలో అసలు అడగని దగ్గర మండలాలు చేశారు. ఒక యువకుడు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గట్టుపల్లి పెద్ద గ్రామం. ఎంతోమంది మండలంగా చేయాలని కోరుతున్నారు. కార్యాలయంలో బోర్డు కూడా పెట్టి తీసివేశారు. అడగని మద్దిరాల, అర్వపల్లి గ్రామాలను మండలాలుగా చేశారు. అన్నింటికంటే ముఖ్యమైనది నల్గొండ జిల్లాలోని గట్టుపల్లి మండలం. వారు ఇంత రిక్వెస్ట్ చేసిన గాని ప్రభుత్వం మాత్రం ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. కాబట్టి తప్పకుండా గట్టుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని నేను కూడా కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, రీఆర్గనైజేషన్ ఆఫ్ మండల్స్‌లో నేను కూడా ఇన్వాల్వ్ అయి ఉన్నాను. కాబట్టి మొదట గట్టుపల్లి గ్రామాన్ని మండలంగా చేయాలనే ప్రతిపాదన ఉండేది. అయితే గౌరవ ముఖ్యమంత్రి గారికి పక్కన ఉన్నటువంటి బిజెపి సర్పంచ్‌తో రెండు, మూడు గ్రామాల వారు కలిసి నారాయణపురం, చౌటుప్పల్‌కి దగ్గరగా ఉన్నాం కాబట్టి గట్టుపల్లిని మండలంగా చేయొద్దని లెటర్ రాయడం జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కొరకు బడ్జెటు కేటాయింపు

ప్రశ్న నెం.1486 (98)

డా. ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ నిమిత్తం ప్రతీనెల పడక ఒక్కింటికి రూ.6,000/–ల మొత్తాన్ని చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆసుపత్రుల డబ్బును వినియోగించేందుకు ఏవేని మార్గదర్శకాలను రూపొందించడమయింది?

(ఇ) ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మా రెడ్డి):– (అ) అవునండీ. నిర్వహణ కోసం ప్రభుత్వం నెలకు పడక ఒక్కింటికి రూ.5,000/–లను మంజూరు చేసే విషయాన్ని చురుకుగా పరిశీలిస్తున్నది.

(ఆ) మార్గదర్శకాలను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

(ఇ) రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం, భద్రత, క్రిమికీటకాల నియంత్రణలు గల "ఏకీకృత సదుపాయ నిర్వహణ సర్వీసులు" అనే పేరుతో కొత్త విధానం పరిశీలనలో ఉంది.

డా. ఆర్. భూపతి రెడ్డి :(స్థానిక సంస్థలు – నిజామాబాద్) అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులలో పేషెంట్ కేర్ బాగా నాణ్యమైనదిగా ఉండాలని క్వాలిటీ మెడిసిన్స్ గానీ, శానిటేషన్ గానీ, బెడ్‌షీట్స్ మార్చడం గానీ, ఈ మెయింటెనెన్స్ కొరకే ఒక్కొక్క బెడ్‌కి రూ.5,000/– నెలకొకసారి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు ఇంత వరకు ఏ ఆసుపత్రులలో ఈ సదుపాయాలు జరగడం లేదు. టీచింగ్ ఆసుపత్రులు మిగతా ఆసుపత్రులలో ఉన్న సూపరింటెండెంట్ల దగ్గర ఒక్కొక్క ఆసుపత్రికి for emergency needs కొరకు రూ.50.00 లక్షలు పెడతామని అన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో పెట్టారు, కొన్ని ఆసుపత్రుల్లో పెట్టలేదు. పెట్టిన వాళ్ల దగ్గర గైడ్‌లైన్స్ లేదు. వారికి డబ్బులు ఇచ్చినా కూడా ఉపయోగించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. కాబట్టి దీనిమీద వీలైనంత తొందరగా చర్య తీసుకొని పేషెంట్ సర్వీసును మెరుగుపరిస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి, కొత్త విధానాల అమలు పరచడానికి సరైన నిధులను కేటాయించడం జరిగింది. పాత శానిటేషన్ పాలసీ ప్రకారం కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. దాంట్లో కేటాయింపులు కూడా తక్కువగా ఉన్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ శానిటేషన్ విధానాన్ని పూర్తిగా మార్పు చేయడం జరిగింది. ఈ పరివర్తనలో పూర్వం శానిటేషన్ అండ్ సెక్యూరిటీ పాలసీలో ఉన్నటువంటి లోపాలను అధ్యయనం చేసి, ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా గతంలో per sft అనే సిస్టమ్ ఉండేది. దానివల్ల కొంత ఇబ్బంది అయ్యేది. ఇప్పుడు పర్ బెడ్‌కు ఛార్జ్ వేస్తున్నాం. పాత పాలసీ ద్వారా పర్ బెడ్‌కు రూ.2,500/– మాత్రమే కేటాయించడం జరిగింది. కొత్త పాలసీ ప్రకారం పర్ బెడ్‌కు రూ.5,000/– ఇస్తున్నాం. ఇది ఈ మధ్యనే ఆర్థిక శాఖలో క్లియరైంది. తొందరలోనే ఈ పాలసీని అమలులోకి తీసుకొచ్చి పూర్తిగా అమలుపరచి అన్ని ఆసుపత్రుల్లో ఈ పరిస్థితిని మెరుగుపరచడం జరుగుతుంది. కొత్తగా దీంట్లో పేషెంట్ కేర్ అనే పద్ధతిని కూడా ప్రవేశపెట్టాం. చాలా ఆసుపత్రులలో అందరి పేషెంట్లకు మంచి సేవలను అందించడం జరుగుతోంది.

## కార్పోరేట్ ఆసుపత్రులలో ఆరోగ్య కార్డుల అంగీకారం

ప్రశ్న నెం.1435 (99)

సర్వశ్రీ ఎన్. రామచంద్ర రావు, కాటేపల్లి జనార్థన్ రెడ్డి, పూల రవీందర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు జారీ చేసిన ఆరోగ్య కార్డులను కార్పోరేటు ఆసుపత్రులు అంగీకరించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, వారికి ఆరోగ్య సేవలను కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మా రెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, ఆరోగ్యమనేది ఈ మధ్య కాలంలో చాలా అవసరమైనటువంటి విషయమైనది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులైన టీచర్లు, ఉద్యోగులు, జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ కార్డులు ఏ ఏ ఆసుపత్రుల్లో పని చేస్తున్నాయి, క్యాష్‌లెస్ కార్డుగా దానిని ట్రీట్ చేస్తున్నారా, లేకపోతే ఏ ఆసుపత్రుల్లో అగ్రిమెంటు అయినాయని దానికి లిస్ట్ ఏమైనా మీరు ఉద్యోగులకు పబ్లిసిటీ చేశారా? ఇటువంటి అన్ని విషయాలు తెలియకపోతే ఈ యొక్క పథకానికి విలువ ఉండదు.

అలాగే ఇంతకుముందు దీపావళి పండుగ రోజు హెల్త్ కార్డులు ఇష్యూ చేశారు. అవి ఎంతవరకు వారికి ఉపయోగపడుతున్నాయి, ఎంత వరకు వాడుతున్నారు, ఎన్ని ప్రైవేటు ఆసుపత్రులు దానిని ఆదరణ చేస్తున్నాయి? దానిగురించి వివరించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఉస్మానియా ఆసుపత్రిలో శానిటేషన్ అండ్ సెక్యూరిటీ గురించి చెప్పారు. మనం ఎన్ని కోట్ల డబ్బులు ఇచ్చినా కూడా శానిటేషన్, సెక్యూరిటీ వారి ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. మీరు ఇంటిగ్రేటెడ్ తీసుకొస్తామని అంటున్నారు. చాలా సంతోషం. చాలా ఆసుపత్రుల్లో ఈ శానిటేషన్, సెక్యూరిటీ వారందరూ కూడా కోర్టుకి వెళ్లి స్టే తీసుకొని రావడం జరిగింది. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే, మన దగ్గర స్టాండింగ్ కౌన్సెల్స్ ఎవరైతే ఉన్నారో, వారికి ఆదేశాలిచ్చి ఆ స్టేని వెకేట్ చేయించాలి. ప్రభుత్వం ఎన్ని మార్పులు తీసుకొచ్చినా కూడా కోర్టులో స్టే ఉంది కాబట్టి వాళ్లు అదే విధంగా చేస్తూ ఉన్నారు. కాబట్టి స్టాండింగ్ కౌన్సెల్స్‌కి స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే మన స్టాండింగ్స్ కౌన్సెల్స్‌కి సంబంధించి సరైన పెర్ఫార్మెన్స్ లేదు. కాబట్టి దయచేసి స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, ఇటీవలే గౌరవ మంత్రి గారు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ప్రారంభించడం జరిగింది. ఆ తరువాత అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఎంఓయు ఇచ్చిన విషయం కూడా ఆరోజు గౌరవ మంత్రిగారు ఆ పేపర్ కూడా చూపించి, పత్రికలకు కూడా ఇచ్చారు. కానీ, కార్పోరేట్ ఆసుపత్రుల యొక్క యాజమాన్యం.... మా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆసుపత్రిలో ట్రీట్‌మెంటు కోసం వెళ్లినప్పుడు వారు వాటిని స్వీకరించడం లేదు.

ఉదాహరణకు లక్ష్మీ నారాయణ అనే ఒక ఉపాధ్యాయుడు సికింద్రాబాద్ సెంచరీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. డబ్బులు కడితే తప్ప, ట్రీట్‌మెంట్ చేయమని అంటున్నారు. దానిమీద గౌరవ మంత్రిగారికి, ఓయస్‌డి గారి దృష్టికి కూడా తీసుకొచ్చాను. దయచేసి అన్ని కార్పోరేట్ ఆసుపత్రులకు ఈ హెల్త్‌స్కీం వర్తించేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మా రెడ్డి: అధ్యక్షా, ఎంప్లాయిస్ హెల్త్‌స్కీం విషయంలో మొత్తం రాష్ట్రంలో ఉన్న 254 ఆసుపత్రులను empanelment చేసుకోవడం జరిగింది. దీంట్లో 14 ఆసుపత్రులు ఎన్‌ఏబిహెచ్ కార్పోరేట్ ఆసుపత్రులు. మిగతా 240 నాన్ ఎన్‌ఏబిహెచ్ ఆసుపత్రుల్లో ఈ స్కీం నడుస్తోంది. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కోరిక మేరకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ చేయాలని అడగడం జరిగింది. దఫదఫాలుగా చర్చలు జరిపి, రేట్ల విషయంలో 2016 డిసెంబర్ 17వ తారీఖు నాడు ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

17వ తారీఖు నుంచి ఇప్పటి వరకు అన్ని ఆసుపత్రుల్లో ఈ హెల్త్ స్కీం ద్వారా ట్రీట్‌మెంట్ చేయడం జరుగుతోంది. సభ్యులు పూల రవీందర్ గారు చెప్పినట్లుగా ఏమైనా ఆసుపత్రుల్లో చిన్న ఇబ్బంది వచ్చినా తప్పకుండా దానిని రెక్టిఫై చేస్తాం. అన్ని ఆసుపత్రుల్లో ఈ స్కీం ద్వారా ట్రీట్‌మెంట్ జరుగుతోంది. ఇప్పటికే ఎన్‌ఏబిహెచ్ ఆసుపత్రుల్లో ఐపి 106 కేసులు అడ్మిట్ కావడం జరిగింది. అలాగే ఇంతకుముందు ఉన్న పాత రీయింబర్స్‌మెంట్ స్కీంను కొన్ని రోజులు పొడిగించడం జరిగింది. అన్ని ఆసుపత్రుల్లో ఈ స్కీం పకడ్బందీగా జరిగిన తరువాత రీయింబర్స్‌మెంట్ స్కీంను తీసేసి దీనిని పర్‌ఫెక్ట్‌గా అమలు పరచడం జరుగుతుంది.

11.20 ఉ. అధ్యక్షా, భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి ఆరోగ్య పథకాలను అమలలోకి తీసుకురావడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, దీని కోసం ఒక యాప్‌ను కూడా తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ యాప్‌లో ఏ ఏ హాస్పటల్స్ ఎక్కడ ఉన్నాయి, ఎక్కడ ఏ వ్యాధులకు చికిత్స చేస్తారు మొదలైన వివరాలు ఉంటాయి.

### ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ

ప్రశ్న నెం.1466(100)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్, ఎం.ఎల్.సి.:-గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ క్రింద ఆరోగ్య కేంద్రాల ద్వారా రాష్ట్రంలో వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఈ క్రింది విషయాల గురించి పిహెచ్‌సిలు, ఇతర ఆరోగ్య కేంద్రాలన్నింటి ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమవుతున్నది.

1. శిశు ఆరోగ్యం, టీకాలు వేసే కార్యక్రమంః
- మిషన్ ఇంద్రధనుష్
- పెంటావాలెంట్ వ్యాక్సినేషన్
- ఇన్‌యాక్టివేటెడ్ పోలియో వాక్సిన్
- నిత్య పరిపాటిగా టీకాలు వేసే కార్యక్రమం

2. మాతృ ఆరోగ్యం & పోషణః
- ప్రసవ పూర్వ సంరక్షణ
- ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఎ)
- సంస్థాగత ప్రసవాలు
- జెఎస్ఎస్‌కె & జెఎస్‌వై

3. ఆర్‌బి ఎస్‌కె — పాఠశాల ఆరోగ్య కార్యక్రమంః
- జాతీయ నులిపురుగుల నివారణ రోజులు
- చేతులు కడగడం, పౌష్టికాహారం

4. ఆర్‌కెఎస్‌కె — రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం (కిశోర బాల, బాలికల ఆరోగ్యం)

5. ఇతర ఎన్‌హెచ్‌ఎం ప్రమేయం

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, అన్ని ఆరోగ్య కార్యక్రమాల గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మహిళల ప్రసవానికి సంబంధించిన సమాచారం సరిగ్గా లేక చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను గ్రామ గ్రామాల ప్రజలకు తెలిసేటట్లుగా చేయాలని, అలా చేయడం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడికి అడ్డుకట్ట వేసినట్లుగా అవుతుంది. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవానికి దాదాపు లక్ష రూపాయల దాకా ఫీజు తీసుకుంటున్నారు. అదే విధంగా క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన అవగాహన చాలా మందికి లేదు. వీటి గురించి కూడా తగు చర్యలు తీసుకోవాలి. ప్రైమరీ, జెడ్‌పి పాఠశాలల్లో పిల్లలకు చేతులు శుభ్రం చేసుకొనే వాటికి సంబంధించి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, వారికి పరీక్షలు చేసి రాబోయే వ్యాధులను ముందుగా తెలుసుకొని, వ్యాధులు రాకుండా చికిత్సలు అందించాలని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ప్రజలకు వచ్చే వ్యాధులలో చాలా వరకు అవగాహనా రాహిత్యం వలన వస్తున్నాయి. కళా బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. మొదటి స్టేజ్ లోనే వ్యాధులను కనుగొంటే చికిత్స ద్వారా నయం చేయడం జరుగుతుంది. కాబట్టి క్యాన్సర్ డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నాము. గతంలో హైదరాబాదులోని MNG ఆసుపత్రిలోనే ఉండేది. కానీ నేడు ఆ సేవలను విస్తరించి అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసాము. దీని ద్వారా ఆయా జిల్లాలలోని ప్రజలు అక్కడే పరీక్షలు చేయించుకోవచ్చు. గంగాధర్ గౌడ్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రసవాలు గవర్నమెంట్ ఆసుపత్రులలో జరిగేటట్లుగా అన్ని డెలివరీ ఆసుపత్రులను అభివృద్ధి చేసాము. మనం చేపట్టిన కార్యక్రమాల కారణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో 40 శాతం ప్రసవాలు పెరిగాయి. దీనికి సంబంధించి ఒక టీమ్‌ను కూడా ఏర్పాటు చేసాము. వీరు తమిళనాడు మొదలగు రాష్ట్రాలకు వెళ్లి డెలివరీలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలను తెలుసుకొని, వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వడం జరుగుతుంది. వాటిని మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ తెలంగాణలో ఒక మంచి కళాశాల. 1969లో తెలంగాణ

ఉద్యమం జరిగినప్పుడు అక్కడ కాల్పులు జరిగాయి. ఆ సందర్భంలో అక్కడ ఒక విద్యార్థి కూడా చనిపోయాడు. అలాంటి ప్రిస్టీజియస్ కళాశాలకు అప్పుడు కలెక్టర్‌గా ఉన్న శ్రీ సి.ఎస్. రామన్ గారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా అయ్యారు, ఆయన ఆధ్వర్యంలో సదరు కళాశాలకు 262ఎకరాలు సేకరించడం జరిగింది.

దాని తరువాత మేనేజ్‌మెంట్ వర్సెస్ ప్రభుత్వానికి నడిచింది. దాని తరువాత సుప్రీంకోర్టు హైకోర్టుకు డైరెక్షన్ ఇచ్చింది. ఆ కమిటీ కూడా విత్‌డ్రా చేసుకున్నది. గవర్నమెంట్‌కి రిజిస్టర్ చేసుకోమని చెప్పిన తరువాత కూడా, కమిటీ విత్‌డ్రా మరియు రిసిగ్నేషన్ లెటర్స్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటివరకు చేయడం లేదు.

అక్కడ విద్యార్థులు కంటిన్యూగా ధర్నాలు చేస్తున్నారు. ఈయొక్క ల్యాండ్‌ని ప్రభుత్వం తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ ఆధీనంలో పెట్టుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు 6-7-2015న హరిత హారం కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లినప్పుడు కూడా వారిని విద్యార్థులు కలిసిన సందర్భంలో రెండు నెలల లోపు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలిస్తామని తెలియజేయడం జరిగింది. కానీ, సాంకేతిక కారణాల వల్ల మరి ఏమిటో గానీ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ కాలేదు.

అలాగే గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారిని కూడా 14-03-2016న విద్యార్థులు కలిసిన సందర్భంలో రెండు మాసాల్లో ఈ సమస్యను సాల్వ్ చేస్తామని తెలియజేయడం జరిగింది. నేను కూడా ఈ విషయంపై గౌరవ ఉప ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. ఈ స్థలంలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఏకైక డెయిరీ టెక్నాలజీ కళాశాల ఈ ఆవరణలోనే ఉంది. ఇదే ఆవరణలో మైనారిటీ, ఇంజనీరింగ్ కళాశాలలు కూడా ఉన్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఉప ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే ఈ భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః గౌరవ ఎల్‌ఓపిగారు చెప్పినది నోట్ చేసుకున్నాము. దీనిని ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేస్తున్నాను.

(B) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు సుమారు 4,50,000 మంది ఉన్నారు. జూన్14, 2014 నుండి ఫిబ్రవరి PRCని ప్రకటించారు. మార్చిలో అనౌన్స్ చేశారు కాబట్టి మార్చిలో ఆర్థిక లాభం పొందాము. మిగిలిన 9 నెలల బకాయిలను చెల్లించాలని కోరుతున్నాను.

ఇది ప్రకటించి చాలా రోజులు అయినది. ఉద్యోగస్తులు నిరాశ చెందుతున్నారు. కాబట్టి ఆ 9 నెలల PRC బకాయిలను చెల్లించే ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆర్థికశాఖ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః మా ఆర్థిక శాఖ, మా ముఖ్యమంత్రిగారు అని గౌరవ సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డిగారు అంటున్నారు. వారు మమ్మల్ని వేరు చేసి మాట్లాడుతున్నారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః మా అంటే మా హౌజ్ అని అర్థం. కాబట్టి హౌజ్ తరఫున మాట్లాడుతున్నాను. వారు వేరు అనుకుంటున్నారు అలా అనుకోవద్దు.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః అధ్యక్షా, వారు చెప్పినది నోట్ చేసుకున్నాను. దీనిని ఆర్థికశాఖ మంత్రిగారికి అందజేస్తాను.

(C) శ్రీ కర్నె ప్రభాకర్ః అధ్యక్షా, మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపడం కోసం చర్లగూడెం రిజర్వాయర్‌ను నిర్మాణం చేయాలని ముఖ్యమంత్రిగారు తెలిపారు. దానికి 1,50,000 ఎకరాలకు సంబంధించిన ఎడమ, కుడి రెండు కాలువలు ఉన్నాయి. ఎడమ కాలువను 1,30,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఉద్దేశంతో నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది.

ఈ కాలువల నిర్మాణం అలైన్‌మెంట్ విషయంలో మొదట సంస్థాన్ నారాయణ్‌పురంలో 1200 ఎకరాలకు సరిపోయేటువంటి కాలువ నిర్మాణం చేస్తామని ఒక ప్రతిపాదన చేపట్టడం జరిగింది. ఈ మధ్య కాలంలో కాలువ అలైన్‌మెంట్ విషయంలో మార్పు జరిగిందనేటువంటి గందరగోళం ఏర్పడింది. ఒకవేళ కాలువ అలైన్‌మెంట్ మారి నీళ్లు కింద నుండి పోయినట్లైతే ఫ్లోరోసిస్ గురించి ఏ ఇబ్బందులు పడుతున్నామో ఆ ఉద్దేశం నెరవేరక, మా మండలంలోని ఒక ఎకరానికి కూడా నీళ్లు వచ్చే అవకాశం లేదు.

ఇంతకు ముందు ప్రతిపాదన చేసినది 1200 ఎకరాలకు సరిపోయే కాలువ, అది సరిపోదని 18వ మైలు దగ్గర ఒక లిఫ్ట్ పెట్టినట్లైతే 70 మీటర్ల దూరం లిఫ్ట్ చేస్తే దానికి కేవలం 2 మెగావాట్ల కరెంట్ మాత్రమే సరిపోతుంది. 70 మీటర్ల దూరం లిఫ్ట్ చేస్తే మొల్క చెరువు దగ్గర నీళ్లు పడతాయి. అక్కడ నుండి మేళ్ల చెరువు, కొత్త చెరువు, జానకమ్మ చెరువు, మహ్మదాబాద్ వంటి గొలుసుకట్టు చెరువులకు నీళ్లు వెళ్లే అవకాశం ఉంది.

ఒకే ఒక లిఫ్ట్ ద్వారా మా మండలంలోని దాదాపు 4 వేల నుండి 5 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తే ఆ ప్రాంతం సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి తగిన చర్య తీసుకోవాలని తమరి ద్వారా సంబంధిత అధికారులను, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. నీటిపారుదల మంత్రిగారికి దీనిని పంపిస్తామని తెలియజేస్తున్నాను.

### 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్: మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు ప్రతి మండలానికి ప్రభుత్వం రూ.1.00 కోటి చొప్పున రుణం చెల్లించక పోవడం, బకాయిలు తిరిగి చెల్లించక పోవడం పై తక్షణమే చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది. టీ విరామం కొరకు సభను 15 నిమిషాలు వాయిదా వేయడమైనది.

(టీ విరామం కొరకు సభ ఉదయం 11.40 గంటలకు వాయిదా వేయడం జరిగింది.)

12.00 మ. (టీ విరామానంతరం సభ మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

### 3. ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been to the Members in the dining hall of the Jubilee Hall. All the Members are requested to participate in the working lunch. Press is also invited for the lunch.

### III. లఘు చర్చ :

## రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడక గదుల ఇళ్లతోపాటు, బలహీన వర్గాల గృహ నిర్మాణం గురించి స్వల్ప వ్యవధి చర్చ (కొనసాగింపు)

నిన్న ప్రారంభమైన రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం గురించిన స్వల్ప వ్యవధిని చర్చను కొనసాగించవలసిందిగా శ్రీ ఎన్. రామచంద్రరావుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, ఈ లఘు చర్చలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం గురించి ప్రకటన చేసిన తరువాత పేద ప్రజలందరిలో ఒక ఆశ రేకెత్తింది. అందరూ సంతోషపడ్డారు. మా చిన్నతనంలో నేను మా నాన్నగారి ఉద్యోగరీత్యా గవర్నమెంట్ క్వార్టర్స్‌లో ఉండేవాళ్లము. అది రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. ఆయన రిటైరయిన తరువాత మేము అది ఖాళీ చేసి, వేరే ఇంటికి మారడం జరిగింది. ఎన్నో సంవత్సరాల పాటు మేము క్వార్టర్స్‌లో ఉండడం వలన అది మా స్వంత ఇల్లే అనే అనుభూతి కలిగింది. స్వంత ఇల్లు అనేది ఒక భద్రతతో ముడిపడిన అంశంగా ఇక్కడ మనం గుర్తించాలి. ముఖ్యమంత్రిగారి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం గురించిన ప్రకటన వెలువడిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ మనకు స్వంత ఇల్లు ఏర్పడబోతుంది అనే ఒక ఆశ చిగురించింది.

కొంతకాలం క్రితం ముఖ్యమంత్రిగారు మల్కాజిగిరి ప్రాంతంలో ఉన్న అయ్యన్‌నగర్ అనే ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. అదొక స్లమ్ ఏరియా. రాళ్లు, గుట్టలతో నిండిఉంటుంది. అటువంటి ప్రాంతాన్ని అభివృద్ధిచేసి, పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఆ రోజున ప్రకటించడం జరిగింది. ఆ సమావేశానికి విచ్చేసిన ప్రజలు సంతోషంతో కరతాళ ధ్వనులు చేశారు. ఆ మరుసటి రోజునే జిహెచ్ఎంసి డిప్యూటి కమీషనర్ ఆ ప్రాంతానికి పర్యటనకు వచ్చినప్పుడు వేలాదిమంది ప్రజలు ఇళ్ల కొరకు దరఖాస్తులను సమర్పించుకోవడం జరిగింది.

మన హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి పరిధిలో దాదాపు 47 చోట్ల డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. బోయిగుడా ప్రాంతంలో పాత ఇళ్లను కూలగొట్టి, కొత్త ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కాని ఆ ఆశ నిరాశగా మిగిలిపోయిన విషయం మనకు తెలిసిందే. రెండు లక్షల డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని ఇప్పటివరకు కేవలం 1,200 ఇళ్లను మాత్రమే నిర్మించారు. అలాగే ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు ఎస్.ఆర్.నగర్, దీనదయాళ్ నగర్, అంబేద్కర్ నగర్ వంటి ప్రాంతాలను వారు తిరిగి చూశారు. వాటిని స్లమ్ ఫ్రీ కాలనీలుగా తయారుచేస్తామని చెప్పారు. పాత ఇళ్లను కూలగొట్టారు. ఎంతోమంది పేదప్రజలు అద్దెలు కట్టలేక, చాలా ఇబ్బందులు పడుతున్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కొరకు తమ స్థలాన్ని కూడా ప్రభుత్వానికి స్వాధీనం చేసి, వారు ఎంతో ఆశతో ఇళ్ల నిర్మాణం కొరకు ఎదురుచూస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రిగారు మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం గురించి ప్రకటన చేయడంతోపాటు, స్లమ్ ఫ్రీ ఏరియాగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణం చేసేటప్పుడు అక్కడ శానిటేషన్, రోడ్ల సౌకర్యం వంటి అంశాలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. వాటితోపాటు సీవరేజ్, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు వంటి సౌకర్యాలను కల్పించవలసి ఉంటుంది.

ప్రభుత్వం యొక్క ఆలోచన మంచిదే. ఈ పథకం గొప్పదే. కాని వారు ఏ రీతిలో ముందుకు పోదలచుకున్నారు, ప్రజలకు చేసిన వాగ్దానం ఏ విధంగా నెరవేర్చబోతున్నారు అనేది ఆలోచించవలసిన విషయం. ఆచరణలో అందుకు తగిన ప్రయత్నం జరగడం లేదని మా అభిప్రాయం. గత ఎన్.డి.ఎ. ప్రభుత్వ హయాంలో "వాంబే" అనే పథకం ప్రవేశపెట్టారు. మల్కాజిగిరి ప్రాంతంలో మొదలుపెట్టిన ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. లబ్ధిదారుల్లో ఎన్నో ఆశలు రేకెత్తించారు. వారు ప్రస్తుతం షెడ్లు వేసుకుని నివసిస్తున్నారు. ప్రజాధనంతో కట్టిన ఇళ్లు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. అదే విధంగా జవహర్ నగర్, బాలాజీనగర్, బండ్లగూడాలో అనేక ఇళ్లను నిర్మించారు. ఇరవై అంతస్తుల వరకు వెళ్లారు. ఆ ఇళ్లన్నీ ఈ రోజు ఖాళీగా పడిఉన్నాయి. వాటిల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఆ ఇళ్లని నిరుపయోగంగా ఉంచే బదులు వాటిని ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించవచ్చు. ప్రజలకు అమ్మవచ్చును. ఇళ్ల నిర్మాణం విషయంలో ఒక్క మల్కాజిగిరి ప్రాంతమే కాదు, అల్వాల్‌లో జరిగిన శంకుస్థాపనకు నేను వెళ్లాను. గౌరవ ఆర్థిక మంత్రిగారి చేతులమీదగా ఆ కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమం జరిగి ఏడాదిన్నర అయింది. ఇంతవరకు అక్కడ ఎటువంటి ఇళ్ల నిర్మాణం జరగలేదు. గతంలో యుసిడి అనే ఒక కార్యక్రమం ఉంది. అంటే అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్. దీనికి కామన్ వెల్త్ ఫండింగ్ ఉంది. దాని ద్వారా మురికివాడలను అభివృద్ధి చేసే కార్యక్రమం జరిగింది. ఈ ప్రభుత్వం చేపట్టిన రూరల్ మరియు అర్బన్ హౌసింగ్ కార్యక్రమాలను ఏ విధంగా పూర్తిచేయబోతున్నదో స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో, పక్కన ఉన్న నర్సన్నపేట ఈ రెండు ప్రాంతాలలో మరియు బోయిగూడాలో నిర్మించిన ఇళ్లను ఈ రోజు షోకేసులో చూపెట్టి, ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నది. వారి ఆశలను నిజం చేయడానికి ప్రభుత్వానికి ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉంది. ఆ లోపు ఎన్ని ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తారనే ఒక అనుమానం మిగిలి ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా "ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన" అనే పథకంతో ముందుకు వచ్చింది. స్లమ్ ఫ్రీ డెవలప్‌మెంట్, సబ్సిడీలను ఇచ్చి, వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తూ ఎన్నో గృహ నిర్మాణ పథకాలు అమలులోకి వచ్చాయి. అలాగే subsidy for beneficiaries for individual house construction కొరకు లక్షన్నర రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది. Affordable house in partnership with private sector and public sectorలో ఏవైతే ఫైనాన్షియల్ ఏజెన్సీస్ ఉన్నాయో అవన్నీ కూడా economically weaker sectionకు ఇంటికి లక్షన్నర రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతున్నది.

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద 90,000 ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి హడ్కో సంస్థ రూ.17,000 కోట్లను మంజూరు చేయడం జరిగిందని నిన్ననే మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇటు కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని, అటు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా త్వరితగతిన పేద ప్రజలకు ఇళ్లను నిర్మించి ఇవ్వవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. పథకం కేంద్ర ప్రభుత్వానిదే అయినా, దానిని అమలుపరచవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. నిధులకు లోటు లేదని ముఖ్యమంత్రిగారు చెబుతుంటారు. ఈ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత చాలా ముఖ్యమైనది. వరంగల్‌లో జరుగుతున్న నిర్మాణాలలో కొన్నింటిని రోడ్డు లెవెల్‌కి క్రింద కట్టినట్లు చెబుతున్నారు. నాణ్యత లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఎన్నో అవకతవకలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. సిబి సిఐడి ఎంక్వైరీ జరుగుతున్నది. దానిని వేగవంతం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ప్రజాధనంతో ఆడుతున్న నాటకం. కోట్లాది రూపాయల ప్రజల డబ్బును కొల్లగొట్టిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టవలసిన అవసరం ఉంది. వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. నాణ్యత విషయంలో ఎటువంటి పరిస్థితుల్లో కూడా రాజీపడకూడదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన మూడువేల రూపాయల ఇంటి రుణం మాఫీ చేసే విషయాన్ని మేము స్వాగతిస్తున్నాము. అదే వేగంతో ఇళ్ల నిర్మాణ పనులు జరగాలి. ఎంతోమంది నిరుపేదలు మాకు ఇళ్లు ఎప్పుడు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కాబట్టి ఆ ఆశ మేరకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి ఆకుల లలిత : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, నాకు ఈ అంశంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మేము అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి ఒక కమిటీ వేయడం జరిగింది. పార్టీలకు అతీతంగా, ఎవరికైతే ఇళ్లు లేవో వారికి ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో ఈ విధంగా చేసి, ప్రజలందరికీ ఇళ్లను నిర్మించి ఇచ్చాము. కాని ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిన కాంట్రాక్టర్లకు ఇంకా డబ్బులు అందలేదు. ఆర్‌డివో మరియు తహసీల్దార్‌లు కలిసి ఇళ్లను జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది. మా నిజామాబాద్ జిల్లాలో 16,000 ఇళ్లకుగాను దాదాపు రూ.100 కోట్లు ఇంకా చెల్లింపు జరగవలసి ఉంది. మన గౌరవ

ముఖ్యమంత్రిగారు ఎన్నికల మానిఫెస్టోలో డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రతిపాదించడం జరిగింది. కాంగ్రెస్ వాళ్లు చాలా చిన్న గదులతో ఇళ్లను కట్టారు. మేము పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తామన్నారు. చాలా సంతోషం. మేము దీనిని స్వాగతిస్తున్నాము. కాని ఇంతవరకు వీటిని ఎక్కడ నిర్మించారు? ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో, కెటిఆర్‌గారి జిల్లాలో మరియు హరీష్‌రావుగారి జిల్లాలో. వీటిని అన్ని జిల్లాలలో నిర్మిస్తే బాగుంటుంది. ఈ సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారు?

అలాగే హౌసింగ్ కార్పొరేషన్‌ను మూసివేయడం జరిగింది. అక్కడ పనిచేసే ఉద్యోగులు చాలా కష్టపడుతున్నారు. వారి సమస్యను త్వరలో పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. ఈ డబుల్‌బెడ్ రూం ఇళ్ల మంజూరులో మా ఎమ్మెల్సీలకు కూడా కోటా ఇస్తే బాగుంటుంది. లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో మాకు కూడా భాగస్వామ్యం కల్పించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : (స్థానిక సంస్థలు – కరీంనగర్) అధ్యక్షా, ఈ లఘు చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మనం ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. ప్రజలు ఎంతో ఇష్టపడి టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఈ రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అన్ని రంగాలలోనూ పరిస్థితి చిద్రంగా ఉంది. సామాజిక విధ్వంసం జరిగింది. ప్రజలు పార్టీలకు ఓట్లు వేసి, అధికారాన్ని అప్పజెప్పడం జరుగుతుంది. అదే విధంగా పన్నులు చెల్లించి, తమ ఆదాయాన్ని కూడా ప్రభుత్వానికి అప్పజెప్పడం జరుగుతుంది. ఈ విధంగా అప్పగించబడిన అధికారాన్ని, ఆదాయాన్ని ప్రజల అవసరాలకు, సంక్షేమం కొరకు ప్రభుత్వాలు వినియోగించాలి. ప్రజల తక్షణ అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడానికి ఆ ఆదాయాన్ని ఉపయోగించాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకుని, వాటి గురించి ఆలోచన చేయవలసి ఉంటుంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ రకంగా ఆలోచిస్తూ, ప్రాధాన్యతా రంగాలుగా మొదట సంక్షేమ రంగం, తరువాత వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం ఇలా ఈ మూడు రంగాలపై ప్రత్యేక దృష్టిని పెట్టి, ఆ రంగాలను అభివృద్ధి పరుస్తూ, ఈ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు.

అందులో భాగంగా సంక్షేమ రంగంలో వివిధ వర్గాల వారికి పింఛన్లను మంజూరు చేయడం, మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటిని అందించడం, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి పూనుకోవడం జరిగింది. ఎవరూ కోరకపోయినా వారు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎవరూ కోరకపోయినా 125 గజాలతో, 560 చదరపు అడుగులతో రెండు బెడ్ రూంలు, ఒక బాత్ రూం, ఒక హాలు, ఒక కిచెను చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఇంటిని నిర్మించాలని ఎవరూ కోరలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలో ఇల్లంటే ఏ విధంగా ఉండాలి, ఆ ఇంటి యొక్క పవిత్రత, దాని ప్రాధాన్యత ఏమిటి అనే విషయాలను గుర్తించినటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు ఇల్లంటే ఈ నాగరిక సమాజంలో కేవలం వసతి మాత్రమే కాదు, అది వ్యక్తి యొక్క ఆత్మగౌరవానికి ప్రతీక.

**12.20 ម.**

అది వ్యక్తి యొక్క ఆత్మ గౌరవానికి ప్రతీక. అది భవిష్యత్ తరాలకు భరోసా. అది వ్యక్తి యొక్క సామాజిక హోదాను పెంపొందించే ఒక అంశమని భావించి, ఆ ఇళ్లను ఈరకంగా నిర్మాణం చేయాలని వారు ఆలోచన చేసి ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఇల్లంటే – ఇల్లన్నది ఆకలి తీర్చే భోజనశాల కాదు, సుఖాలిచ్చే వసతి కాదు. ఇల్లంటే అది ధర్మాన్ని నేర్పించే పాఠశాల, సంసార యజ్ఞాన్ని నిర్వహించే పర్ణశాల. అటువంటి భావన ముఖ్యమంత్రిగారికి ఉంది గనుక ఈ పద్ధతిలో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని వారు ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది. దేశ సంక్షేమ రంగంలో ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం అన్నది ఒక గొప్ప విప్లవాత్మకమైన నిర్ణయం. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పథం ముఖ్యమంత్రిగారి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పథకం. ఇంతటి గొప్ప తాత్విక చింతనతో కట్టే ఈ ఇళ్లను తొందరపడి, గందరగోళపడి, ఏదో అడ్డదిడ్డంగా నిర్మిస్తే మన ఉద్దేశం నెరవేరినట్లు కాదనే భావన వెనక ముఖ్యమంత్రి గారి మరో తాత్విక చింతన కూడా ఉంది. ចీమలు వాటి నివాసం కోసం పుట్టలు పెట్టుకుంటాయి, పక్షులు తమ నివాసం కోసం గూళ్లు కట్టుకుంటాయి, పాములు వాటి నివాసం కోసం చీమలు పెట్టిన పుట్టల్లో దూరుతాయి. ఈ రకంగా సృష్టిలో ఉన్న సకల చరాచర జీవకోటి వాటి వాటి అవసరాల కోసం ఏదో రకంగా నివాసాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి, అవి సాధించుకుంటున్నాయి. కానీ రాతి యుగం నుంచి మానవుడు రాత యుగంలోకి ప్రవేశించిన సమయంలో, శాస్త్ర, సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందిన నాగరిక పరిస్థితుల్లో కూడా ఇప్పటికీ లక్షలాది మంది పేద ప్రజలు ఇళ్లు లేకుండా ఉండడం అన్నది అత్యంత దారుణమైన విషయం, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకి, నాగరిక సమాజానికి సిగ్గుచేటనే ఉద్దేశంతో అందమైన పూలతోట లాంటి ఇళ్ల జీవితం మీద మరింత మమకారాన్ని పెంపొందిస్తుందనే తాత్విక చింతనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎవ్వరూ అడగకున్నా 128 గజాలలో, 560 చదరపు

అడుగుల విస్తీర్ణంలో వాళ్లు సుఖ, సంతోషాలతో ఉండాలని, వాళ్లు సంతృప్తిగా జీవనాన్ని గడపాలని, ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టాలని నిర్ణయించుకొని ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుంటే ... ఒకవైపు అభినందిస్తూనే మరొకవైపు ఇంకా పూర్తి కాలేదని తొందర పెట్టడం సబబు కాదు. ఎందుకటే ఈ ప్రాధాన్యతా అంశాలను గుర్తించి వాటిని పరిష్కరించినప్పటికీ అనేక రకాల ఆర్థిక సమస్యలు ఏర్పడతాయి. ఈరోజు 2.60లక్షల ఇళ్లను ఎవ్వరు వద్దన్నా, ఎవ్వరు అడ్డుకున్నా నిర్మించి తీరాలన్నది ముఖ్యమంత్రిగారి లక్ష్యం.

ఈరోజు సభలో వక్తలు ప్రస్తావించిన దానిపై నేను వాదోపవాదాలకు పోవడం లేదు. ఇది తొందరపడే అంశం కాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. బలహీన వర్గాల గృహ నిర్మాణ లబ్ధిదారులు చెల్లించవలసిన రూ.3920 కోట్ల రుణాలను రద్దు చేసినట్లు నిన్న ముఖ్యమంత్రిగారు శాసనసభలో ప్రకటించడం జరిగింది. మన ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇస్తామనే చెప్పింది కానీ దానికి గడువు పెట్టలేదు.ఆ సంకల్పం ఉన్నదా లేదా, ఆ కార్యక్రమం కొనసాగుతున్నదా లేదా, దీంట్లో చిత్తశుద్ధి ఉందా లేదా అన్నది గమనించి, దానికి వేచి ఉండాలే తప్ప కానే కాదని చెప్పి మాట్లాడితే వెనక్కి పోయేది లేదు.

గత రాష్ట్ర ప్రభుత్వాలు కట్టించి ఇచ్చిన ఇళ్లను చూశాం. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద కట్టించిన ఇళ్లను చూశాం. ఎలాంటి ఇళ్లు అవి? అవి ఇండ్లేనా? పిట్ట గూళ్లలా ఉన్నాయి, పాత సందుల డబ్బాల్లాగా ఉన్నాయి. కాళ్లు జరపరాదు, చేతులు జరపరాదు. అది కూడా 72శాతం లబ్ధిదారులు పెట్టుకుంటే, 28శాతం మాత్రమే సబ్సిడీ ఇచ్చి, ఆ సబ్సిడీకి కూడా అనేక రకాల తిరకాసులు, ఇబ్బందులు పెట్టి ఇచ్చి, వాళ్లను అప్పుల పాలు చేసి ఇచ్చిన ఘన చరిత్ర అది. ఆ ఇళ్లల్లో ఉండడానికి ఆనాడు ప్రజలు ఆత్మాభిమానం చంపుకొని, అవమానంతో క్రుంగిపోయారు తప్పితే అలాంటి ఇళ్లల్లో ఉండడానికి సిద్ధంగా లేకుండిరి. ఇళ్లు కట్టి ఇస్తే అది వాళ్ల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉండాలి. కానీ వాళ్ల ఆత్మ గౌరవం పెంపొందించక పోగా వాళ్లను ఆత్మ న్యూనతా భావంలోకి నెట్టే విధంగా ఉన్న ఇళ్లను కట్టించి ఇచ్చి, మేము కూడా లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చాం, ఇక కట్టించనవసరం లేదని చెప్పి మళ్లీ ఇప్పుడు 2.60 లక్షల ఇళ్లు ఎప్పుడు కట్టిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారని మాట్లాడడం సబబు కాదు. ఇంతవరకు మొత్తం ఇళ్లు కట్టించామని లెక్కలు చెప్పారు, మళ్లీ ఇప్పుడేమో మిగిలి ఉన్నాయి అవి ఎప్పుడు కట్టిస్తారని అడగడంలో ఎంతమాత్రం ఔచిత్యం ఉందో ఈ సభ ద్వారా గమనించాలని కోరుతున్నాను.

ఐడిహెచ్ కాలనీలో 377 ఇళ్లను నిర్మాణం చేసి స్వయంగా ముఖ్యమంత్రి గారే వాటికి ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసి వాళ్ల కళ్లల్లో ఆనందం నింపారు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇప్పటి వరకు ఈ విధంగా సహపంక్తి భోజనాలు చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? గతంలో కేటాయించిన ఇళ్లు ఏవిధంగా కేటాయించారు? ఏదో మెహర్బానీ చేస్తున్నట్లుగా, వాళ్లకి ఏదో లాభం చేస్తున్నటువంటి పద్ధతిలో కేటాయించారు. ఇళ్లు అన్నది వాళ్ల కనీస ప్రాథమిక హక్కు, వాళ్ల ఆత్మ గౌరవానికి చిహ్నం, ఆవిధంగా కట్టించి ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదనే భావనతో గౌరవ ముఖ్యమంత్రిగారు కట్టించారే తప్ప ఏదో మొక్కుబడిగా కేటాయించాలనే పద్ధతిలో, ఆ భావనతో చేయలేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏపని చేసినా, ఏ కార్యక్రమం తలపెట్టినా, పూర్తి స్థాయిలో ఆ పథకాన్ని పరిశీలించి, పరిశోధించి, దాంట్లో ఉన్న ఇబ్బందులు గ్రహించి, నిపుణలతో చర్చించి పూర్తిగా అంకితమై నిర్ణయాలు తీసుకుంటారే తప్ప తొందరపడి నిర్ణయాలు తీసుకోరు. ఆ రకంగా తీసుకున్నటువంటి నిర్ణయమే ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పథకం. అంతే కాదు, ముఖ్యమంత్రిగారు ఏ కార్యక్రమం చేపట్టినా, అమలు చేసినా, ఆ కార్యక్రమం యొక్క ఫలితం తానే అనుభవిస్తున్నట్లుగా ఆనందం పొందుతారు. పేద ప్రజలకు ఇళ్లు కేటాయించిన నాడు తానే ఆ ఇళ్లను పొందిన విధంగా ఆకార్యక్రమం చేశారు. అంటే అంతటి ఇన్వాల్వ్‌మెంటు, అంతటి నిజాయితీ, అంతటి చిత్తశుద్ధి ముఖ్యమంత్రిగారిలో ఉన్నది. ఏ పార్టీ అడగలేదు, కోరలేదు, కానీ ఈ పద్ధతుల్లో కేటాయించి తీరుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ టెర్మ్‌కి సంబంధించి ఇంకా రెండున్నర సంవత్సరాలు మిగిలి ఉంది. ఈ టెర్మ్ తర్వాత వచ్చే ఐదు సంవత్సరాలు కూడా టిఆర్‌యస్ పార్టీయే అధికారంలో ఉండబోతోంది. ఈ రెండున్నర సంవత్సరాల లోపు తప్పకుండా వీలైనంత అధిక సంఖ్యలో ఇళ్లు కట్టించి తీరుతాం. తప్పకుండా పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచేలా, వాళ్లందరూ కూడా ఈ ఇళ్లల్లో సుఖ సంతోషాలతో జీవించే విధంగా నిర్మాణం చేపడతామని తెలియజేస్తూ, ఈ చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను. జై తెలంగాణ !

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, నాకు ఇటువంటి ముఖ్యమైన అంశం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కూడు, గుడ్డ, నీడ ఈ మూడు ... అది ఎవరైనా కావచ్చు, పేదవాడైనా, ధనికుడైనా ప్రతి మనిషి

జీవనానికి ముఖ్యం. ఎవరూ కూడా మాకు రెండు పడక గదుల ఇల్లు కావాలని అడగలేదని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన మాటలను ఒకసారి గుర్తు చేసుకుంటే, వారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి, ప్రజలు వారికి రెండు పడక గదుల ఇల్లు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. మీరు ఎక్కడ సభ పెట్టినా కూడా అందులో రెండు పడక గదుల ఇల్లు గురించి మాట్లాడుతూ, మీ అల్లుడు-బిడ్డ వస్తే ఎక్కడ పడుకుంటారు? గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మీకు ఎలా సరిపోతాయి? మేము ప్రభుత్వంలోకి వస్తే రెండు పడక గదుల ఇళ్లు కట్టిస్తామని పదే పదే చెప్పారు. మరి ఈ విధంగా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి పోయి, కేవలం ఓట్ల కోసం ఆనాడు అంత పెద్ద ఎత్తున హామీ ఇచ్చి, తెలంగాణలో ఇల్లు లేని పేద ప్రజానీకాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మీరేమో పెద్ద పెద్ద ప్రభుత్వ బంగ్లాలో నివసిస్తున్నారు, పేద ప్రజానీకం మాత్రం చలిలో, ఎండలో, వానలో తడుచుకుంటూ జీవితం గడుపుతున్నారు. మీరు ప్రజలకు అంత పెద్ద హామీ ఇచ్చేటప్పుడు ఆలోచించలేదా? ఎన్ని లక్షల కోట్లు కావాలి? ఎన్ని లక్షల మంది నిరుపేదలు ఉన్నారు? గత డెబ్బై సంవత్సరాలలో ఎవరైనా పరిపాలించినా కూడా, ఇప్పుడు ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియకుండానే మీరు హామీ ఇచ్చారా? అని నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా.

మీరు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతుంటే, ఎంతమంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అడుగుతున్నాను. మరి ఈవిధంగా ఆచరణకు, అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి, ప్రజల్ని మభ్య పెట్టి అధికారంలోకి వచ్చి వాళ్లని మోసం చేస్తున్నారు. వాళ్లు అమాయకులు, చదువురాని వాళ్లు, పేదరికంలో ఉన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఇందిరమ్మ ఇల్లు పేరిట ఒక గది ఇచ్చినా, అందులో తలదాచుకుని ఆనందంగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. అసంపూర్తిగా ఉన్న దాదాపు రెండు లక్షల ఇళ్లకు నిధులు మంజూరు చేస్తే, వాటిని పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు అంటున్నా, వాటికి నిధులు మంజూరు చేయడం లేదు. లక్షల కోట్ల రూపాయలు ఈ రోజు ప్రాజెక్టుల పేరు మీద, మిషన్ భగీరథ అని, జలయజ్ఞం అని సీమాంధ్ర పెట్టుబడి దారులకు వేలకోట్లు, లక్షలకోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇస్తోంది ఈ ప్రభుత్వం. ఈ తెలంగాణ సాధించింది ఎవరి కోసం అధ్యక్షా, ఈ రోజు కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరు తెలంగాణ వస్తే మా జీవితాలు బాగుపడతాయి, మా బ్రతుకులు బాగుపడతాయని ఎదురుచూస్తున్నారు. అటువంటి తరుణంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తుంటే, ప్రజలకు మీరేమి చేశారని వారిని మీ ద్వారా అడుగుతున్నాను. మేము అధికారం కోల్పోయామని నేను చెప్పడం లేదు అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అనేది తెలంగాణ ప్రజల న్యాయమైన, ధర్మమైన కోరిక అని ప్రజలకు ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఇచ్చింది. ఎవరెన్ని ఉద్యమాలు చేసినా, కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీగారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. అటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని మీ చేతులలో పెడితే, ఈ రోజు వెంటనే పరిష్కరించాల్సిన సమస్యలను వదిలేసి ఎప్పుడో పది, పదిహేనేళ్లు పట్టే ప్రాజెక్టులకు కోట్ల రూపాయలు మీరు ఖర్చుపెడుతున్నారంటే ఈ రోజు పేద ప్రజానీకం ఎంత బాధలో ఉన్నారో గమనించాలి. ఈ విషయాన్ని మీరు మరచి పోయి, రకరకాలుగా మీరు ప్రకటనలిస్తున్నారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలతో కడుపునిండుతుందా అధ్యక్షా? ముఖ్యమంత్రిగారు ఎర్రవల్లిలో, నర్సన్నపేటలో ఇళ్లు నిర్మించడానికి మూడు సంవత్సరాలు పట్టింది...

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు గతంలో కాంట్రాక్టర్‌గా, ఎం.పి గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఇది లఘుచర్చ. ఈ చర్చలో వారు చేయవలసిందేంటంటే – గతంలో రాజీవ్ స్వగృహ నిర్మాణం జరిగింది. అదేవిధంగా చిన్న చిన్న ఇండ్ల నిర్మాణం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. వాటిలో కొంతమందికి ఇంతవరకు రాలేదు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం. ఇవి మొత్తం మూడు అంశాలు, వారు వాటి గురించి ప్రసంగించాలి. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాన్ని గురించి నిన్న ముఖ్యమంత్రిగారే స్పష్టంగా ప్రకటన చేశారు. మేము ఆదరాబాదరగా తొందరపడి నిర్మాణం చేయము, అస్తవ్యస్తంగా చేసే వాళ్లం కాదు, మేము స్పష్టంగా చెప్పిన దానికి కట్టుబడి ఉండి, ఆవిధంగానే నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పాము. మేము మోసపూరిత మాటలు చెప్పలేదు. రెండు పడకగదుల ఇండ్ల నిర్మాణం చేస్తాము, చేసి చూపిస్తామని స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, చీఫ్ విప్ శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన మాటలను, హామీలను నిలబెట్టుకోమని చెప్పడానికే మేము ఇక్కడ కూర్చున్నాము. వారు మూడు సంవత్సరాల నుంచి ఇళ్లు నిర్మిస్తున్నామని చెబుతున్నారు. కానీ, కేవలం 1200 ఇళ్లు ఇప్పటివరకు ఎర్రవల్లి, నర్సన్నపేటలో మాత్రమే నిర్మించారు. మరి ఇప్పుడు తెలంగాణ ప్రజలందరూ ఆ ఇండ్ల ఫోటోలు చూసుకుంటూ చలిలో నిద్ర పోవాలా? అని నేను ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా. నిన్న మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఈ మిషన్ భగీరథ,

మిషన్ కాకతీయ ప్రాజెక్టుల వల్ల ఇరిగేషన్ కాంట్రాక్టర్లందరూ ఆయా ప్రాజెక్టుల దగ్గరకు వెళ్లడం వల్ల ఇళ్లు నిర్మించుటకు కాంట్రాక్టర్లు దొరకడంలేదని స్వయంగా చెప్పారు. అధ్యక్షా, పైపులైను వేయడానికి, ఇరిగేషన్ ప్రాజెక్టులకు, ఇళ్లు కట్టేందుకు వేరు వేరుగా కాంట్రాక్టర్లు ఉంటారు. కానీ, ఈ రోజు డబ్బులు లేక హామీ ఇచ్చినందుకు అనవసరంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒక ఇంటి నిర్మాణానికి పది లక్షలు అవుతుందని కాంట్రాక్టర్లు లెక్కచెబితే, ఐదు లక్షలకు నిర్మించమంటే ఏ కాంట్రాక్టరు మాత్రం ముందుకు వస్తాడు అధ్యక్షా? ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి చేయగలిగిందేదో ప్రజలకు చెప్పి, దానిని అమలు చేయమని మేము చెబుతున్నాము. రూ.5.00 లక్షలకు ఇళ్లు కట్టమని ప్రతి కంపెనీతో ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు, కానీ పది లక్షల లోపల రెండు పడకగదుల నిర్మాణం కుదరదు, అన్ని ధరలు పెరిగాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు నిజంగా ఎన్ని ఇళ్లు నిర్మిస్తారో చెప్పమనండి. మేము పేద ప్రజలకు ఇళ్లు కట్టమనే చెబుతున్నాము. కేవలం మాటలతో కాలయాపన చేయవద్దని ప్రభుత్వానికి చెబుతున్నాను. ఎంత పల్లెటూరు అయినా అక్కడ రెండు పడక గదుల ఇల్లు నిర్మించడానికి సుమారు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలు కావాలి. మీరు నిజంగా నిర్మించాలని అనుకుంటే, ఈ సంవత్సరం ఎన్ని ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. వచ్చే సంవత్సరం బడ్జెటులో పెట్టండి. ఈ రాష్ట్రానికి లక్షలకోట్ల అప్పులు తీసుకువస్తున్నారు, పేదప్రజానీకాన్ని వదిలేసి ఆ నిధులన్నీ ఎక్కడ ఖర్చు పెడుతున్నారో ప్రభుత్వం తెలియజేయాలి. అధ్యక్షా, ఈరోజు ఏ గ్రామానికి వెళ్లినా, ఆ కూలిపోయిన, కురుస్తున్న ఇళ్లను చూస్తే........

(అంతరాయం)

ఇప్పుడున్న పరిస్థితి చెప్పకూడదా? కళ్లకి కట్టినట్లుగా కనబడుతోంది కదా !

**12.40 ম.** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు విప్‌గా ఉండి వారే అలా చేస్తే ఎట్లా? మేము గ్రామాల్లో పర్యటించినప్పుడు ఎదురవుతున్న సమస్యల్ని అవకాశం వచ్చినప్పుడు సభలో ప్రస్తావిస్తుంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం. అధికారంలో ఉండి చెప్పిన మాట వినకుండా ఇంకా ఎదురు తిరుగుతారెందుకు. గౌరవ సభ్యులు మధ్యలో ఎందుకు వస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మీ నారాయణ గారు, ఆయన చెప్పింది ఏమిటి? నియోజకవర్గాల్లోని గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అంతకుముందు కట్టిన ఇండ్లు కూలిపోతున్నవి, కురుస్తున్నవని చెప్పారు. అందులో తప్పేముంది. ఆయన తప్పేమి చెప్పాడు. మీరు ఎందుకు లేస్తున్నారో నాకేమి అర్థం కావడం లేదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఆనాడు పేదలు, దళితులు, బడుగు, బలహీనవర్గాలకు ఇండ్లు ఉండకపోయేది. కాంగ్రెస్‌పార్టీనే ఇందిరమ్మ ఇండ్లతో మొట్టమొదటిసారి పేదవాళ్ళకు ఇండ్ల నిర్మాణం చేయాలనే ఆలోచన చేసింది. కానీ, రెండు పడకల గదుల ఇల్లు నిర్మిస్తాము, మూడు పడకల గదుల ఇల్లు నిర్మిస్తాము, అల్లుడొస్తే మంచమేసి పండబెడతామని చెప్పి కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ చెప్పలేదు. ఏదైతే చెయ్యగలిగినామో చెప్పిన ప్రతీ విషయాన్ని మేము ఇంప్లిమెంట్ చేశాము. ఇంప్లిమెంట్ చేసినప్పుడు కొన్ని పొరపాట్లు, కొంత అవినీతి, కొన్ని రకాల సమస్యలు జరిగి ఉండవచ్చు. అంతమాత్రాన మేము పేదప్రజల కోసం ఏ ప్రయత్నమూ చేయలేదనేది మాత్రం అవాస్తవం. వాళ్ళు ఎంత మాట్లాడినా, ఎంతమంది సభ్యులు మాట్లాడినా ప్రతిమాటా వాళ్ళ గుండెల మీద చెయ్యేసుకుంటే అర్థమైతుంది రాజగోపాల్‌రెడ్డి కరెక్టు మాట్లాడుతున్నాడని. మేము ఇండ్లు కట్టలేకపోయినాం, అబద్ధమాడి ఈ సీట్లోకి వచ్చినాము. ఈ మంత్రులందరూ, ఈ ప్రభుత్వమంతా *** అధికారంలోకి వచ్చిన సంగతి వాళ్ళకు తెలుసు. కానీ వాళ్ళ మనసు ఒప్పుకోవడంలేదు.

(అంతరాయం)

అన్నిసార్లు అంటున్నామంటే మా ఆవేదన మీరు అర్థం చేసుకోండి. వారు ఎన్నిసార్లు, ఎన్నిమాటలు చెప్పి ఈ అధికారంలోకి వచ్చారో.

మిస్టర్ ఛైర్మన్: మీరిద్దరూ ఒకరికొకరు మాట్లాడాలని అనుకుంటే సభలోకి రావాల్సిన అవసరంలేదు. బయట చాలా స్థలముంది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇంకోసారి ఈ విధంగా మాట్లాడితే పద్ధతి కాదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, నేను *** పదం వాడినందుకు మరొక్కసారి క్షమాపణ కోరుతున్నాను. ఆ పదం పదే పదే వాడినందుకు నన్ను క్షమించాలి. కానీ మా ఆవేదనంతా కూడా వారు చెప్పిన మాటలు ఆచరణలో పెట్టలేదనే. కాబట్టి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ సభ్యునిగా, ఒక పార్లమెంట్ సభ్యునిగా పోరాటం చేసిన వ్యక్తిగా ఎన్ని రకాలుగా మోసాలు చేశారనేది ప్రజల తరఫున

*** Withdrawn by the Member.

సభలో చెప్తున్నాము. గుండెలమీద చెయ్యేసుకుని ఒకసారి ఆలోచన చేసుకోండి. మీరు ఇప్పటికైనా మేము చెయ్యలేము, ఈ ఇండ్లు కట్టలేము అంటే ప్రజలు క్షమిస్తారు. లేదంటే 2019లో రాబోయే ఎన్నికల్లో ప్రజా కోర్టులో శిక్ష అనుభవించాల్సి వస్తుంది వారు సిద్ధంగా ఉండాలని తెలియజేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారి ఆవేదన చూస్తుంటే, ఆయన పార్లమెంట్ సభ్యులుగా కూడా చేశారు. ఆయన ఎంత ఉత్సాహంగా ఉన్నాడంటే రోజూ జనం మధ్యలోనే తిరుక్కుంటూ ఈ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ఏం చేస్తుందో అనే విధంగా ఆయన మాట్లాడుతున్నారు. నిన్న ***** కూడా ఇట్లాగే మాట్లాడి సారీ నా ఉద్దేశం అది కాదని నిండు శాసనసభలో చెప్పిండు.

(అంతరాయం)

నేను పేరు ఎక్కడా ఉచ్ఛరించలేదు అధ్యక్షా. ఆయన ఏం మాట్లాడారో కూడా నేను చెప్పలేదు ఇక్కడ. సందర్భోచితంగా చెప్పినటువంటిది. నాకు తెలుసు అధ్యక్షా గడచిన 20 సంవత్సరాల నుండి నేను సభ్యుడినే. చరిత్ర ఒకసారి చూసుకుంటే కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రెండున్నర సంవత్సరాలుగా జరిగినటువంటి కార్యక్రమాలు సభ్యులకు కూడా తెలుసు. ఆయనేదో మేము క్షమాపణ చెప్పుకోవాలి అంటున్నాడు. ఒక సభ్యుడే అయిదు లక్షలతోని కట్టలేము అనే విధంగా తాను మాట్లాడితే ఎలా. ఎన్ని ఇస్తున్నారో చెప్పమంటే ఒక నియోజకవర్గానికి సుమారుగా 1400 ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అయితే ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు తెలియజేసేది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రాజెక్టుల విషయం గానీ, కాకతీయమిషన్‌కానీ, మిషన్ భగీరథ కానీ, పింఛన్లు కానీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇలా చెప్పుకుంటూ పోతే ఒక ప్రభుత్వం ఇంత తక్కువ సమయంలోపల ఇన్ని కార్యక్రమాలు చేసినటువంటి సంఘటనలు చరిత్రలో లేవు.

రెండోది, ఏదో ఇందిరమ్మ ఇండ్ల గురించి కూడా మాట్లాడారు. నిన్నకూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు కట్టలేదు అని మేము అనలేదు. కానీ దాంట్లో ఉన్న లోటుపాటులు చెప్పి మేము డబుల్ బెడ్‌రూమ్ కడతాం. తెలంగాణ ప్రజలు కూడా వాళ్ళు ఇంట్లో ఉంటే ప్రైడ్‌గా ఫీల్‌కావాలి. నా ఇల్లు ఇంత బాగా ఉన్నది, బ్రహ్మాండంగా ఉన్నది. రెండు బెడ్‌రూములు వచ్చినాయి. ఒక హాలు ఉన్నది అని ఫీల్‌కావాలి. వాళ్ళుకూడా మనుష్యులే కాబట్టే మేము అవే కడతామని చెప్పాము అధ్యక్షా. అంతేకానీ చెంపలేసుకుని భయపడి పారిపోయేది కాదు. వందశాతం ఈ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణమే చేస్తుంది. దీనికినాంది ఐడిహెచ్ కాలనీనే. నా నియోజకవర్గం కాబట్టి నేను చెప్పడానికి మిమ్మల్ని అభ్యర్థించాను. నిన్న కూడా నిండు శాసనసభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. వందశాతం డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం జరుగుతుంది. చేసి చూపిస్తామని కూడా చెప్పారు.

దయచేసి గౌరవ సభ్యులకి మీద్వారా రిక్వస్ట్ చేసేదేమంటే, వారికున్న ఆవేదన మాకు కూడా ఉంది. మేము కూడా ప్రజల మధ్యనే తిరుగుతాం. తప్పనిసరిగా కడతాము, కట్టి చేసి చూపిస్తామనే ఉత్సాహంతోనే ఉన్నాము.

వారేమో అసలు డబ్బులే లేవని అంటున్నారు. నిధులు లేవని కాదు, నిధులున్నాయి. నిధులు మంజూరయ్యాయి. సభ్యులందరూ బాధ్యత తీసుకుని చెయ్యాలని మంత్రిగారు చెబుతున్నారు. అందిరితో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ, నేను ఏమంటున్నానంటే విమర్శనే చెయ్యాలని, ఏదో మాట్లాడాలనే ఉద్దేశ్యంతో కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేస్తుందనే నమ్మకం ప్రజలలో ఉంది. తప్పకుండా అది చేసి చూపిస్తాం. ఇప్పటికే చాలా స్కీములు చేస్తున్నాము.

శ్రీ టి.భానుప్రసాద రావు (మైకు లేకుండా) : (స్థానిక సంస్థలు – కరీంనగర్) గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు కూడా కాంట్రాక్టరే.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : కాబట్టి సభ్యులు చెప్పినట్లు వారు కాంట్రాక్టు పనులు కూడా చేస్తారు కాబట్టే తప్పకుండా దాని కాస్ట్, బడ్జెట్ ఎంత ఉందనే వివరాలు ఇస్తాం. వారు కూడా ఇనిషియేట్ తీసుకోవాలని ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. ఆవేశాలతో జరిగేది ఏమీ ఉండదు. ఆలోచనతోనే జరుగుతుంది. తప్పనిసరిగా చేస్తాం. వారికున్న సోయి మాకు లేదా. వారికంటే ఎక్కువే ఉంది. రేపు వారు పోతారు, మేము పోతాం. చూస్తాం ఇప్పటిదాకా పోయినప్పుడు ఎక్కడెక్కడికి పోయినాం. ఏ ఎన్నికలలోకి పోయినాం. ఏం జరిగిందనేది కూడా అందరు చూశారు. అంతేకానీ ఊరికనే ఉత్సాహ పడితే కాదు. ఏదో మాట్లాడాలని, విమర్శ చేయాలనే ఉద్దేశంతో చేస్తేకాదు. మేము తప్పనిసరిగా చేసి చూపిస్తాం.

*** Withdrawn by the Member.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మంత్రిగారు మాట్లాడుతూ, ***** అని చెప్పిన విషయంలో తమరు నిర్ణయం తీసుకుని ఆ విషయం రికార్డు నుంచి తొలగించండి. ఆ సభ్యుడు ఈ హౌస్‌లో లేరు. ఆయన సమాధానం ఇవ్వలేరు కాబట్టి ఆయన పేరు ప్రస్తావనకు వచ్చింది. రాకూడదు.

మిస్టర్ ఛైర్మన్ : ఓకె, ఓకె.

( అంతరాయం )

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఇక రెండవ విషయం మంత్రివర్యులు చేస్తాము అని అన్నారు. మేము ఏమంటున్నామంటే మీరు హామీ ఇచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అంటే 31 నెలలు పూర్తయిపోయింది. కేవలం మీరు 1400 అంటున్నారు. ఈయన 1200 అంటున్నారు. మా దగ్గర 900 ఉన్నాయి. ఇక్కడ్నే మూడు లెక్కలు అలగలాగ ఉన్నాయి. ఎంతైనా కానీవ్వండి, అది మీరిచ్చిన వాగ్దానం. మీ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంగా ఉంది. మీరు దానిని పూర్తి చేయమనే మా సభ్యులు అడుగుతున్నారు తప్ప మేమేదో వేరే విధంగా అడుగుతలేము. ఇప్పుడు మంత్రిగారు చెప్పాలి. వారి నియోజకవర్గంలోని బోయిగూడలో కట్టిన ఐడిహెచ్ కాలనీలో అప్పుడున్న ముఖ్యమంత్రి రోశయ్యగారి హయాములోనే పాత భవనాలు పడిపోతున్నాయని కూలగొట్టిన సంగతి వాస్తవమా కాదా. దాని తరువాతనే వారు ఎం.ఎల్.ఏ అయినారు అప్పుడే ఇంకా స్పీడప్ చేసినారు. దానికి మొత్తం రాష్ట్రానికి ఇదే, ఇదే అని ఎన్నికలలో పబ్లిక్‌ను మభ్యపెట్టి ఓట్లు వేసుకున్న సంగతి జనానికి అందరికీ తెలుసు. ప్రజలు ఇప్పుడు అడుగుతున్నారు, అది ఎప్పుడు కడతారని. ఇక సమయం రాబోతున్నది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షబ్బీర్ అలీగారు కూడా వచ్చినారు. వాళ్ళు శంకుస్థాపన చేసి పోయారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండి వెళ్లిపోయాడు, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు వచ్చారు. ఆ తరువాత బాగా వర్షాలు పడినప్పుడు అవి కూలిపోతే వచ్చిండ్రు, పోయిండ్రు కానీ ఏమీ జరగలేదు. కావాలంటే రేపు ఎల్‌ఓపి గారు నా వెంబడి వస్తే తీసుకుపోయి చూపిస్తాను. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. నేను చెప్పిన తరువాత అదేరోజు సాయంత్రం గౌరవ ముఖ్యమంత్రి గారు నాలుగు గంటలకు వచ్చి అక్కడికెళ్ళి చూసిన తరువాత దానిని వెంటనే మొదలుపెట్టించారు. అంతేకానీ గతంలో చేసింది కాదు. కావాలంటే రేపు గౌరవ ఎల్‌ఓపి గారు వస్తానంటే నేను కూడా వస్తాను. అసలు అక్కడ ఒక్క పనిచెయ్యలేదు. రెండోది దీనిని చూపించే ఎన్నికలలో ఓట్లు తీసుకున్నారని అన్నారు. డెఫినెట్‌గా కట్టి తీరుతాం. తరువాత ఎన్నికలలో మీరు పోతారు. మేము పోతాం కదా అప్పుడే చెప్తారు ప్రజలు.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి : అధ్యక్షా, రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప రెండు పడక గదుల ఇళ్ళతోపాటు, బలహీన వర్గాల గృహనిర్మాణంపై జరిగే స్వల్పవ్యవధి చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. నిన్నటి నుండి టీవీల్లో, పత్రికల్లో అసెంబ్లీలో చర్చ జరుగుతున్నప్పుడు దీనిమీద పార్టీలకు, సంబంధిత లబ్ధిదారులకు, ప్రజలకు కూడా ఒక అవగాహన వచ్చింది. అయినా మా బాధ్యతగా టిఆర్‌ఎస్ పార్టీగా మేము ఏమి చెప్పినాం. ప్రభుత్వ టి.ఆర్.ఎస్ పార్టీ నడుపుతుంది కాబట్టి దానిని ఖచ్చితంగా గత ప్రభుత్వం ఏం చేసింది. ఈ ప్రభుత్వ ఏం చేయబోతోందనే దాని గురించి రెండు ముక్కలు చెప్పదలచుకున్నాను.

రాజీవ్ స్వగృహ మిడిల్‌క్లాస్ వాళ్ళకోసం పెట్టింది. మిగిలిన మొత్తంకూడా బలహీన వర్గాల కోసం పెట్టింది. రాజీవ్ స్వగృహలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలంగాణలో ఇరవై ప్రాంతాల్లో 2000 ఎకరాలు తీసుకుని రూ.1000కోట్లు రుణం తీసుకొచ్చి ఇప్పటికీ కూడా 8000 ఇళ్ళు కట్టకుండా వాటన్నింటినీ బూతు బంగళాలుగా మార్చింది ఎవరు? ఇవాళ ఆ కార్పొరేషన్‌కు డబ్బులు ఇవ్వకపోతే మళ్ళీ మన తెలంగాణ ప్రభుత్వం ఇన్‌వాల్వ్ అయ్యి వేరే బ్యాంకుద్వారా వాళ్ళందరికీ కూడా డబ్బులు ఇప్పించి మళ్ళీ దాన్ని ఇవాళ నిలబెట్టడంకోసం వాటిని బాగుచేసి ఇప్పుడున్న అందరికీ ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధం అవుతుంది. బిల్డింగ్‌లు కట్టకుండానే రూ.1000కోట్లు ఆయొక్క కాంట్రాక్టర్లకి ఇచ్చింది గత ప్రభుత్వం అవునా, కాదా అని మీ ద్వారా వారిని అడుగుతున్నాము. ఎక్కడా కూడా రాజీవ్ గృహకల్పలో, ఇందిరమ్మ ఇళ్ళలో ఇవాళ ఇల్లు ఒక్కటి కడితే అయిదు కట్టినట్లు పాత ఇళ్ళకే మూడు రంగులేసి అయిదు, ఆరు ఇళ్ళకు డబ్బులు వసూలు చేసింది, మొత్తం కూడా గుంజుకున్నది గత ప్రభుత్వ నాయకులు కాదా.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మైకులేకుండా) : అది అయిపోయింది.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి: అన్నీ అయిపోవడం కాదు. ఉన్న చరిత్ర అది. జరిగిపోలేదు. రెండున్నర సంవత్సరాల్లో జరిగిన విషయాల

*** Expunged as Ordered by the Chair.

గురించి మీరు మాట్లాడినప్పుడు మేము మాట్లాడలేదు. దయచేసి వారు వినాలి అధ్యక్షా. రాజీవ్ స్వగృహలో ఇవాళ 2000 ఎకరాలు మొత్తం రూ.1000కోట్లు బకాసురులుగా మేసింది గత ప్రభుత్వం అధీనంలో ఉన్న కాంట్రాక్టర్లు. ఇవాళ కూడా అందులోకెల్లి బయటపడలేకపోతున్నాం. పోచారం కానీ, బండ్లగూడకానీ, మిగతా అన్ని చోట్లా మీకందరికీ తెలుసు. వాటన్నింటినీ బూతు బంగళాలుగా మార్చారు. వేల ఎకరాలు మొత్తం దోచుకుంది కూడా గత ప్రభుత్వ పాలకులు. ఇవాళ ఇవన్నీ చూసిన తరువాత గ్రామీణ ప్రాంతాలకు పోతే . . . .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : బూతు బంగళాలు, దోచుకున్నారు. ఇదంతా ఏమిటి అధ్యక్షా.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి : ఖచ్చితంగా ఇవాళ చర్చ జరుగుతుందే రాజీవ్ స్వగృహ మీద. మేము చెప్పిందేమైనా అబద్ధమైతే చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి, unparliamentary పదాలు వాడకండి.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి : అధ్యక్షా, ఇవాళ అర్బన్ ఏరియాలో మిడిల్‌క్లాస్ కోసం ఈ విధంగా చేస్తే గ్రామీణ ప్రాంతంలో ఇందిరమ్మ పథకమని వీళ్ళేదో మొదలుపెట్టినట్లు చేస్తున్నారు. ఇంతకుముందే 1983 నుంచి ఏ, ఏ పథకాల్లో ఏ విధంగా ఎంత సబ్సిడీ ఇస్తున్నాం. ఎంత ప్రభుత్వం ఇచ్చింది. లబ్ధిదారులకు ఎంత అనే విషయాలన్నీ కూడా ఇవాళ స్టేట్‌మెంట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ఇరవై నుండి ఇరవై అయిదు శాతం మాత్రమే ప్రభుత్వం ఇస్తూ మొత్తం కూడా మేమే ఇస్తున్నట్లు చెప్తూ ఆ ఇచ్చిన ఇరవై, ఇరవై అయిదు శాతాన్ని కూడా దోచుకుంది గత ప్రభుత్వ పాలకులు. ఇవాళ ఈ బాధలు చూసిన తరువాత పదిహేడు లక్షల్లో కనీసం ఏడెనిమిది లక్షలు పూర్తికాకుంటే నాలుగు లక్షలు ఇంకా అసంపూర్తిగా ఉంటే వాటన్నింటినీ కూడా ఇస్తామని చెప్పి ఇప్పటికే డబ్బులు రిలీజ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఇవాళ పార్టీ మేనిఫెస్టోలో ఖచ్చితంగా చెప్పినాము. మేనిఫెస్టోలో మూడు లక్షల రూపాయలకే ఇల్లు అయిపోతుందనుకున్నాము. ప్రభుత్వం వచ్చిన తరువాత లెక్కలేసినప్పుడు అదికాదని అయిదు లక్షల నాలుగువేలు అనుకున్నాం.

దానితోపాటు ఇంకా అక్కడ కావాల్సిన రోడ్లు, ఎలక్ట్రిసిటీ వంటి వాటికి ఇంకొక లక్ష రూపాయలు అంటే దరిదాపుగా ఆరున్నర లక్షల రూపాయలతో గ్రామీణ ప్రాంతాల్లో 2,67,000 ఇళ్ళకు శ్యాంక్షన్ చేయడం కానీ, నిధులు సేకరించడంకానీ జరిగింది. డబుల్ బెడ్‌రూం పథకమనేది భారతదేశంలోకాదు ఇతర రాష్ట్రాల్లో కాదు ప్రపంచంలో ఎక్కడా కూడా ఏ దేశంలోకానీ, ఏ రాష్ట్రంలోకానీ ఒక ప్రభుత్వమే రెండు బెడ్‌రూములు ఇచ్చే పథకానికి ఆలోచన చేసిన ప్రభుత్వాలు ఇంతవరకూ ఎక్కడా లేవని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. కె.సి.ఆర్‌గారు తెలంగాణని ఏవిధంగా పద్నాలుగేండ్లు కొట్లాడి సాధించారో, ఇవాళ ఎన్ని ఇబ్బందులు పడ్డా నిధుల కోసం కానీ, భూమి కోసం కానీ మిగతా అన్నింట్లో ఖచ్చితంగా ఈ యొక్క మేనిఫెస్టోలో ఏదైతే మెన్షన్ చేశారో అది అయిదు లక్షలైనా, ఇంకా ఎక్కువైనా కూడా చేయడానికి ముందుకొచ్చారు. చేస్తానని ఇంతకుముందే చెప్పారు. మాకు కూడా ఖచ్చితంగా ఆ సోయి ఉన్నది. ఖచ్చితంగా చేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే అనేకమంది గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి కూలీ చేసుకుంటూ నాలాల మీద, అనేక రోడ్లమీద జీవిస్తున్న వారి జీవన విధానం మనకందరికీ తెలిసిందే. అవి చూసే ఎన్నికల మేనిఫెస్టోలోనూ, మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోలోనూ హైదరాబాద్‌లో ఒక లక్ష ఇళ్ళు నిర్మిస్తామని చెప్పినాం. దానికోసం పక్కా ప్రణాళికలు చేయబడ్డాయి. 14,000 ఇళ్ళ కోసం ఇవాళ టెండర్లు పిలవబడ్డాయి. దరిదాపుగా 625 ఎకరాల భూమిని కూడా సేకరించడం జరిగింది. కాబట్టి ఏదైతే పేద ప్రజలు ఈ ప్రభుత్వంమీద ఆశతో ఉన్నారో ఆ ఆశలు వమ్ముకాకుండా చేస్తామని చెప్తున్నాం.

అదేవిధంగా, లబ్ధిదారుల ఎంపిక విషయంలో కూడా గత ప్రభుత్వాలు ఆ గ్రామంలో వారికి ఎవరైనా తెలిసిన వారు ఉంటే వారి దగ్గర డబ్బులు తీసుకొని, లేదంటే వారి కార్యకర్తలకు మాత్రమే ఇంతకుముందు ఇచ్చేది. ఈరోజు మొట్టమొదటిసారి ఆ గ్రామంలో ఉన్న ప్రజలు దళితులా, బీసీలా, ఎస్టీలా, ఆర్థికంగా వెనుకబడిన వారా అనేది కాకుండా గ్రామ సభ ద్వారా గానీ, లేదంటే బస్తీ సభ ద్వారా గానీ అక్కడ లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, ఆ గ్రామంలో ఉన్న భూమి ఎంత, వారికి ఎలా నిర్మించి ఇవ్వాలనే ఆలోచనతో ఒక ప్రణాళిక బద్ధంగా చేస్తున్న ప్రభుతం టిఆర్ఎస్ ప్రభుత్వం.

అలాగే ఇప్పటివరకు గ్రామాల్లో ఇళ్లను క్వాలిటీ పరంగా పరిశీలించినా కూడా చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. పాత ఖమ్మం, పాలేరు, భద్రాద్రి, నల్గొండ, వరంగల్ జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే మొదలయ్యాయి. అందులో ఎదుర్కొంటున్న ఇబ్బందులన్నీ కూడా ప్రభుత్వం అధిగమించింది. ఎంఓయు ద్వారా సిమెంట్ రూ.230/–కే ఏర్పాటు చేశారు. స్టీల్‌కి రేటు నిర్ణయించడం జరిగింది. ఇసుక ఉచితంగా ఇస్తున్నారు. భూమిని ఇప్పటికే సేకరించడం జరిగింది. ప్రభుత్వం రూ.17,000కోట్లు నిధులను కేటాయించడం జరిగింది.

ఈవిధంగా ప్రభుత్వం ఒక కార్యక్రమం వెంబడి ఒకటి చేస్తూ ఉంటే, దానికి సలహాలు ఇవ్వాల్సింది పోయి అందులో ఏదో జరిగిందని దుమ్మెత్తి పోస్తే ఎలా అధ్యక్షా? గత ప్రభుత్వ పాలనలో ఎవరైతే వేల ఎకరాలను దోచుకున్నారో, వారే ఈరోజు మాట్లాడడం చాలా బాధాకరం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మళ్లీ దోచుకున్నారని పలుకుతున్నారు. ఇదేమిటి అధ్యక్షా?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, భూమిని దోచుకున్నారు, పైసల్ని దోచుకున్నారు. ఇళ్లను కట్టకుండానే కట్టినట్లు చూపించారు. ఉన్నదున్నట్లు చెబితే వారికి ఉలుకు ఎందుకు అధ్యక్షా. అది వాస్తవం. ఈ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా మూడు లక్షలు కాకుండా ఐదైనా, ఆరైనా గ్రామీణ ప్రాంతాల్లో గానీ, ఇక్కడే గానీ రెండు లక్షల అర్వై ఏడు వేలు కాకుండా ఇంకా ఎన్ని వీలైతే అన్ని కట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కట్టడానికి వారికేమైనా చాతనైతే కట్టేందుకు మీ, మీ నియోజకవర్గాల్లో గానీ మరెక్కడైనా గానీ సలహా ఇవ్వండి. లేకపోతే కాంట్రాక్టరుగా ఉన్నట్లయితే వారు social responsibility గా ఫీల్ అయినట్లయితే అందులో లాభం ఇర్వై వేలో, ముప్పయి వేలో వస్తుందని భావించకుండా ఈ పేద ప్రజల ఆవేదన మీకూ ఉన్నట్లయితే వారు కూడా ముందుకు రావాలి. అలాగే మా ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను మా ముఖ్యమంత్రి గారు కోరారు. మీ, మీ నియోజకవర్గాల్లో మీరు దగ్గరుండి ఇల్లు నిర్మించుకోండని చెప్పారు. వారు కూడా వారి, వారి నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి ముందుకు వచ్చినట్లయితే ఈ ప్రభుత్వం పార్టీలకు, కార్యకర్తలకు అతీతంగా ప్రభుత్వం పేద వారికి ఇళ్లు నిర్మించడానికి సిద్ధంగా ఉంది.

1.00 మ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఒక ఆత్మ గౌరవ పోరాటంగా దీనిని భావించి పేదవారికి మనం నివసించడానికి గూడు ఇవ్వాలనే ఆలోచనతో, ఇంతకు ముందు వారు చేసిన పాపాలన్నీ ఇందులో కడిగేసుకున్నట్లయితే ఖచ్చితంగా న్యాయం చేసిన వారు అవుతారు. కాబట్టి దయచేసి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలి. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.3,700 కోట్ల ఋణాలను బలహీన వర్గాలకు మాఫీ చేసిన చరిత్ర ఇవ్వాళ ఉద్యమ నాయకుడైన కెసిఆర్ గారిది. ఇన్ని కార్యక్రమాలు చేసిన తర్వాత ఈరోజు కోటి ఎకరాలకు నీటిని అందించాలనే లక్ష్యంతో రూ.1,50,000 కోట్లు కేటాయించడం జరిగింది.

ఈ సందర్భంగా అనేక పథకాలు చెప్పుకున్నా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కార్యక్రమాలను తీసుకొచ్చిన నేతగా కెసిఆర్ గారిని ప్రజలు విశ్వసిస్తున్నారు. మేమందరం విశ్వాసంతో ఉన్నాం. వారు కూడా విశ్వాసంగా ఉండాలి. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక అద్భుతమైన పథకాన్ని చేపట్టింది కాబట్టి వారు కూడా రాజకీయాలకు అతీతంగా ఆలోచించినట్లయితే బాగుంటుంది. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, ఈ అవకాశమిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : (స్థానిక సంస్థలు – మెదక్) అధ్యక్షా, మీ ద్వారా ఒక చిన్న విషయాన్ని మంత్రివర్యుల దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. మేము కూడా లోకల్‌బాడీస్‌లో ప్రజలు, ప్రజాప్రతినిధుల తరఫున ఎన్నుకోబడ్డాము. ఎలాగైతే ఎంఎల్ఏలకు ఇన్ని ఇళ్లు అని ఎంఎల్ఏ కోటా అలాట్ చేస్తున్నారో, అంతలేకున్నా అందులో 30 శాతం లోకల్‌బాడీస్ నుండి ఎంపిక అయిన వారికి అలాట్ చేస్తే బాగుంటుందని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు మాట్లాడిన విషయం నిన్న చర్చకు వచ్చింది.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : రాలేదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : మీరు రాకపోయినా చర్చ వారి వద్దకు వెళుతుంది.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : ఎంఎల్‌సి అనే మాట వచ్చింది అధ్యక్షా, లోకల్‌బాడీస్ తరఫున ఎన్నికైన వారికి కూడా ఇవ్వాలని నా కోరిక. ఎందుకంటే ప్రజాప్రతినిధులతో సమానంగా మేము కూడా ఎన్నుకోబడ్డాము. కాబట్టి ప్రజలు అడిగితే వారికి సమాధానం చెప్పడానికి. ఇవ్వగలిగితే ఇస్తారు, లేకపోతే లేదు. అసలు మేము అడగకపోతే ఎలా ఇస్తారు అధ్యక్షా?

రెండవది – ఇంతసేపు గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు గాని, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు గాని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది, ఇచ్చింది అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అనౌన్స్ చేసింది. అనౌన్స్ చేసిన తరువాత ప్రజల దగ్గరకు పొమ్మన్నారు. ఏ ప్రభుత్వాన్ని అయితే ప్రజలు నమ్ముతారో, వారే తెలంగాణ ప్రభుత్వాన్ని ఏలుతారు. ప్రజలు వారిని నమ్మారు కాబట్టి గెలిపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అంటున్నారు. అలా అనకండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ చర్చోప చర్చలు కాదు. మీరందరు మాట్లాడుతూ ఉంటే మిగతా వారికి చర్చకు సమయం సరిపోదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, మేము పదే పదే ఎందుకు అంటున్నామంటే, వారు ప్రతిసారీ రెండున్నర సంవత్సరాలనుండి గత పాలకులు దోపిడీలు చేశారని అంటున్నారు. వారు అధికారంలో ఉన్నారు కాబట్టి ఇప్పుడేమి చేస్తారని మేము ప్రతిసారీ అడుగుతుంటే, గతంలో దోచుకున్నారని అంటున్నారు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తమరు ఇచ్చినటువంటి అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కొన్ని అంశాలు వారు ప్రగతి నివేదిక క్రింద ఇచ్చారు. యాక్షన్ టేకెన్ రిపోర్టు కాకుండా యాక్షన్ కాంగ్రెస్ రిపోర్టుగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ మీద దాడులు చేయడానికి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు అధ్యక్షా! అసలు ఏమి చేస్తున్నారు వారు? ఎంత ప్రగతి ఉంది? ఏమి చేయాలి? నిన్న ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందనే విషయం గురించి బాగా చెప్పారు.

2007 సంవత్సరంలో క్యాబినెట్ మౌఖిక ఆదేశాలు ఇచ్చి, పేద ప్రజలు ఇబ్బంది పడకుండా ఎన్నో కార్యక్రమాలు మేము చేపట్టడం జరిగింది. నిన్న అఫీషియల్‌గా రూ.3,290 కోట్లు ముఖ్యమంత్రి గారు మాఫీ చేశారు. మాకు కూడా సంస్కారం, మాగ్నానిమిటి ఉంది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ 132వ పుట్టిన రోజు. 1885 డిసెంబర్, 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? గత పాలకుల పాపాలు, భూబకాసురులు అని ఎందుకు అనాలి?

గౌరవ ముఖ్యమంత్రి గారు సంవత్సరానికి రెండు లక్షల ఇళ్ల చొప్పున ఐదు సంవత్సరాలకు పది లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. అందులో కొన్ని ఇబ్బందులు ఉండటం వల్ల కొంత ఆలస్యమైందని అన్నారు.......

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మా గురించి ఎన్నో ఆరోపణలు చేశారు. మేము చెప్పేది ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడిన స్పీచ్‌లో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఇళ్లు కట్టిస్తానని అన్నది ఆన్ రికార్డులో ఉన్నది. కావాలంటే వారికి వినిపిస్తాను. కానీ ఇది మ్యానిఫెస్టోలో లేదు. మాకు కూడా తెలుసు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, 2015-16 సంవత్సరంలో రూ.754.35 కోట్ల బడ్జెట్ విడుదల చేయడం జరిగింది. శాంక్షన్ చేసింది రూ.247.87 కోట్లు, ఖర్చు చేసింది మాత్రం రూ.149.76 కోట్లు. నేను చెప్పిన అమౌంటు కొంచెం అటు ఇటుగా ఉండొచ్చు. ఈ విధంగా బడ్జెట్ అలకేషన్, శాంక్షన్, విడుదల, అసలు ఖర్చు పెట్టినదానికి ఎక్కడా పొంతన లేదు. కాబట్టి తమ ద్వారా వారిని కోరేది ఏమిటంటే, వారు ఇచ్చినటువంటి ప్రగతి నివేదిక నోటులో ఇప్పటి వరకు 1,217 ఇళ్లు పూర్తయినాయని, 14,224 ఇళ్లకు టెండర్లు ఖరారు చేశామని, 2,60,000 ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు.

మా ఖమ్మం జిల్లా అయిన కొత్త జిల్లా, పాత జిల్లా కలుపుకొని గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి గారు చెప్పిన దాంట్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని గ్రౌండ్ అయినాయని చెప్పవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వారు అనేక ఆరోపణలు చేశారు. కావాలంటే అన్నింటికి సమాధానాలు చెప్పగలం. ఖమ్మం నడిబొడ్డున 11,000 గజాలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కొరకు అతి ముఖ్యమైన కమర్షియల్ ఏరియాలో దరఖాస్తులు పెట్టుకొన్న పేద ప్రజలు ఇళ్లు అలాట్ చేయమంటే, ఒక విద్యా సంస్థకు 11,000 గజాల స్థలం ఇచ్చారు. ఎవరు భూబకాసరులు? ఎవరు దోపిడీ చేశారు? ఎందుకు చేశారు? వారు ఆ స్థలం గురించి అడిగితే ఆ ఇష్యూ కోర్టు పరిధిలో ఉందని అన్నారు. అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ప్రజాప్రతినిధులకు సంబంధించిన మెడికల్ కాలేజీకి ఎందుకిచ్చారు? జి.ఓ.నెం.59 దీనికి వర్తిస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం కావచ్చు, ఇంకో ప్రభుత్వం కావొచ్చు. ఏ ప్రభుత్వాలు ఉన్నా, పొరపాటు జరిగిందని ఆ ప్రభుత్వమే ఎంక్వైరీ చేసి, రిపోర్టులు తెప్పించుకోవడం, సస్పెండ్ చేయడం, కలెక్ట్ చేయమనడం, జైళ్లపాలు కావడం జరిగింది. అందుకని ఏ మంత్రి గాని, ఎంఎల్ఏ గాని పదివేల కోసం, ఇరవైవేల కోసం దోపిడీలు చేశారు, దగా చేశారనేది తప్పుడు సాంప్రదాయం. మనం కూడా పెద్దల సభను గౌరవించుకోవలసిన అవసరముంది. కాబట్టి, జరిగినటువంటి పొరపాటును సరిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వానికి కొంత ఆలస్యమైందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు.

మ్యానిఫెస్టోలో గాని, దేశంలో గాని ఎక్కడా లేనటువంటి పథకం ఇది. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కలిపి మొత్తం 5,40,000 ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకొని దానికి నిధులు కూడా సమకూర్చుకోవడం జరిగింది. ఇది సామాన్యమైన ప్రాజెక్టు కాదు. వేలకోట్ల రూపాయలకు సంబంధించినది. పేదలు గౌరవంగా, అభిమానంతో బ్రతకాలి, వారి

కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. కొంత ఆలస్యం అయిన మాట వాస్తవం. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారమైనవి. నిధులు, స్థలాలు సమకూర్చుకున్నాం.

ఇంతకుముందు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు, మా జిల్లాలో కూడా 2,600 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. నిన్న జరిగిన స్పీచ్‌లో ముఖ్యమంత్రిగారు పన్నులు ఇంకా తగ్గించుకునేందుకు ఏ విధంగా చేయాలో ఆలోచిద్దామని అన్నారు. శాంక్షన్ చేసిన ఇళ్లను కట్టి తీరాల్సిందే. కాబట్టి శాసన సభ్యులు గాని, ప్రజా ప్రతినిధులు గాని అందరూ కూడా సహకరించాలి. ఆవేశకావేశాలు అవసరం లేదు. ప్రత్యారోపణలు అవసరం లేదు. పేదల కోసం అన్ని రాజకీయ పార్టీలు శ్రమించాయి. ఇంకా పెద్ద ఎత్తున ఈ కొత్త పథకాన్ని మనం ఉధృతంగా తీసుకెళ్లాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇన్ని వేల కోట్లు సమకూర్చడం, శాంక్షన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ కార్యక్రమానికి అందరూ కూడా సహకరించాలని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారికి మంచి లౌక్యం ఉంది. మంచి సూచన ఇచ్చారు. వారు చెప్పినట్లు గత ప్రభుత్వంలో వేలాది ఎకరాల్లో కట్టిన ఇందిరమ్మ ఇళ్లలో ప్రజలు ఉంటున్న మాట వాస్తవం. కాని సీఐడీ ఎంక్వైరీ చేసి 98 నియోజక వర్గాల్లోని 593 గ్రామాలలో 27,108 మంది అనర్హులును గుర్తించడం జరిగింది. చట్టం అందరికీ సమానమే. ఎవరినీ వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోండి. సమగ్ర దర్యాప్తు జరపండి.

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్‌లో ఒక అధికారి మీద విజిలెన్స్ ఎంక్వైరీ అయితే ఆ అధికారిని నిజామాబాద్‌కు బదిలీ చేశారు. మరల పదిహేను రోజులలో బదిలీని తొలగించి అతినికి ఎస్ఇ గా ప్రమోషన్ ఇచ్చి, మళ్లీ అదే ఆఫీసుకి తీసుకోచ్చారు. ఈ వివరాలన్నీ మంత్రి గారికి ఇస్తాను. ఆ అధికారిని బదిలీ చేసి, అర్హత లేకున్నా ఎస్ఇ గా ప్రమోషన్ ఇచ్చి తీసుకోచ్చిన మాట వాస్తవమా? కాదా? ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ఆవేశంగా, అర్థవంతంగా చెప్పారు. జలగల కంటే అన్యాయంగా ఉండకూడదు. పేదల రక్తం తాగినవారు పరిపాలనలో ఉండటానికి వీలు లేదని చెప్పారు. దయచేసి ఈ అంశాన్ని మీ ముందు పెడుతున్నాం. వీటన్నింటి మీద సమగ్ర దర్యాప్తు జరపాలని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి గారు చెప్పినట్లు డబుల్ బెడ్‌రూం ఇండ్లు సామాన్యులకు కూడా ఉండాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు అల్లుడు వస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేశారు. ఆయనకి సరస్వతీ కళ ఉంది. ప్రజలు నమ్మారు. ఓట్లు వేశారు ఓట్ల వర్షం కురిపించారు. నేను కోరేది ఏమంటే, ఉదాహరణకు– ఆహనా పెళ్లంటఅనే సినిమాలో కోట శ్రీనివాసరావు పాత్ర ఉంటుంది. ఆయన ఇంటికి వియ్యంకుడు వచ్చినప్పుడు, కోడిని వ్రేలాడదీసి దానిని చూసుకుంటూ చికెన్ తింటున్నామనే భ్రమలో ఒట్టి అన్నం తింటూ ఉంటాడు. దయచేసి ఆహనా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు పాత్ర మాదిరిగా కాకుండా వాస్తవంలో కూడా నిజం కావాలని ఆశిస్తున్నాం.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ, పేదల సంక్షేమం కోరే వ్యక్తిగా ఇందిరమ్మ ఇరవై సూత్రాల పథకం యొక్క గొప్పతనం మన దేశంలోనేకాదు ప్రపంచంలోనే గొప్ప కార్యక్రమం. ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా జవహర్‌లాల్ నెహ్రూ గారి దగ్గర నుంచి శ్రీమతి సోనియా గాంధీ గారి వరకూ అది ఒక చరిత్ర. మా కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ. అనేక మంచి కార్యక్రమాల్లో కొన్ని అవకతవకలు జరగవచ్చు. గత పాలకులు అసలు ఏమి చేయలేదు, ఇలా చేశారు, అలా చేశారు అని చెప్పడం మానేయాలి.

ఉదాహరణకి, జర్నలిస్టులకి వైఎస్ఆర్ హయాంలో 70 ఎకరాలకు ఉత్తర్వులు ఇచ్చి నిజాంపేటలో 30 ఎకరాలు, పేట్ బషీరాబాద్‌లో 40 ఎకరాలు ఇచ్చారు. దానికోసం 1,100 మంది జర్నలిస్టులు ఒకొక్కరు రూ.2 లక్షలు కట్టారు. నేను కూడా ఇటీవల వరంగల్ పోయినప్పుడు అక్కడ జర్నలిస్టులు మాకు గృహాలు కావాలని 40 రోజులపాటు దీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు.

ఇవ్వాళ బుద్వేల్‌లో కూడా 100 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి చాలా రోజులు గడిచిపోయింది. 7,000 పైన ఉన్నటువంటి జర్నలిస్టుల దరఖాస్తులలో 1,100 మంది ఇప్పటికే రెండు లక్షల రూపాయలు కట్టడం జరిగింది. అలాగే కార్పోరేట్ సెక్టార్లో ఎంఎన్‌సి కంపెనీలు, టిఎస్–ఐపాస్ విధానం ద్వారా వేలాది కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని చెబుతున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద పెట్టవలసిన అవసరముంది.

ఫండ్స్ జనరేట్ చేసుకొని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. తప్పనిసరిగా చేయాలని మేము అడుగుతున్నాము. ఒకవేళ చేయకపోతే ప్రజల పక్షాన మేము రోడ్ల మీదకు పోతాం. దళితులకి మూడు ఎకరాలు అన్నారు, కేజీ టూ పీజీ అన్నారు. వాటన్నింటిలోకి నేను పోను. చేయవలసిన బాధ్యత

వారి మీద ఉంది. డబుల్ బెడ్‌రూం చాలా పెట్ ప్రోగ్రాం. ప్రజలకు హామీ ఇచ్చి, వారికి భరోసా కల్పించనటువంటి పథకం ఈ పథకం.

మరొక అంశం – అధికారికంగా అమరవీరులు 1200 మంది ఉంటే, ప్రభుత్వం 490 మందికి సహాయం చేసింది. అమరవీరుల కుటుంబాలకి ఎన్ని చేసినా తక్కువే. మీ ద్వారా నా సూచన. ఎందుకంటే అమరవీరులకు ఇవ్వాల్సింది 2000 ఇళ్లు అని సమగ్ర సర్వేలో ఉంది. ప్రభుత్వం కూడా కలెక్టర్ల నుండి నివేదికలు తెప్పించుకోవచ్చు.

చాలా సీరియస్‌గా భావోద్వేగంతో చెబుతున్న విషయం. ఎందుకంటే శ్రీకాంతా చారి చనిపోయినప్పుడు ఉస్మానియ యూనివర్సిటీ సోదరులు ఢిల్లీకి వచ్చారు. బహుశా సోనియాగాంధీ గారిని కలిసింది ఆ ఒక్క కుటుంబమే. కుటుంబ సభ్యులు వెంకటాచారిని తీసుకు వెళ్లి పార్లమెంట్‌లో శ్రీమతి సోనియాగాంధీని కలిపించాను. అక్కడ చాలామంది పెద్దలు కూడా ఉన్నారు. అతను బిడ్డను కోల్పోయిన 15వ రోజున రాహుల్ గాంధీ గారిని మరియు కాంగ్రెస్ పెద్దలందరినీ కలిశాము. తెలుగులో ఏడ్చుకుంటు మాట్లాడుతుంటే సోనియా గాంధీ గారు కంటతడి పెట్టుకున్నారు. నేను వేరే రకంగా చెప్పటం లేదు. on record. వారికి తెలుగు అర్థం కాకపోతే నేను హిందీలో చెప్పాను. ఆ బాధ చూసి నీకు ఆదాయం ఎంత వస్తుంది అని అడిగితే, 3,000 రూపాయలు కార్పెంటర్ పనిచేస్తే వస్తుందని చెబితే నా వైపు తిరిగి సుధాకర్ do something అని అన్నారు. వెంటనే నా మూడు నెలల శాలరీ ఇచ్చాను. నేను గొప్పకు చేసింది కాదు, నా ఉడతా భక్తిగా ఇచ్చాను. నా ఎం.ఎల్సీ ఫండ్ నుంచి శ్రీకాంతాచారి ఊరికి రోడ్డు వేయించాను. అలా అనేక రకాల కార్యక్రమాలు చేశాము.

ఎందుకంటే అమరవీరుల కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తే ఏమౌతుంది? డబుల్ బెడ్‌రూం కొరకు గుర్తించిన ఇళ్లతోపాటు అమరవీరుల కుటుంబాల కొరకు డబుల్ బెడ్‌రూం విషయాన్ని కూడా అందులో చేర్చి ఆలోచన చేయండి. ప్రభుత్వం ఇంత చేసింది. ఇది ఒక మంచి కార్యక్రమం, మంచి సూచన. ప్రభుత్వం ప్రగతి భవన్ నిర్మించింది. ప్రభుత్వం విడుదల చేసిన నిధులలో ప్రగతి ఎంత అయింది. ఇచ్చిన హామీలెన్ని అని రియల్‌గా ప్రతిపక్షంగా అడిగే హక్కు మాకుంది. ప్రగతి భవన్‌లో నుంచి రావలసిన నివేదికలు ప్రగతి నివేదికలు రావాలి తప్పితే, కాంగ్రెస్ నాయకుల నోర్లు మూయించే కార్యక్రమమో, ప్రతిపక్షాలని అణచివేసే కార్యక్రమమో చేయడం డెమోక్రటిక్ రైట్స్ కాదు. ఇది ఉంటేనే beauty of development ఉంటుంది.

మేమిచ్చే సూచనలు గౌరవ ప్రదంగా స్వీకరించే సంస్కారం ఉండాలి. మమ్మల్ని నోరు మూయించాలని, ఏదో ఎలిగేషన్స్ ఉన్నాయని చెప్పడం కాదు. చెప్పాలంటే ఎన్నో ఎలిగేషన్స్ ఉన్నాయి, ఇంత కట్ట ఉంది. చరిత్ర మొత్తం ఇప్పాలంటే సమయం సరిపోదు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే ఇంత మంచి కార్యక్రమం గురించి చర్చిస్తున్నప్పుడు మంచిగా పోదాం. ఓట్ల వర్షం కురిపించిన పథకాల్లో అదొకటి. ప్రజలకు మీరు భరోసా ఇచ్చినప్పుడు బాధ్యత కూడా మీదే.

పెద్దనోట్ల రద్దువల్ల ఇన్‌కం తగ్గిందో, ఇంకోటో, ఇంకోటో అవన్నీ కాదు. పాలకులుగా మీమీద బాధ్యత ఉంది. ఖచ్చితంగా చేయాలి. ఇందిరమ్మ ఇళ్లలో మేము చేయాల్సింది ఏదో చేశాం. మీరు చేసిన మంచిపనికి శాసనసభలో మా నాయకుడు అభినందించారు. మేము కూడా అభినందిస్తున్నాము. మంచిని మంచి అంటాము. కానీ ఖచ్చితంగా కట్టాలి. మేమే అభినందిస్తాము. టార్గెట్ పూర్తి చేయండి. కోట శ్రీనివాస్ రావు లాగా చేయకండని చెబుతూ, ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు.

1.20 మ. శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వీరు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ టి. భానుప్రసాద రావు, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, శ్రీ వి. భూపాల్‌రెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రరావు, శ్రీమతి ఆకుల లలిత, శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు, డా. పల్లా రాజేశ్వర రెడ్డి గారు మరియు ముగింపు సందర్భంగా శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కూడా మాట్లాడారు. నిన్న శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ చర్చలో పాల్గొని సమాధానం ఇచ్చారు. దానికి అందరూ సంతృప్తి చెందడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గృహ నిర్మాణం, పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సంకల్పం అందరికీ ఉంటుంది. దానిలో భాగంగానే 1974వ సంవత్సరం నుండి మొదలైన గృహనిర్మాణ పథకం విషయాల గురించి పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది. ఇంకా సమయం ఎక్కువ ఇచ్చి ఉంటే వివరించే వాళ్లము. గౌరవ సభ్యులు నిన్నటి నుండి మాట్లాడిన దానిలో ఏదైనా కవర్ కాకపోతే దాని గురించి క్లారిఫికేషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, ముఖ్యంగా గృహాల విషయంలో 1983 సంవత్సరంలో పక్కా ఇండ్ల నిర్మాణ పథకం ప్రారంభమయింది. 1983-84 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ఖర్చు రూ.6,000/-. ఇందులో రూ. 2,750/-

ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. రూ.3,000/- బ్యాంకు రుణం రూపంలోనూ, రూ. 250/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్‌తోనూ ఈ పథకం ప్రారంభమైంది. అదే విధంగా 1986-87 సంవత్సరం నుండి 1993-94 సంవత్సరం వరకూ రూ. 8,000/- యూనిట్ కాస్ట్ ఉంది. ఇందులో రూ. 3,750/- ప్రభుత్వం సబ్సిడీ, బ్యాంకురుణం రూ. 4,000/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్ రూ.250/-. 1994-95 సంవత్సరంలో రూ.10,000/- వరకూ పెంచడం జరిగింది. రూ. 4,750/- సబ్సిడీ, రూ.7,000/- బ్యాంకురుణం రూ. 250/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్, 1995-96 సంవత్సరం నుండి 1997-98 సంవత్సరం వరకూ రూ. 12,000/- యూనిట్ కాస్ట్, రూ. 4,750/- సబ్సిడీ, రూ.7,000/- బ్యాంకురుణం రూ. 250/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్. అదే విధంగా 2013-14 సంవత్సరం నుండి 2014-15 సంవత్సరం వరకూ వేరే క్యాస్ట్ వారికి యూనిట్ కాస్ట్, రూ.70,000/-, సబ్సిడీ రూ. 20,000/-, బ్యాంకురుణం రూ. 47,500/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్ రూ. 2,000/-. 2013-14 సంవత్సరం నుంచి 2014-15 సంవత్సరం వరకూ ఎస్సీలకు రూ. 1,00,000/- యూనిట్‌కాస్ట్, రూ. 20,500/- సబ్సిడీ, రూ.77,500/- బ్యాంకురుణం రూ. 2,000/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్. అదేవిధంగా 2013-14 సంవత్సరం నుంచి 2014-15 సంవత్సరం వరకూ ఎస్టీలకు రూ.1,05,000/- యూనిట్ కాస్ట్, రూ. 20,500/- సబ్సిడీ, రూ. 82,500/- బ్యాంకురుణం రూ. 2,000/- లబ్ధిదారుని కాంట్రిబ్యూషన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామీణ ప్రాంతాలలో హౌసింగ్ స్కీమ్‌ను ఈ విధంగా తీసుకున్నారు. పట్టణ ప్రాంతాలలో 1983 సంవత్సరం నుండి రూ. 9,000/-తో మొదలై రూ. 80,000/- ఇతర కులాల వారికి, రూ.1,00,000/- ఎస్సీలకు, రూ.1,05,000/- ఎస్టీలకు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 సంవత్సరం వరకూ 17,34,826 గృహాలను నిర్మించడం జరిగింది. వీటి కోసం పెట్టిన ఖర్చు రూ.1,805.26కోట్లు. అదే విధంగా 2004-2014 సంవత్సరం వరకూ 24,91,870 గృహాలను పేదలకు నిర్మించి ఇచ్చినట్లు ప్రభుత్వ రికార్డుల ద్వారా తెలుస్తుంది. వీటి కోసం పెట్టిన ఖర్చు రూ. 9,075 కోట్లు. రాజీవ్ స్వగృహ క్రింద రూ.1621 కోట్ల వ్యయంతో 12,089 ఇండ్లు, రాజీవ్ గృ హకల్ప క్రింద రూ. 392 కోట్ల వ్యయంతో 37,217 గృహాలు నిర్మాణమయినట్లు ప్రభుత్వ నివేదికల్లో ఉంది. ఇంకా జిహెచ్‌ఎంసి పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం క్రింద 46,519 ఇండ్లు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికే ఈ రాష్ట్రంలో 43,29,124 ఇండ్లు బలహీన వర్గాల కోసం నిర్మించబడ్డాయన్నట్లు ఈ లెక్కల ద్వారా తెలుస్తుంది. ఈ రాష్ట్రంలో గ్రామాలలో కుటుంబాల సంఖ్య కంటే ఇండ్లు ఎక్కువగా నిర్మాణం చేసినట్లు మనకు లెక్కల ద్వారా చూపెట్టడం జరిగింది. 2004 సంవత్సరం నుండి 2014 సంవత్సరం మధ్య కాలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అవినీతికి సంబంధించి 225 మందిపై క్రిమినల్‌కేసులు కూడా నమోదైనాయి. వీరిలో 122 మంది అధికారులు, 113 మంది మధ్య దళారులు, రాజకీయ నాయకులూ ఉన్నారు. ఒక జడ్పీటిసి, ముగ్గురు ఎంపిటిసిలు, పద్నాలుగు మంది సర్పంచులు, ముగ్గురు సింగిల్ విండో ఛైర్మన్లు ఈ అవినీతిలో భాగం పంచుకున్నట్లు గత ప్రభుత్వమే తేల్చింది. 1,94,519 మంది అనర్హులు ఇండ్లు పొందినట్లు తేలింది. అవినీతికి పాల్పడిన అధికారులకు శిక్షలు పడ్డాయి. రూ. 2.86 కోట్లు రికవరీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 వ సంవత్సరం జూలై 26 వ తేదీన సిబి సిఐడి విచారణకు ఆదేశించాము. విచారణ ఇంకా కొనసాగుతున్నది.

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతిపై విచారణ జరుగుతున్న సందర్భంగా నిజంగానే ఇల్లు నిర్మించుకున్న పేదలకు అన్యాయం జరగవద్దని మేము భావిస్తున్నాము. అందుకే ఇందిరమ్మ ఇండ్లపై సర్వే చేసి, వాస్తవంగా ఇండ్లు నిర్మించుకున్న వారిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించాము. రెవెన్యూ బృందాలు గ్రామాలలో పర్యటించి 1,19,000 మంది బోగస్ లబ్ధిదారులున్నారని, 2,46,170 మంది నిజంగానే ఇండ్లు నిర్మించుకున్నట్లు తేలింది. ఇందులో 56,059 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. 2,04,000 ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వీటికి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లిస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ.369.48 కోట్లు చెల్లించాము. ఇందిరమ్మ ఇండ్లన్నీ పూర్తయిన తరువాత రూ.1,159.85 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. వీటిని చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

2014 సంవత్సరానికి ముందు మంజూరై ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లకు కూడా ప్రస్తుత ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నదనే వాస్తవాన్ని ఈ శుభ సందర్భంగా సభలో తెలుపుతున్నాను. గతంతో పోల్చితే ఇండ్ల నిర్మాణం ఏవిధంగా జరిగిందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు గమనించారు. గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ హయాంలోగానీ ఎక్కడా లేనటువంటి ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేయాలని టిఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో నిర్ణయించి 560 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణం చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5,04,000/-

మరియు రూ.1,25,000/-లు మౌలిక సదుపాయాల కల్పన, సిసిరోడ్లు, విద్యుత్ మరియు నీరు వంటి వాటి కొరకు కేటాయించడం జరిగింది. పట్టణాలలో రూ.5,30,000/- మరియు రూ.75,000/- మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, నీరు వంటి వాటి కొరకు, జిహెచ్ఎంసి పరిధిలో రూ. 7,00,000/- చొప్పున కేటాయించడం జరిగింది.

గతంతో పోలిస్తే ఇళ్ల నిర్మాణ వ్యయం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే బడ్జెట్‌లో నిధులను కేటాయించడంతోపాటు వివిధ ఆర్థిక సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవడం జరిగింది. ఇళ్ల నిర్మాణం కోసం రూ.17,660 కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. రెండు సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వ బడ్జెట్‌లో రూ.1,433 కోట్లను కేటాయించాము. కేంద్రం నుండి కూడా గృహ నిర్మాణ పథకాలకు రూ.333 కోట్లు వచ్చాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిపి రూ.1,766 కోట్లను సమకూర్చగా, హడ్కో గత ఏడాది రూ.344.76 కోట్లను, ఈ సంవత్సరం 12,549 కోట్లను మొత్తం 15,893.76కోట్లను అందించడానికి అంగీకరించింది. ఇళ్ల నిర్మాణం కోసం రూ. 17,660 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి గత ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణం కోసం రూ.11,000 కోట్లు ఖర్చు చేస్తే, ఈ రెండున్నర ఏళ్లలో 17,600 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం కావలసిన స్థలాలను కూడా కలెక్టర్ల ద్వారా సేకరించడం జరిగింది. ఆ ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి అయినది. ఒక్కొక్క నియోజక వర్గానికి మొదట 400 ఇళ్లను కేటాయించగా దానిని నిన్న 1000 ఇళ్లకు పెంచడం జరిగింది. కొన్ని నియోజకవర్గాలలో 1400 ఇళ్లు ఉన్న సందర్భం కూడా ఉంది. వాటిని ఆ నియోజక వర్గం యొక్క ఎమ్మెల్యే ఏ ఊరికి ఎన్ని ఇళ్లు ఇవ్వాలి అనేది ప్రకటించిన తరువాత, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. మొత్తం 2,60,000 ఇళ్ల మంజూరుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. 14,244 ఇళ్లకు టెండర్లు ఖరారయ్యాయి. 1,217 ఇళ్ల నిర్మాణం పూర్తి అయినది. అదే విధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో 9,588 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు వివిధ రకాల పనుల వత్తిడి వలన కొంత ఆలస్యం జరిగింది. ఇప్పుడిప్పుడే వేగం పుంజుకుంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి కావలసినటువంటి ఇసుకను క్వారీల ద్వారా ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 31 సిమెంట్ ఫ్యాక్టరీల యజమానులతో మాట్లాడి రూ.230/-లకు నిర్మాణ స్థలానికి తీసుకొచ్చి ఇవ్వడానికి ఒప్పందం జరిగింది.

బలహీన వర్గాల గృహనిర్మాణం మరియు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో అనేక సమస్యలు రావడం జరిగింది. 27.12.16 నాటికి రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు సంబంధించినటువంటి బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేయడం జరుగుతుంది. రూ.3,920.55 కోట్లను మాఫీ చేస్తున్నట్లుగా నిన్న ప్రకటించడం జరిగింది.

బ్యాంకులో తనఖా క్రింద ఉన్న ఇంటి పట్టాలను 45 రోజుల లోపు తీసుకొని వారికి అందజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థను మూసివేసినట్లుగా ప్రకటించారు. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థలో అవుట్ సోర్సింగ్‌లో కొనసాగుతున్న ఉద్యోగులు వివిధ డిపార్ట్‌మెంట్‌లలో వెళ్లడం జరిగింది. 60 శాతం ఉద్యోగులను తొలగించడం జరిగింది.

అగ్ని ప్రమాదాలలో కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ పథకం క్రింద మంజూరు చేయబడును. అట్టి ప్రతిపాదనలను నేరుగా ముఖ్యమంత్రిగారికి లేదా గృహనిర్మాణ శాఖ వారికి అందజేయాలి.

ఇందిరా ఆవాస్ యోజన క్రింద జూన్ 2వ తేదీ వరకు 4,49,252 ఇళ్లను మంజూరు చేసినట్లు ఒక లిస్ట్‌ను ఇవ్వడం జరిగింది. రెవెన్యూ టీమ్స్ తనిఖీ చేసిన ఇళ్ల సంఖ్య 3,65,477 మరియు తనిఖీ చేయవలసిన ఇళ్ల సంఖ్య 83,777. అర్హత లేని లబ్ధిదారుల ఇళ్ల సంఖ్య 1,19,307, తనిఖీలో గుర్తించిన అర్హత గల ఇళ్ల సంఖ్య 2,46,170 ఉన్నాయి. 30.11.2016 నాటికి పూర్తయిన గృహాల సంఖ్య 56,059. జూన్ 2 నుండి 30.11.2016 నాటికి లబ్ధిదారులకు చెల్లించిన మొత్తం రూ.369.48 కోట్లు. వివిధ స్థాయిలలో పూర్తి కావలసిన ఇళ్ల సంఖ్య 2,04,109. మిగతా గృహములు పూర్తి చేయుటకు అవసరమగు నిధులు రూ.1159.85 కోట్లు. ఈ విధంగా జిల్లాల వారిగా లిస్టులు ఉన్నాయి.

ఆవాస్ యోజన క్రింద గౌరవ సభ్యులు అడిగినట్లుగా వారి బిల్లులు చెల్లించడానికి కలెక్టర్లకు బాధ్యత ఇవ్వడం జరిగింది. హౌసింగ్ డిపార్ట్‌మెంటుకు చెందిన వారంతా జిల్లాలలో లేని కారణంగా జిల్లా కలెక్టర్లు స్వయంగా అధికారులను ఏర్పాటు చేసుకొని, ఎక్కడైతే ఇళ్ల నిర్మాణం ఏ స్థాయిలో పూర్తి అయితే ఆ స్థాయిలో వారికి బిల్లులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర నిధులు సిద్ధంగా ఉన్నాయి. కలెక్టర్లు ఆ ప్రక్రియను తొందరగానే మొదలు పెడతారని తెలియజేస్తున్నాను.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో 400 ఇండ్లలో గ్రామీణ ప్రాంతాలకు 240, పట్టణ ప్రాంతాలకు 160 ఇండ్లను ఇవ్వడానికి నిర్ణయించారు. మున్సిపాలిటీలు లేని నియోజకవర్గాలలో 400 ఇండ్లు గ్రామీణ ప్రాంతాలకే చెందుతాయి. ఎక్కడైతే మున్సిపాలిటీలు ఉంటాయో వారికి 40శాతం మంజూరు చేయడానికి నిర్ణయించారు.

1.20 ప. ఈ విధంగా జిల్లాల వారీ వివరాలను తెలుపుతూ లిస్టులు ఉన్నాయి. ఇందిరా ఆవాస్ యోజన క్రింద ఎక్కడైతే గౌరవ సభ్యులు అడిగినారో వాటికి సంబంధించిన బిల్లుల యొక్కచెల్లింపుల విషయమై కలెక్టర్లకే బాధ్యతను అప్పగించడం జరిగింది. హౌసింగ్ డిపార్టుమెంట్ లేని సందర్భంగా జిల్లా కలెక్టర్లే అధికారులను ఏర్పాటు చేసుకుని, ఇళ్ల నిర్మాణం పూర్తి జరిగిన చోట చెల్లింపుల ప్రక్రియ జరుగుతుంది. ప్రభుత్వం దగ్గర అందుకు అవసరమైన డబ్బు సిద్ధంగా ఉంది. ఆ ప్రక్రియను కలెక్టర్లు త్వరలోనే ప్రారంభిస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రెండు పడకగదుల ఇళ్ల విషయమై, 400 ఇళ్లలో, 240 గ్రామీణ ప్రాంతాలలో, 160 పట్టణ ప్రాంతాలలో ఉంటాయి. మున్సిపల్ ఏరియాల్లో నలభై శాతం ఇళ్లు మంజూరు చేయడానికి కోటా ఉంది. మొత్తం ఇంటి నమూనా విషయము, ప్రతి ఒక్కరికి 160 గజాలలో ఇంటిని నిర్మించే విధంగా ప్లాన్‌లు రూపొందించడం జరిగింది. స్థలం లేని చోట G+1కు అనుమతించబడింది. పట్టణ ప్రాంతంలో లభించే స్థలాన్ని బట్టి, అంతస్తుల నిర్ణయం జరుగుతుంది. స్థలం దొరకని చోట్ల G+2,3 వరకు వెళ్లడానికి కూడా ప్రభుత్వం ఆమోదం తెలుపడం జరిగింది. లాటరీ పద్ధతిలో ఇళ్ల కేటాయింపు జరుగుతుంది. గ్రామాలలో 50 మంది అప్లికేషన్లు పెట్టుకుంటే అక్కడ కోటా 25 అయినట్లయితే, అక్కడ కూడా లాటరీ విధానంలో ఇళ్లను కేటాయించడం జరుగుతుంది. ఇందులో ఎక్కడా ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉండదు. ఎస్సీ, ఎస్టీలకు గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం రిజర్వేషన్, మైనారిటీలకు 7 శాతము, ఇతరులకు 43 శాతము ఉంటుంది.

పట్టణ ప్రాంతంలో ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనారిటీలకు 12 శాతం, ఇతరులకు 65 శాతం రిజర్వేషన్ ఉంటుంది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణానికి మరియు మౌలిక సదుపాయాలకు కలిపి మొత్తం రూ.6.25 లక్షల రూపాయలు, పట్టణ ప్రాంతంలో రూ.6.05 లక్షల రూపాయలు ఖర్చుచేయడం జరుగుతుంది. జిహెచ్‌ఎంసిలో G+3 వరకు రూ.7.00 లక్షలు, మౌలిక సదుపాయాల కొరకు రూ.75,000 మొత్తం రూ. 7.75 లక్షలు ఖర్చుచేయడం జరుగుతుంది. రెండు పడక గదుల నిర్మాణం కొరకు మార్గదర్శక సూత్రాలను కూడా రూపొందించడం జరిగింది. మంత్రిగారి అధ్యక్షతన, స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టరుతో జిల్లాస్థాయి కమిటీ, గ్రామ పంచాయతీ వార్డులను ఎంపిక చేసి, ఎస్సీ, ఎస్టీ, మరియు మైనారిటీలకు కుల ప్రాతిపదికన గ్రామాల వారీగా ఇండ్లను నిర్ణయిస్తారు. జిల్లా కలెక్టరు ప్రతి గ్రామంలో వార్డు సభలను నిర్వహించుటకు షెడ్యూలును ఖరారు చేసి, అట్టి సభలలో దరఖాస్తులను స్వీకరించి, ఖరారు చేయడం జరుగుతుంది. వాటి ప్రాథమిక పరిశీలన తరువాత వాటికి సంబంధించి మండలాల తహసీల్దారులకు తదుపరి పరిశీలనకు పంపడం జరుగుతుంది. వారి పరిశీలన తరువాత ఎంపిక చేయబడిన దరఖాస్తులను జిల్లా కలెక్టరుగారికి పంపించడం జరుగుతుంది. ఇదంతా కూడా జిల్లా కలెక్టరుగారు ప్రతిపాదించిన షెడ్యూలు ప్రకారం తాసీల్దారుగారు లిస్టు తయారుచేయడము, సభ్యులు ఎక్కువగా ఉంటే లాటరీ విధానం పాటించడం జరుగుతుంది. ఈ విధంగా మొత్తం 2,60,000 ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. పరిపాలనా ఆమోదం ఇవ్వబడిన ఇళ్లు 74,000, టెండర్లు పిలిచినవి 51,936, టెండర్లు ఖరారు చేయబడినవి 14,224, పనులు మొదలుపెట్టబడినవి 9,588, పూర్తి చేయబడిన ఇళ్లు 1,217. ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న నిధులు రూ.17,660 కోట్లు.

ఈ ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నది. కాంట్రాక్టర్లకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నది. అలాగే సిమెంట్ ధర మార్కెట్ ధర రూ.327 ఉండగా, బస్తా రూ.230కి సరఫరా చేయడం జరుగుతున్నది. స్వచ్ భారత్ క్రింద ఒక మరుగు దొడ్డి, రెండు పడకగదుల నిర్మాణానికి లబ్దిదారులకు మంజూరు చేయడానికి జిల్లా కలెక్టరుకి అనుమతి ఇవ్వబడింది. అందుకు రూ.12,000 అదనపు సాయం అందజేయబడుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా fly ashను ఇవ్వడంతో పాటు, దానికి అయ్యే రవాణా నూరు కిలోమీటర్లకు గాను పూర్తిగా, మరియు నూరు నుంచి మూడు వందల కిలోమీటర్ల వరకు యాభై శాతం చొప్పున ఇవ్వవలసిందిగా థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఆదేశించింది. ఒక గృహానికి 2365 fly ash బాక్సుల అవసరం ఉంటుంది. థర్మల్ పవర్ ప్లాంటు ఉచితంగా fly ashను సరఫరా చేయడం వలన ఒక ఇంటికి సుమారు రూ.5,600 మేరకు సహకారం లభించినట్లవుతుంది. ఈ రెండు పడక గదుల గృహ నిర్మాణానికి 6 శాతం సర్వీస్ ట్యాక్స్ మినహాయించబడింది. Housing for all అనే పథకం ద్వారా ఈ ప్రయోజనం మనకు చేకూరుతుంది.

ఈ విధంగా రాజీవ్ స్వగృహ మరియు రాజీవ్ గృహకల్పకి సంబంధించిన వివరాలను రికార్డుల రూపంలో సభ ముందు ఉంచడమైనది. వ్యాంబో పథకం క్రింద మొత్తం 6,608 ఇళ్లు, రాజీవ్ గృహకల్ప క్రింద 25,761, JNNURM క్రింద 48,519 మొత్తం కలుపుకుని 80,888 ఇళ్లు మన హైదరాబాద్ నగరానికి మంజూరైనాయి. ఇప్పటికే 76,991 ఇళ్లు ఇప్పటికే అలాట్‌మెంట్ జరిగింది. ఇంకా 1,897 ఇళ్లు మిగిలిఉన్నాయి.

హైదరాబాద్‌లో రెండు పడక గదుల ఇళ్లకు 5.51 లక్షల దరఖాస్తులు అందాయి. ఒక లక్ష ఇళ్లను జిహెచ్ఎంసికి మంజూరు ఇవ్వడం జరిగింది. ఈ వ్యాంబే ఇళ్ల యూనిట్ కాస్ట్ రూ.60,000. ఈ రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప పథకంలో బండ్లగుడా, పోచారం ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసినప్పటికీ, ఎవరూ తీసుకోని సందర్భంలో తెలంగాణ ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, కానిస్టేబుల్స్, హోం గార్డులు, ఇంకా చాలామంది ఇతర వర్గాల వారు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి, ఈ ఇళ్లను తమకు కేటాయించినట్లయితే బాగుంటుందని కోరడం జరిగింది. యూనియన్లు , సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి వారు కోరిన ధరకు కాకుండా, Sq.ft రూ.1900 చొప్పున బండ్లగూడలో పూర్తయిన ఇళ్లను ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. అన్‌ఫినిష్డ్ ఇళ్లకు Sq.ft రూ.1700 చొప్పున ఇవ్వడానికి కూడా నిర్ణయం జరిగింది. పోచారంలో కూడా పూర్తయిన వాటికి Sq.ft రూ.1700 చొప్పున, అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు రూ.1500 చొప్పున ఇవ్వడానికి నిర్ణయం జరిగింది.

గౌరవ సభ్యులు కొందరు ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి కాదని భావిస్తున్నారు. ఖచ్చితంగా అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తవుతాయి. కాంట్రాక్టర్లకి తొమ్మిది నెలల సమయం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. రాబోయే ఒక సంవత్సర కాలంలోనే రెండు లక్షల అరవై వేల ఇళ్లను పూర్తిచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ పనిని మేము ఖచ్చితంగా పూర్తి చేసి, చూపిస్తాము. ఎవరైతే పూర్తికాదని చెబుతున్నారో, వారికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి చూపిస్తాము. గౌరవ శాసన సభ్యులందరికీ కోటా ఇవ్వడం జరిగింది. వారందరి సహకారంతో ఈ కార్యక్రమం పూర్తిచేస్తే, వారివారి నియోజకవర్గాలలో వారికి కూడా మంచి పేరు వస్తుంది. సంవత్సరంలో రెండు లక్షల ఇళ్లని మేము ఎక్కడా చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏమిటంటే ఈ 2,60,000 ఇళ్లు పూర్తయితే, ఇంకా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు చెప్పారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా ఇవ్వాళ IDH కాలనీగాని, ఎర్రవల్లిగాని, నర్సంపేట గాని, నిజామాబాద్, వరంగల్‌లోగాని, మహబూబ్ నగర్, ఖమ్మం, మా ఆదిలాబాద్‌లోగాని అన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమం జరుగుతున్నది.

రాబోయేది మాకు వర్కింగ్ సీజన్. జనవరి నుండి జూన్ వరకు డెబ్బై ఎనభై శాతం పనులు పూర్తిచేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. అవసరమైతే గౌరవ శాసన సభ్యులు ప్రతి జిల్లాకు వెళ్లి, ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడం జరుగుతుంది. అక్కడ ఏ సమస్యలు ఉన్నా, వాటి పరిష్కారం చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. స్థలాలు కూడా చాలా మటుకు అందుబాటులోనే ఉన్నాయి. అవసరమైన చోట్ల స్థలం కొనడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. హైదరాబాద్ సిటీలో జిహెచ్ఎంసి పరిధిలో 600 ఎకరాల స్థల సేకరణ ఇప్పటికే పూర్తయింది. అవసరమైతే హౌసింగ్ బోర్డు లేదా ప్రభుత్వ స్థలాలు ఉన్నట్లయితే వాటిని కూడా కేటాయించి ఈ లక్ష గృహాల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. అతి త్వరలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, దీనిని వేగవంతం చేయడానికి ప్రతిపాదనలు రూపొందించామని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. తెలంగాణ పేద ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): Sir, 2-3 quick clarifications. صاحب، یہ شہر میں Two Bedroom Housing کے لئے بہت ساری جگہیں identify کی گئیں۔ شہر میں چونکہ جگہ نہیں ہے، اس لئے slums کو بہت ساری جگہوں پر identify کیا گیا۔ Already لوگ slums میں رہ رہے ہیں۔ صاحب! کلکٹرس کے پاس سے notices دے رہے ہیں کہ وہ جگہ hand over کرو بول کر without giving any proper document or assurance that they have taken this place from so and so people. یہ تو بعد میں confusion ہوگا، بعد میں problem ہوگا۔ You kindly instruct the District Collectors so that they give some kind of pattas so that after the construction,

the same people are returned back on first priority. Secondly Sir, ہمارے پاس یہاں پر پرانے شہر کے اندر جس حساب سے population ہے، حیدرآباد میں میں خاص طور پر بتا رہا ہوں کہ جہاں پر minority concentrated areas ہیں، وہاں پر proportionately when you are allotting this Two Bedroom housing تو آپ proportionately percentage دیکھنے کے بعد کیجئے ورنہ پھر اقلیتوں کے ساتھ نا انصافی ہوگی۔ Minority concentrated areas کو آپ نظر میں رکھیں اور otherwise also ہمارے سی ایم صاحب 12% reservation دینے کا اعلان کر چکے ہیں، لیکن ان چیزوں میں اس میں کوئی restriction نہیں ہے۔ آپ الاٹ کرنے کے وقت اس component کو بھی نظر میں رکھیں۔ اور اس سے ہٹ کر جہاں پر شہر حیدرآباد کے اندر آپ بات کر رہے ہیں، منسٹر صاحب نے ابھی کہا کہ پانچ لاکھ سے زیادہ درخواستیں آئی ہیں، اس کا اتنا overwhelming response تھا، GHMC elections کے results سے آپ کو پتہ چل گیا ہوگا کہ کس طریقہ کا response تھا۔ لیکن اس کے بعد practically کچھ بھی نہیں ہوا۔ ہمارے کو یہاں پر جو نوٹ دی گئی، اس میں لکھا گیا ہے کہ صرف 1217 houses بنے ہیں۔ 1217 houses have actually been constructed. تو اس میں شہر میں کتنے گھر بنیں گے، اس کا کیا time frame ہوگا، کوئی road map بنایا گیا ہے یا نہیں؟ اور خاص طور پر جو Contractors کی بات ہے، ہم کو بتایا گیا ہے کہ Contractors اس میں participate نہیں ہو رہے ہیں تو آپ urban areas میں جو houses بنا رہے ہیں، اس کی unit cost کو کیا work out کر رہے ہیں تاکہ لوگ آگے بڑھ کر آئیں اور اس کا کام کریں۔ منسٹر صاحب، اس میں میں خاص آپ کی توجہ چاہ رہا ہوں کہ اگر آپ unit cost کو consider نہیں کریں گے تو آپ کا tender process پھر رک جائے گا۔ یہاں پر شہر میں جو costing آتی ہے، آپ اگر realistic costing کریں گے تو اس میں آگے آ کر کوئی participate ہوں گے اور کام کریں گے۔ Construction companies بہت ہیں، local Contractors کو بھی آپ لے سکتے ہیں۔ تو Real Estate میں demonetization کے بعد مجھے معلوم ہے کہ کام بالکل رکا ہوا ہے تو آپ ان کو Government projects میں use کر سکتے ہیں۔ اور تیسری اور آخری بات میں یہ کہنا چاہوں گا کہ اگر آپ funds کو mobilise نہیں کریں گے تو یہ پراجیکٹ take off نہیں ہوگا۔ تو funds کیسے mobilise کئے جا رہے ہیں، وہ میں آپ کے ذریعہ حکومت سے جاننا چاہتا ہوں۔ Clarifications پر بات کرنے کا آپ نے مجھے موقع دیا، شکریہ صاحب۔

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. వచ్చే సంవత్సరానికల్లా 2,60,000 ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పారు. కాని మనగౌరవ ముఖ్యమంత్రిగారేమో ఆరునెలల లోపల పూర్తి చేస్తామని చాలా చోట్ల హామీ ఇచ్చినారు. ఏది ఏమైనా మీరు పూర్తి చేసినట్లయితే

ہم بھی اللہ سے دعا کریں گے کہ یہ غریبوں کے گھر جلد سے جلد بن جائیں۔ ہم کو اعتراض نہیں ہے۔ ہم کو خوشی ہے۔ بنائیے۔

కాని ఇప్పటివరకు యూనిట్ కాస్ట్

رضوی صاحب نے پوچھا کہ unit cost آپ اضلاع میں کیا دے رہے ہیں، urban میں semi urban میں، کہاں کہاں کتنا دے رہے ہیں، اس کی clarity اگر ہوگی تو Contractors آنے کی امیدیں ہیں۔ اور دوسری چیز کہ۔۔۔

సభ్యులు ఇంతకుముందు మాట్లాడుతూ గతంలో, గతంలో అంటూ కాంగ్రెస్ హయాంలో అంటూ మాట్లాడారు. మీరు ఇచ్చిన నోట్‌లో కూడా కాంగ్రెస్ హయాంలో ఇన్ని ఇళ్లు కట్టారు, ఇన్ని కేసులైనాయి అని చెప్పారు.

ఇటీవలే ఐడిహెచ్ కాలనీలో మూడువందల ఇళ్లు కట్టి, దేశమంతా తెలిసేలా ప్రచారం చేసుకున్నారు. నవంబర్ 30న ఒక రిపోర్టు ఏమి వచ్చిందంటే ఈ 300 ఇళ్లలో ఒక 35 ఇళ్లు బినామీదారులు ఆక్రమించుకున్నారని, దాని విషయమై పోలీసు ఎంక్వైరీ చేసి 28 ఇళ్లను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ارے ابھی کچھ پیدا ابھی نہیں ہوا، ابھی سے شروع ہو گیا۔ ہم تو 145 لاکھ گھر بنائے تب جا کر کام ہوا۔ ہم نہیں ہوا بول کر نہیں بول رہے ہیں، لیکن آپ بنا کر تین دن بھی نہیں ہوئے، ابھی سے 35 گھر غائب ہو گئے۔

మా గురించి మీరు పది సంవత్సరాల చరిత్ర చెప్పుకుంటూ వచ్చారు. ఇప్పుడు నేను ఈ మధ్య జరిగిన విషయమే చెబుతున్నాను. మీ హయాంలో ఐడిహెచ్ కాలనీలో ఇళ్లు కట్టి ఏడు మాసాలు కాలేదు, అందులో 35 ఇళ్లు బినామీలు కొట్టుకుపోయారు. పోలీసులు ఇచ్చిన క్లియర్ రిపోర్టు ఉంది. మంచి కార్యక్రమాలు జరిగినప్పుడు మా సహకారం పూర్తిగా ఉంటుంది. మా దగ్గర ఆ మాగ్నానిమిటీ ఉంది. ఈ దేశాన్ని అరవై సంవత్సరాలు, ఈ రాష్ట్రాన్ని నలభై సంవత్సరాలు పరిపాలన చేసినవాళ్లం.

اتنی مریادا تو ہمارے پاس ہے کہ کوئی لوگ اچھا کام کریں، اچھا پراجیکٹ لائیں، تو ہم ضرور ان کی تعریف کریں گے۔ اور ہمیں امید ہے کہ ہمارے منسٹر صاحب بھی ہمارے پڑوس یعنی عادل آباد کے ہی ہیں۔ پورے 2,60,000 مکانات آپ تو چھ مہینے بولے، اب سال بول رہے ہیں، یہ سال تو بھی کا ازکم پورا کرکے بتائیں گے، یہ ہم امید کرتے ہیں۔

2.00 మ. శ్రీ యన్. రామచంద్రరావుః సార్, ఒక చిన్న క్లారిఫికేషన్. వ్యాంబే ఇళ్లల్లో కొన్ని ఇంతకు ముందు ప్రారంభింపబడి పూర్తి గాకుండా సగంలో ఆగిపోయి ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? అది సెంట్రల్ గవర్నమెంటు స్కీము అయినప్పటికీ స్టేట్ గవర్నమెంటు దాన్ని టేకప్ చేసి రీఅలాట్‌మెంటు చేసే ఆలోచన ఏమైనా ఉందా? చాలా జిల్లాలలో అడ్వకేట్లు తమకు అడ్వకేట్ కాలనీలు కావాలని అడుగుతున్నారు. అడ్వకేట్స్ హౌసింగుకి సంబంధించి జిల్లా కలెక్టర్లకి చెప్పి ల్యాండ్ అలాట్‌మెంటు చేస్తే బాగుంటుంది. తెలంగాణ రావడంలో అడ్వకేట్లు పోషించిన పాత్ర చాలా పెద్ద పాత్ర. వాళ్లు అడిగిన హౌసింగ్ విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, జర్నలిస్టులకు సంబంధించి లేవనెత్తిన అంశాలను సహృదయంతో చూడాలి. అనేక ఇబ్బందులు పడుతున్నారు. 1100 మంది రూ.2లక్షల చొప్పున కట్టారు. ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి బిల్లులను క్లియర్ చేయడానికి, ఎమౌంటు చెల్లించడానికి ఒక యాక్షన్ ప్లాన్ చేయండి. పేమెంటు చేస్తామని ఆల్‌రెడీ హామీ ఇచ్చారు. రాజీవ్ గృహకల్పకి next alternative plan ఏమిటి? దాన్ని ఏవిధంగా మార్కెటింగ్ చేయబోతున్నారు? అమరవీరుల విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాను. దయచేసి దాని మీద స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డిః అధ్యక్షా, ఇదొక గొప్ప కార్యక్రమం. ఎవరూ కూడా తప్పు పట్టడం లేదు, చాలా చక్కగా ముందుకు నడుస్తోంది. కానీ ఇక్కడ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల మధ్య వివక్ష జరుగుతోంది. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు, శాసనసభ్యులకు కోటా ఇచ్చారట. అంటే శాసన మండలి సభ్యులు ఈ రాష్ట్రంలో లేరా? దీని మీద తప్పకుండా ముఖ్యమంత్రిగారితో చర్చించి, శాసన మండలి సభ్యులకు కూడా same right కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ – ఇయండి, యఫ్‌యస్‌డి, ఐటి... ఇవన్నీ కూడా తీసేస్తామని చెప్పడం జరిగింది. ఒకవేళ టెండర్సు కాల్ ఫర్ చేస్తే ఇవన్నీ తీసేయడానికి వీలుండదు. లోకల్‌గా ఉండే రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లకి నామినేషన్ బేసిస్ మీద వర్క్స్ ఇస్తే ఇవన్నీ రద్దు చేసే వెసులుబాటు మనకుంటుంది. చిన్న కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి చేయడానికి ఎందుకు సిద్ధంగా ఉంటారంటే వారికి ఈ పనులు చేయడం వల్ల అనుభవం పెరుగుతుంది, రేపొద్దున పెద్ద పెద్ద వర్క్స్ చేసుకునే అవకాశం వస్తుంది కాబట్టి దయచేసి ఆలోచించి వీటిని నామినేషన్ బేసిస్ మీద లోకల్ కాంట్రాక్టర్లకి ఇస్తే ఇయండి, యఫ్‌యస్‌డి, ఐ.టి రద్దు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ టెండర్సు కాల్ ఫర్ చేస్తే మాత్రం ఇవి రద్దు చేసే అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, మంత్రిగారు స్టేటుమెంటు ఇస్తూ – వ్యాంబే, జెయన్‌యన్‌యుఆర్‌యం హౌసింగ్ స్కీము క్రింద కట్టిన ఇళ్లు ఖాళీగా ఉన్నాయి కాబట్టి వాటిని ప్రభుత్వపరంగా పని చేసే వారికి ఎలాట్ చేస్తామంటున్నారు. వాటిని బిలో పావర్టీ లైన్ ఉన్నవారికే కేటాయించాలని గైడ్‌లైన్స్ ఉన్నప్పటికీ ఈవిధంగా చేస్తున్నారు. వీటిని యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలలో ఉన్న పేద వాళ్లకు కేటాయిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావుః (నామినేటెడ్) అధ్యక్షా, నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు బలహీన వర్గాల గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.3920కోట్ల రుణాలను రద్దు చేశారు. దానికి మనమంతా ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలపాలి. ఈ రాష్ట్ర పేద ప్రజలను కాపాడినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఈ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టాలి. దానికి యల్‌ఓపి గారు ప్రపోజల్ పెట్టాలి. ఆవిధంగా చేస్తే మన సభ గౌరవం పెరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు రజ్వీ గారు మాట్లాడుతూ – స్లమ్స్‌లో గుడిసెలలో ఉన్న వారికి ముందు ఎలాట్‌మెంటు ఇచ్చి తర్వాత ఖాళీ చేయిస్తే బాగుంటుందని చెప్పారు. సంబంధిత కలెక్టర్లతో అతి తొందరలో ఈవిషయంపై సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాట్‌మెంటు ఇచ్చిన తర్వాత, మీకందరికీ ఇళ్లు మంజూరు అయ్యాయని చెప్పిన తర్వాతే వాళ్లు సంతోషంగా స్లమ్స్ ఖాళీ చేసి టెంపరరీగా ఎక్కడైనా ఉంటారు. ఆ స్లమ్స్‌ని ఖాళీ చేయించడం జరుగుతుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్, సంబంధిత జిహెచ్‌యంసి అధికారులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలతో మీటింగు ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది.

కన్‌స్ట్రక్షన్ కంపెనీలను ఇన్వైట్ చేయాలని అంటున్నారు. వాళ్లను ఇన్వైట్ చేస్తున్నాం. సియస్ఆర్ క్రింద వాళ్లు పనులు చేయాలి కాబట్టి, పెద్ద పెద్ద కంపెనీలు వీకర్ సెక్షన్స్ హౌసింగు స్కీము క్రింద పని చేయడానికి సమస్య ఉండదు. పెద్ద కాంట్రాక్టర్లతో బాటు చిన్న చిన్న కాంట్రాక్టర్లను కూడా ఇందులో ఇన్వాల్వ్ చేయడానికి ప్రయత్నం ముందుకు వస్తుంది. ఆవిధంగా ఎవరైనా ఉంటే ప్రొసీడ్ కావాలని అడుగుతున్నాం. హైదరాబాదులో కాస్ట్ ఆఫ్ యూనిట్ రూ.8.85లక్షల వరకు అవుతుంది, జి ప్లస్ 8 ఫ్లోర్స్ తీసుకుంటే ఆవిధంగా వ్యయం అవుతుంది. ఫండ్స్ మోబిలైజేషన్‌కి ఎటువంటి సమస్య లేదు. ఈరోజు రూ.17వేల కోట్లు ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉన్నాయి. బిల్లులు ఆపడానికి, చెల్లించలేదనే సమస్య ఎక్కడా ఉత్పన్నం కాదు. Money is available with the Government. అగ్రిమెంటు అయిన తర్వాత ఆరు నెలల్లో పూర్తి చేయాలని చెప్పాం, ఆవిషయం స్టేటుమెంటులో కూడా చెప్పాం. 50వేల మందికి టెండర్లు పిలవడం జరిగిందని చెప్పాం. ఫైనల్ అగ్రిమెంటు అయిన తర్వాత ఆరు మాసాలలో పూర్తి చేసే కార్యక్రమం ఇది.

ఐడిహెచ్ కాలనీలో నిర్మించి ఇచ్చిన 396 ఇళ్లలో 35మంది ఇల్లీగల్‌గా ఆక్కుపై చేశారని చెప్పారు. అందులో పోలీసులు ఎంక్వైరీ చేసి 21మందిని ఐడెంటిఫై చేశాం. ఆవిధంగా జరగవచ్చేమోనని కలెక్టర్ల మీద, రెవెన్యూ అధికారుల మీద బాధ్యత పెట్టింది ప్రభుత్వం. ఎంక్వైరీ చేయించి నిజాలు బయట పెట్టాం. రేపు జరగబోయే ఎలాట్‌మెంట్లలో డూప్లికేషన్ ఉండకూడదు, అనర్హులకు ఇళ్లు ఇవ్వకూడదని, పేదల్లో అతి పేదవారికే ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. కలెక్టర్లు లిస్టును ఫైనలైజ్ చేసి, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల పేర్లు నోటీసు బోర్డులో పెట్టాలని గైడ్‌లైన్స్ ఉన్నాయి. వాటి మీద ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే, ఎందుకు ఆవిధంగా ఎలాట్‌మెంటు జరిగిందో కలెక్టర్ పరిశీలన చేసే ప్రక్రియ ఉంటుంది.

పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు – జర్నలిస్టులు, అమరవీరుల గురించి చెప్పారు. రామచంద్రరావుగారు అడ్వకేట్ల గురించి చెప్పారు. ఎవరైతే దారిద్ర్య రేఖకి దిగువన ఉంటారో, మున్సిపల్ ఏరియాలో వార్షిక ఆదాయం రూ.2లక్షల కంటె తక్కువ ఉన్నా, గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం రూ.1.50లక్షల కన్నా తక్కువ ఉంటే వారందరూ ఈ స్కీము క్రింద అర్హులే. చాలా మంది జూనియర్ అడ్వకేట్స్ నాకు రెప్రజెంట్ చేశారు. ఎవరో కొంత మంది బాగా ప్రాక్టీసు ఉన్న వాళ్లు తప్ప మిగతా వాళ్లంతా దీనికి అర్హులై ఉంటారు. ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా చెప్పారు. అమరవీరుల లిస్టు ప్రభుత్వం దగ్గర ఉంది, ఏ జిల్లాలలో అమరవీరులున్నారో, తప్పకుండా వారి కుటుంబ సభ్యులకు ఈ స్కీము క్రింద ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారంతా ఈ టూ బెడ్ రూమ్ ఇళ్లకి అర్హులవుతారు. ఎమ్మెల్యేలతోబాటు గతంలో జర్నలిస్టులకి రెండుసార్లు ఇళ్ల స్థలాలు ఇచ్చాం. జర్నలిస్టులు ఒక హౌసింగు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే, నామినల్ రేటుకి ప్రభుత్వం ఆ సొసైటీకి భూమి కేటాయిస్తుంది, డెవలప్‌మెంటు ఛార్జెస్ కూడా నామినల్‌గా ఉంటాయి. అవి చెల్లించి తర్వాత ప్లాటింగ్ చేసుకుంటారు. చాలా మంది జర్నలిస్టులు దారిద్ర్య రేఖకి దిగువన ఉన్నారు, కొంతమంది లేకపోవచ్చు. గ్రామాలలో దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న జర్నలిస్టులకి టూ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వండి. హైదరాబాదులోని పేట్ బషీరాబాదులో గవర్నమెంటు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి నామినల్ రేటుతో ల్యాండ్ కేటాయించింది, 14వందల మంది రెండు లక్షల రూపాయల చొప్పున చెల్లించారు. ప్లాటింగు కూడా అయిపోయింది, బెటర్‌మెంటు ఛార్జెస్ కూడా కట్టారు, కోర్టులో కేసు పెండింగులో ఉండడం వల్ల అది పూర్తి కాలేదు. గతంలో మేము జర్నలిస్టులకు ఎన్నో కాలనీలు కట్టించి ఇచ్చాం. కేబినెట్ అప్రూవల్ తీసుకొని నామినల్ రేటుకి వాళ్ల హౌసింగ్ సొసైటీకి ల్యాండ్ ఇస్తే వాళ్లు ప్లాటింగు చేసుకునే అవకాశం ఉంది. అలాగే అడ్వకేట్స్‌కి కూడా చేయండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: కోర్టులో ఉందని వారే చెప్పారు. కోర్టులో అది పరిష్కారమైందా? లెజిస్లేటర్స్‌కి కూడా ల్యాండ్ ఎలాట్ అయింది. కోర్టులో పరిష్కారమైతే మనకి కూడా రావాలి కదా!

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: యల్‌ఓపి గారు చెప్పినట్లు జర్నలిస్టుల విషయం తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. కోర్టులో కేసుందని చెబుతున్నారు, రెండు లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించారని చెప్పారు. అటువంటి వారికి తప్పకుండా మంజూరీ ఇప్పిస్తాం. అడ్వకేట్లకు కూడా టాప్ ప్రయారిటీలో పెట్టడం జరుగుతుంది. బండ్లగూడ, పోచారంలో గానీ, జెయన్‌యన్‌యుఆర్‌యంలో గానీ వ్యాంబే హౌసింగ్‌లో గానీ అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్ల గురించి నిన్న ముఖ్యమంత్రి గారితో మాట్లాడాము. వాటిని పూర్తి చేసి నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వం సంకల్పిస్తోంది. తప్పకుండా ఆ కార్యక్రమం చేపడుతాం.

గౌరవ సభ్యులు యాదవరెడ్డి గారు మాట్లాడుతూ – ఇది గొప్ప కార్యక్రమమని చెబుతూనే, ఎమ్మెల్యేలకు కోటా ఉంది కానీ

ఎమ్మెల్సీలకు లేదని చెప్పారు. ఎమ్మెల్యేలకు కోటా అనేది ఏమీ లేదు. ఏ గ్రామంలో ఎన్ని ఇళ్లు ఇవ్వాలో చెప్పాలని అడిగామే తప్ప, కోటా ఏమీ లేదు. ముఖ్యమంత్రి గారితో మీరంతా మాట్లాడి స్పెషల్‌గా ఏదైనా కోటా తెచ్చుకుంటే భవిష్యత్తులో దాన్ని పాటించడం జరుగుతుంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: ఎలా అయితే ఎమ్మెల్యేలకు ఉన్నదో అలాగే మనకు కూడా ఉండాలి.

